RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 94 | ఆదివారం , జూలై 20 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ

## నుంచి వచ్చే ఏడాది నుంచే ఉత్పత్తులు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**హనుమకొండ :** కాజీపేట మెగాకోచ్ ఫ్యాక్టరీ పనులను డిసెంబర్ లోగా పూర్తి చేస్తామని, 2026 లో ఇక్కడి నుండి కోచ్ ల ఉత్పత్తి ప్రారంభిస్తామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో కాజీపేట నుండి 150 లోకోమోటివ్ లు కూడా ఎగుమతి అవుతాయని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ను నేడు కేంద్ర మంత్రి పరిశీలించారు..ముందుగా శంకర్ పల్లి రైల్వే స్టేషన్ నుండి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు రైలు మార్గంలో ప్రయాణించి, అనంతరం కోచ్ ఫ్యాక్టరీని నిర్మాణ స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. దేశంలోనే ఇది పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. తెలంగాణలో రైల్వే అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు.కాజీపేట మాను



ఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 'ఇక్కడి ప్రజల ఆకాంక్ష నెరవేర్చాం. ఇక్కడ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం, ఉపాధి కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. వాళ్ల సిఫార్సు మేరకు ఉద్యోగాలు కల్పిస్తాం. మోదీ చేస్తున్న అభివృద్ధి.. కళ్లున్న వాళ్లు చూడాలి, చెవులన్న వాళ్లు వినాలి. లేదంటే ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకోండి. మామునూరు ఎయిర్ పోర్ట్ కోసం భూములు ఎంత త్వరగా అప్పగిస్తే అంత త్వరగా ఎయిర్ పోర్ట్ లో విమానాలు ఎగురుతాయి' అని కిషన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావ్, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మ్మెల్యేలుపాల్వాయిహరీష్ఇతర ప్రజా , అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం

## రిజర్వేషన్ కల్పిస్తాం : మంత్రి పొన్నం

**కరీంనగర్, :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, కచ్చితంగా అమలు చేసి తీరుతామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో సర్వే చేసిందని, సర్వేలో పాల్గొనని వారికి దీనిపై మాట్లాడే అర్హత లేదన్నారు .కులగణన సమీకరించి ఎక్స్పర్ట్ కమిటీ వేసి ఏం చేయాలనే దానిపై కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల సర్వేకి మాజీ జడ్జి సుదర్శన్ రెడ్డికమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. కుల సర్వే తరువాత సబ్ కమిటీ క్యాబినెట్ కి ఇచ్చి కేబినెట్ అందించి బిల్లును సభలో పెట్టిందన్నారు. ఆ బిల్లు గవర్నర్ దగ్గర నుండి రాష్ట్రపతి దగ్గరకు వెళ్లిందని, బీజేపీ కేంద్ర మంత్రులకు బీసీల మీద ప్రేమ ఉంటే రాష్ట్రపతి దగ్గర ఉన్న బిల్లును ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.ఆర్డినెన్స్ తెచ్చి సవరిసున్నాంబీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుకు అడ్డంకులు వస్తే ఆర్డినెన్స్ తెచ్చి సవరిస్తున్నాం. బీసీ రిజర్వేషన్లపై మా చిత్తశుద్ధి శంకిస్తే మీకు పుట్టగతులు ఉండవు.. బీసీలకు రిజర్వేషన్లు



రాకుండా అడ్డుకుంటున్నారు. కులగణన మొదలు ఆర్డినెన్స్ వరకు చిత్తశుద్ధితో పని చేస్తున్నాం. ఇది కాకుండా ఎలా అమలవుతాయో చెప్పండి కచ్చితంగా చేస్తాం.బీసీ రిజర్వేషన్ అడ్డుకునేందుకు కుట్ర బీసీ రిజర్వేషన్ అడ్డుకునేందుకు కుట్ర పన్నుతున్నారు. బిల్లుకు మద్దతు తెలపాల్సింది పోయి, నడిచే వాళ్ళ కాళ్లలో కట్టె అడ్డంపెట్టినట్టు చేస్తున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని మీదికి మరోలా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ కుల సంఘాలు ఎవరూ చూస్తూ ఊరుకోరన్నారు. తెలంగాణ ఉద్యమంలో కుల సంఘాలు ఎలా పోరాడాయో రిజర్వేషన్లు కాపాడుకోవడానికి కూడా అలా పోరాడాలి. 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అండగా ఉండాలన్నారు. కుట్రలు చేస్తే బలహీన వర్గాలు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు చూస్తూ ఊరుకోరు. తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# వ్యర్థాలతో ఎనర్జీ సద్వినియోగం

## చేసుకోవాలన్న చంద్రబాబు

**రాయలసీమ :** తిరుపతిలో ఇంత మంచి వేస్ట్ మేనేజిమెంట్ ప్లాంట్ ఉందనే విషయం మీరు నాకు చెప్పలేదు. నేను కూడా మరిచిపోయాను. ఇటువంటి ప్లాంట్ ఉపయోగించుకుని రాష్ట్రంలో ఫంక్షనల్ సర్క్యులర్ ఎకానమీ సెంటర్ ఏర్పాటు చేయవచ్చు అని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి పర్యటనకు వచ్చిన ఆయన శనివారం మధ్యాహ్నం రేణిగుంట సమీపంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహించే తూకివాకం ప్రాంతంలో దాదాపు 300 ఎకరాల విస్తీర్ణం లోని డ్రై వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్( ప్లాట్ ను ), బయో మిథనైజేషన్ గ్యాస్ ప్లాంట్, భవన నిర్వహణ వ్యర్థాల తదితర యూనిట్లను పరిశీలించారు. దాదాపు అరగంట కు పైగా ఆ ప్లాంట్ ల పనితీరును పరిశీలించిన చంద్రబాబు సంబంధిత వివరాలను, భవిష్యత్ ప్రణాళికలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు డ్రై వేస్ట్ విక్రయాల ద్వారా, మీథేన్ గ్యాస్ విక్రయాల ద్వారా వస్తున్న ఆదాయాన్ని గురించి తెలుసుకున్నారు. ఇక్కడి ప్లాంట్ నుంచి 22 టన్నుల ఆర్గానిక్ వేస్ట్ నుంచి 750 కేజీ ల బయో గ్యాస్ ఉత్పత్తి అవుతోందని, ఆ గ్యాస్ ను హోటళ్ల కు కేజీ రూ 76 కు



విక్రయిస్తున్నామని అధికారులు వివరించారు. ఇక్కడి ప్లాంట్ లో రీ సైకిల్ చేస్తున్న వ్యర్థ జలాలను తాగ దానికి కూడా వినియోగిస్తున్న సింగపూర్ మోడల్ తరహా ప్రయత్నాలు చేయాలని నిర్ధేశించారు. తిరిగి వెళ్ళేటప్పుడు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తో మాట్లాడుతూ వైజాగ్ లో ఇటువంటి ప్లాంట్ ఉందని తెలుసు కానీ తిరుపతి లో ఇంత మంచి మోడల్ నా దృష్టికి తీసుకురాలేదు అన్నారు ఇదంతా 2016. 2017 మధ్యకాలంలో తిరుపతి స్మార్ట్ సిటీ పనుల కింద చేపట్టింది అని చెప్పగా మీరు చెప్పలేదు నేను కూడా మరిచిపోయాను అని అన్నారు. ఇటువంటి ప్లాంట్ లను పెద్ద ఆదాయ వనరులుగా ఉపయోగించు కోవచ్చునని అంటూ ముఖ్యంగా బయో గ్యాస్ ను కొనుక్కునే హోటళ్ల వంటి సముదాయాల నుంచి వెజిటబుల్ వేస్ట్ తీసుకుని, వారికి గ్యాస్ ఇచ్చేవిధంగా బై బ్యాక్ విధానంలో లబ్ది పొందవచ్చునని అన్నారు. ప్లాంట్ కు తగినంత వేస్ట్ కావాలంటే 40 %-% 50 కిలోమీటర్ల పరిధి నుంచి సేకరించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇటువంటి వేస్ట్ మేనేజిమెంట్ ప్లాంట్ ల ద్వారా రాష్ట్రంలో ఫంక్షనల్ సర్క్యులర్ ఎకానమీ సెంటర్ ని ఏర్పాటు చేయవచ్చినని, ఆ కోణంలో ఆలోచన చేయాలని మంత్రి నారాయణకు ఇతర అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు శాసన సభ్యులు అరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, మునిసిపల్ కమిషనర్ మౌర్య తదితరులు పాల్గొన్నారుకపి లతీర్థంలో పూజలు ..పర్యటనలో భాగంగా ఆయన తిరుపతి కపిలతీర్థం చేరుకుని అక్కడ కపిలేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అక్కడే స్వచ్ఛాంధ్ర భాగస్వాములతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత అలిపిరి వద్ద ఉన్న కంచి కామకోటి పీఠం స్వాములతో సమావేశమవుతారు చంద్రబాదు .

# భారీ వర్షాలు



**హైదరాబాద్:** గత రెండు, మూడు రోజులుగా దంచేస్తున్న వర్షాలు రాష్ట్ర ప్రజలకు కొత్త సవాళ్లకు విసురుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఒకవైపు జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, మరోవైపు ఆరోగ్య సమస్యలు కూడా వేధిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ పలు కీలక సూచనలు జారీ చేసింది.ప్రధాన సూచనలు:వ్యక్తిగత పరిశుభ్రత:ఇతరులతో కరచాలనం చేయవద్దు. సబ్బు లేదా శానిటైజర్తో తరచుగా చేతులు కడుక్కోవడం అలవాటు చేసుకోండి.దోమల నివారణ:ఇంటి చుట్టూ నీరు నిల్వ కాకుండా చూసుకోండి. తలుపులు, కిటికీలకు దోమతెరలు (మెష్) అమర్చండి. దోమల పెరుగుదలను నివారించడానికి సెప్టిక్ ట్యాంకులు, నీటిసంపులనుశుభ్రంగా ఉంచండి. వాతావరణ హెచ్చరికలను గమనించి, ఈ ఆరోగ్య సూచనలను ఖచ్చితంగా పాటించి సురక్షితంగా ఉండాలని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ కోరుతోంది.

# ఇందిరమ్మ ఇళ్ల

## లబ్ధిదారులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్:** తెలంగాణలో సొంత స్థలం ఉన్నా.. ఆర్థిక స్తోమత లేక ఇల్లు కట్టుకోలేకపోతున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఆశాజనకంగా మారింది. ఈ పథకం కింద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇప్పటికే రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. తాజాగా నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదల కారణంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణలోని రేవంత్ సర్కార్ మరో సానుకూల నిర్ణయం తీసుకుంది. పెరుగుతున్న సిమెంట్, స్టీల్ ధరల దృష్ట్యా ప్రభుత్వం.. మరో ముందడుగు వేసింది.సిమెంట్, స్టీల్ ధరలు ఇటీవల గణనీయంగా పెరగడంతో నిర్మాణ ఖర్చు పేదలకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి, ఈ కీలక నిర్మాణ సామగ్రిని లబ్ధిదారులకు తక్కువ ధరలకే అందించేందుకు పూనుకుంది. ఇందుకోసం రాష్ట్ర స్థాయిలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ కమిటీకి చైర్మన్గా వ్యవహరిస్తారు. అలాగే జిల్లాల స్థాయిలో కలెక్టర్లు కమిటీ ఛైర్మన్లుగా వ్యవహరిస్తారు. ఈ కమిటీ సిమెంట్, స్టీల్ వంటి పదార్థాలకు ఒక నిర్దిష్ట ధరను నిర్ణయించి.. అదే ధరకు లబ్ధిదారులకు




అందేలా పర్యవేక్షిస్తుంది. దీనివల్ల మధ్యవర్తుల దోపిడీకి చెక్ పడుతుంది. ప్రజలు అధిక ధరలు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఊరట లభిస్తుంది.ఇకపై ఉచితంగా ఇసుక, తక్కువ ధరకే సిమెంట్, స్టీల్ లభించడంతో ఇంటి నిర్మాణం చేపట్టే వారికి ఆర్థిక భారం భారీగా తగ్గనుంది. ఇప్పటికే తొలి విడతలో పలు జిల్లాల్లో లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాలు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత వేగవంతం చేస్తాయని.. రాష్ట్ర గృహనిర్మాణ లక్ష్యాలను త్వరితగతిన చేరుకునే అవకాశం ఉందని అంచనా. నిర్మాణ రంగంలో ఈ మార్పులు తీసుకురావడం ద్వారా పేదలకు తమ కలల ఇంటి నిర్మాణం సాధ్యమవుతోంది.

# నేను ఎవరికీ భయపడేది లేదు

## బండి సంజయ్‌కి స్ట్రాంగ్ కౌంటర్

**హైదరాబాద్:** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హుజురా బాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఈటెల రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతికకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రెట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొ చ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజు రాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘా టించారు. తాను అలాగే వారిని కాపా డుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారత దేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టా రని గుర్తుచేశారు ఎంపీ ఈటెల రాజేందర్.శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు



ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని మోదీ వ్యక్తుల కోసం కాకుండా.. వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని నొక్కిచెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. వారు ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అని విమర్శించారు ఎంపీ ఈటెల రాజేందర్.కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుసా మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు.

# తెలంగాణకు గుడ్ న్యూస్

## చెప్పిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**హనుమకొండ, జులై 19:** రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలంగాణకు గుడ్ న్యూస్ చెప్పారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం ఇవాళ కేంద్రమంత్రి యూనిట్ ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని



మంత్రి వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు.

# సర్పంచ్ ఎన్నికలపై

## కీలక అప్‌డేట్

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పంచాయతీరాజ్ శాఖ అత్యంత వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా సన్నాహాలను ముమ్మరం చేసింది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నందున.. అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నారు. ఎన్నికల సామగ్రి తనిఖీ.. పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీపీవోలకు (జిల్లా పంచాయతీ అధికారులు) అత్యవసర ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా.. ఎన్నికలకు అవస రమైన సామగ్రిని తనిఖీ చేయాలని.. వాటి పనితీరుపై మండలాలు, గ్రామాల వారీగా నివేదికలు సమర్పించాలని కోరారు. అవసరమైన చోట కొత్త సామ



గ్రిని కొనుగోలు చేయడానికి వెంటనే ఇండెంట్ పంపాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలన్నీ వేగంగా పూర్తి చేసి.. బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రాగానే నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయపరమైన అంశాలు.. సామాజిక న్యాయం రెండింటినీ పరిగణనలోకి తీసుకుని ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# కృష్ణమ్మ పరవళ్లు

## జూరాలకు భారీ వరద

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలా శయాల నుంచి పెద్ద ఎత్తున ఇన్ ఫ్లో రావ డంతో జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది.(శనివారం) సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి ప్రవేశించే వరద నీటి ప్రవాహం (ఇన్‌ఫ్లో) 1,14,000 క్యూ సెక్కులుగా నమోదైంది. వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమై 23 గేట్లను ఎత్తి దిగువన శ్రీశైలం వైపు విడుదల చేశారు.ఇదిలా ఉండగా, జూరాల స్పిల్‌వే ద్వారా ప్రస్తుతం 89,378 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా.. పవర్ హౌస్ ద్వారా 28,505 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.భీమా లిఫ్ట్- ద్వారా 650 క్యూసెక్కులు, కొయిలసాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కులు, నెట్టంపాడు లిఫ్ట్ ద్వారా 750 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 1,030 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 600 క్యూసెక్కులు, ఆర్‌డీఎస్ లింక్ కాల్వ ద్వారా 150 క్యూసెక్కులు, పారలల్ కెనాల్ 700



క్యూసెక్కులు, భీమా లిఫ్ట్- ద్వారా 700 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఇతర డిమాండ్లు మొత్తం కలిపి 1,21,994 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టు నుంచి విడుదల అవుతోంది.జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు సామర్థ్యం) కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.300 మీటర్ల (1,041.010 అడుగులు) వద్ద ఉంది. ప్రాజెక్టులో మొత్తం నీటి నిల్వ 7.279 టీఎంసీలు ఉండగా, లైవ్ స్టోరేజ్ 3.572 టీఎంసీలుగా ఉంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# తెలంగాణ పత్రిక ఆర్సీ రాపాక శంకర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు



**కరీంనగర్ టౌన్,జూలై19(తెలంగాణ పత్రిక )** కరీంనగర్ జిల్లా కి చెందిన తెలంగాణ పత్రిక ఆర్సీ సహచర మిత్రుడు రాపాక శంకర్ జన్మదిన వేడుకలను పురస్కరించి.శనివారం శంకర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షల తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక తోటి సహచరులు మాట్లాడుతూ,శంకర్ రాసిన ప్రతి వార్తా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాసేవాడని గుర్తు చేశారు. తెలంగాణ పత్రిక ఆర్సీ శంకర్ కు తెలంగాణ పత్రిక యాజమాన్యం తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# అధైర్య పడొద్దు పేదలకు అండగా తన ట్రస్ట్ ... దశరథ్ నాయక్



**ఆమనగల్లు జులై 19 తెలంగాణ పత్రిక:**రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని రావిచెడు గ్రామ పంచాయతీలో మృతి చెందిన సిరి సాలమ్మ , నామంతపూర్ గ్రామపంచాయతీ కి చెందిన జాల లక్ష్మయ్య, అన్మాస్ పల్లి గ్రామ పంచాయతీ పులేర్ బోర్డ్ తండకు చెందిన జటోత్ దేవుజా కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున మూడు కుటుంబాలకు 15వేల రూపాయలు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు. దశరథ్ నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ట్రస్టు అండగా ఉంటుందని మనోధైర్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ ప్రియా రమేష్ వసంత, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, నాయకులు కృష్ణయ్య, రాములు, రమేష్, మల్లేష్, రాజు, మోబిన్ ప్రశాంత్, రవి, వెంకటేష్, రమేష్, జానకిరామ్, జాన్యా, శ్రీను, రమేష్, హరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**చెన్నూర్ సివిల్ జూనియర్ జడ్జి పర్వతపు రవి**




**భీమారం జులై 19 తెలంగాణ పత్రిక :**భీమారం లో మండల న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా న్యాయ విజ్ఞాన సదస్సు ను చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జ్ పర్వాతపు రవి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జ్ పర్వతపు రవి మాట్లాడుతూ గంజాయి సైబర్ నేరాలు కోర్టు చేసే వ్యవహారాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చట్టాలపై విద్యార్థి దశ నుండి పిల్లలకు చట్టాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని చట్టాన్ని అతిక్రమించకుండా సేవా భావంతో జీవించడం నేర్చుకోవాలని పెద్దలపట్ల మర్యాదగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కె రాజకుమార్, పున్నం నాగులు, రాజేష్, లక్షణ్, భీమారం మండల ఎస్సై కే శ్వేత ఎంపీ ఓ సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్ మరియు గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆటోల్లో ప్రమాదభరిత ప్రయాణం



**తల్లాడ , (తెలంగాణ పత్రిక)జూలై19:**కొందరు తల్లిదండ్రులు పాఠశాలలకు ఆటోలలో పిల్లలను పంపుతున్నారు. వాటికి సరైన భద్రత లేదు. కిక్కిరిసినట్లు ఆటోల్లో ఎక్కిస్తున్నారు. ఆటోలపైన బ్యాగ్‌లు వేలాడదీస్తున్నారు. డ్రైవర్లు కూడా పిల్లలు ప్రశాంతంగా కూర్చునేందుకు అవకాశం లేకుండా ఎక్కువ మందిని ఎక్కిస్తున్నారు. అసలు వాటిలో భద్రత కన్పించడం లేదు. అయినా తల్లిదండ్రులు స్కూల్ బస్సు ఫీజుల మోతను తట్టుకోలేక ఆటోల్లోనే పంపుతున్నారు.మండలం లో గల స్కూల్స్ కి పిల్లలను పంపిస్తున్న ఆటోలకు సరైన ఫిట్నెస్ లేకపోవడం వల్ల మండలంలోని తల్లిదండ్రులు వాపోతున్నారు తల్లిదండ్రులు ఎన్నిసార్లు ప్రశ్నించిన ఆటో డ్రైవర్ల లో మాత్రం చలనం లేకపోవడం మండలంలోని స్కూళ్లకు పిల్లలను చేరవేసే ఆటో డ్రైవర్ల లో కనిపిస్తుంది దీనిపై సంబంధిత సిబ్బంది ఆటోలను పరిశీలించి పిల్లల బంగారు భవితకు బాట వేయాలని తల్లిదండ్రులు సంబంధిత సిబ్బందిని కోరడం జరిగిందిద

# పట్టణ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**సంగారెడ్డి జూలై 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:**సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకాజ్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించారు.రికార్డులు బాగా మెయింటెనెన్స్ చేస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసు లేకుండా చూసుకోవాలని తెలిపారు. పోలీసులందరూ సక్రమమైన పద్ధతిలో డ్యూటీలో చేసుకోవాలని వారికి భవిష్యత్తులో పోలీసులమని దీటుగా సమాధానం చెప్పుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు.పోలీసులంటేనే పెండ్లి పోలీస్ గా భావించి డ్యూటీలు చేయాలని ఆయన తెలిపారు.పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సత్తయ్య గౌడ్ సిఐ రమేష్ పాల్గొన్నారు.

# స్వదేశానికి తిరిగి వచ్చిన దయాకర్ రెడ్డి స్వాగతం పలికిన కరాటే వేణు




**(తెలంగాణ పత్రిక జులై 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**ఈరోజు విధేశీ పర్యటన ముగించు కొని స్వదేశానికి విచ్చేయుచున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి గారికి స్వాగతం సుస్వా గతం తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు లికరాటే వేణు గారు, రమేష్ గునిగంటి

# విద్యార్థినిలు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**గురుకులంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్**

**పెనుబల్లి జులై 19 (తెలంగాణ పత్రిక):**విద్యార్థినిలు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకాంక్షించారు. శనివారం అడవి మల్లెల ప్రభుత్వ గురుకుల పాఠశాల, కళాశాల లో ఫ్రెషర్స్ డే సెలెబ్రేషన్స్ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజన కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గురుకుల పాఠశాల చిన్నారుల ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి రోజు వారి ఆహార భోజనం గురించి, హాస్టల్ భద్రత గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. చదువు అన్న, చదువుకునే వారు అన్న మాకు చాలా ఇష్టం అని ఈ సత్తుపల్లి నియోజకవర్గం విద్య కు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాము అని తెలియజేశారు. తెలంగాణ



రాష్ట్రముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 40% డైట్ చార్జీలు 55 రూపాయలు వున్న క్యాస్మోటిక్ చార్జీలు 175 రూపాయలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. రాష్టంలో మన సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల తల్లి తండ్రులు ఎంతో సంతోషంగా వున్నారు అని తెలిపారు. హాస్టల్స్ లో వసతి ఏర్పాట్లు భోజనం పరిశుభ్రత మంచి చదువు కాంగ్రెస్ ప్రభుత్వానికి అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, అడవి మల్లెల ప్రిన్సిపాల్ విజయకుమారి.ఏఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, చీకటి రామారావు, మాధవ రెడ్డి, కొల్లి రాజా, ఆనంద్ రావు, కిషోర్ పోతురాజు,రమేష్, జీవన్, మాధవ్, సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు..

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన బి జె పి నాయకులు

**మఠంపల్లి, జూలై 19(తెలంగాణ పత్రిక):** మండల కేంద్రమైన మఠంపల్లి లోని ఎస్ సి కాలనిలో అంగన్ వాడి స్కూల్ ను శనివారం బీజేపీ మండల నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు అంగన్ వాడి స్కూల్ టీచర్ ను సమస్య లను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రతి నెల సమయానికి బాలింతల కు, పిల్లలకు కేంద్రం ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే బాలా అమృత పిండి, గుడ్లు, వివిధ పోషకాలు సమాయానికి అందుతున్నాయా? అని అడగడం జరిగింది. వారు అన్ని సమయానికి వస్తున్నవి కానీ అంగన్వాడీ స్కూల్ బిల్డింగ్ మంజూరు ఐనా కూడా ఇప్పుడు వరకు నిర్మాణం చేయలేదు అని ప్రసుతం ఉన్న అద్దె స్కూల్ లో సరి ఐనా వసతులు లేక పిల్లలకు చాలా ఇబ్బంది గా అవుతుందని,అలాగే చిన్న పిల్లలకు చూసుకోవడానికి ఆయాలు, లేరని ఇప్పుడు వరకు అంగన్ వాడి టీచర్స్ చూస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి తక్షణమే స్కూల్ బిల్డింగ్ నిర్మాణం చేయాలనీ అలాగే ఆయా పోస్ట్ ను త్వరగా భర్తీ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా నాయకులు బానోతు రంగా నాయక్, బీజేపీ మాజీ అధ్యక్షులు దుండిగల ఎల్లయ్య సీనియర్ నాయకులు ఉప్పతల పుల్లయ్య, ఎస్సి మోర్చా



మండలా అధ్యక్షులు ఆరాల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి రావులా హస్సేన్ గౌడ్ పాల్గొన్నారు.

# విశ్వశాంతి హైస్కూల్లో బోనాల పండుగ వేడుకలు

**రాయికల్ జూలై 19(తెలంగాణ ప్రతిక):**రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ఆషాడ మాసంలో భాగమైన "బోనాల పండుగ"ను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు పోతరాజు అవతారాలలో అలరించారు అలాగే పెద్దపులి వేషధారణలతో పిల్లలందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ,భోజనం అని అర్థం కలిగిన బోనం దేవికి సమర్పించే నైవేద్యం. మహిళలు వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లం,



కొన్నిసార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని మట్టి లేక రాగి కుండలలో తమ తల పై పెట్టుకుని, డప్పుగాళ్ళు, ఆటగాళ్ళు తోడ్కొని రాగా దేవి గుడికి వెళ్తారు. మహిళలు తీసుకెళ్ళే ఈ బోనాల కుండలను చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక కడి (తెల్ల ముగ్గు) తో అలంకరించి, దానిపై ఒక దీపం ఉంచడం కద్దు. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, డొక్కాలమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ మున్నగు పేర్లు కల ఈ దేవి గుళ్ళను దేదీప్యమానంగా అలంకరిస్తారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రూ.26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**(తెలంగాణ పత్రిక జులై 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు టెలికాం డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ తదితరులు ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 26 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని



స్వర్ణకుమారి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా చెక్కులు మంజూరవుతున్నాయని అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని చెప్పారు. అర్హులంతా సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికపల్లి శ్రీను, కాంపాటి వెంకన్న, ఎయిర్ టెల్ నరసింహారావు, షేక్. మాజీద్, మెండే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు

**సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రం దేశంలో తెలంగాణ..**
**గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపను పోలేదు.**
**గత పాలకులు వడ్ల కటింగ్ పేరుతో రైతులను నట్టేట్ట ముంచారు.**
**ఎమ్మెల్యేగా నేను ఉన్నంతకాలం వడ్ల కటింగ్ ఉండదు..**
**పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**





**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 19 ( తెలంగాణ పత్రిక):**పెద్దపల్లి మండలం పాలితం, కాసులపల్లి, గోపయ్యపల్లి గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే శనివారం రోజున సీసీ రోడ్లు, డ్రైనేజీలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు తదుపరి ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.అనంతరం వారుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సర కాలంలోపే 10 సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వడ్లు తరుగు పేరిట దోపిడి చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేశారని అన్నారు.. అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే 29 రాష్ట్రలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నిరుపేదలందరికి సన్నబియ్యం అందించి మూడుపూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిసున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని అన్నారు అలాగే బి. ఆర్. ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు రైతులు పండించిన పంటలకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని అలాగే గతంలో ఇసుక, మట్టి అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామన్నారు అలాగే దశలవారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు.. సంవత్సర కాలంలోనే ఎన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు నేను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, డైరక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులులబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



మఠంపల్లి, జూలై 19(తెలంగాణ పత్రిక):మఠంపల్లి మండలం గుర్రం బోడు తండాకు చెందిన ఇస్లావత్ తారసింగ్ నాయక్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గుర్రంపోడు తండాకు చెందిన ఇస్లావత్ తార సింగ్ నాయక్ టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు.పిసిసి సభ్యులు డి వి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకుడు ఇస్లావత్ చెన్న నాయక్ , గుర్రంబోడు లిఫ్ట్ చైర్మన్ మూడవత్ యాంకు నాయక్, రామావత్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన దయాకర్ రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు




(తెలంగాణ పత్రిక జులై 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):రాష్ట్ర రెవిన్యూ మరియు గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఉగాండా పర్యటన విజయవంతంగా ముగించుకుని ఖమ్మం విచ్చేసిన సందర్భంగా క్యాంప్ ఆఫీసు నందు గజమాలతో ఘనంగా స్వాగతం తెలిపిన టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ %×చీుఖజ% ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి సిద్దల నగేష్ పొంగులేటి టీం సభ్యులు మొగిలిచర్ల సైదులు, ఆత్మా కమిటి చైర్మెన్ కోసూరి శ్రీను వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, చెరుకూరి కిరణ్ , కరాటి వేణు, తిరుమల రెడ్డి INTUC ఆటో వర్కర్స్ యూనియన్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ యం వెంకట్ నాయుడు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు తదితరులు

# నూతన ఎస్సైని కలిసిన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్




పినపాక,, జులై 19(తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం నూతన ఎస్సై సురేష్ ని పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా శని వారం కలిశారు.ఈ సందర్భం గా నూతన ఎస్ఐ సురేష్ కి శాలువా కప్పి, మొక్కను బహుకరించారు. పినపాక మండలంలోని జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై సహకరించాలని ఎస్సై కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ అవసరం వచ్చినా తనని సంప్రదించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శి రాజ్ , సహాయ కార్యదర్శి కొంపల్లి నాగేష్, సభ్యులు తోకల శంకర్, దిలీప్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు

**విద్యార్థులను ఆకర్షించే విధంగా బోధన చేయాలని**
**జిల్లా విద్యా అధికారి డాక్టర్ రాధా కిషన్**





వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,19 (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండలం అంగడిపేటలోని ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ ఆకస్మికంగా సందర్శించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని,వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతిరోజు విద్యార్థుల వర్క్ బుక్ తనిఖీ చేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఏ యాదగిరి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సృజన పాల్గొన్నారు

# ప్రమాదాల నిలయంగా రింగ్ రోడ్డు




తల్లాడ,(తెలంగాణ పత్రిక )జూలై19:తల్లాడ పట్టణం లో నిరుపయోగంగా ఉన్న డివైడర్, డివైడర్ ఎత్తు తక్కువ ఉండటంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం సూచిక బోర్డులు కూడా లేకపోవడంతో రాత్రి వేళల్లో డివైడర్ కనిపించగా వాహనదారులు వాహనాలు ప్రమాద బారిన పడటం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి డివైడర్ ఎత్తును పెంచి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు పేర్కొనడం జరిగింది దీనివలన కొంతవరకైనా ప్రమాదాలను నివారించవచ్చని తల్లాడ మండలం ప్రజలు తెలిపారు గతంలో డివైడర్ వద్ద యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు విడిచిన సంఘటనలు కూడాఉన్నాయి

# జిల్లాస్థాయి రన్నింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన వెల్దుర్తి విద్యార్థిని సదాల లిఖిత

**జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అభినందించారు**



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,19 (తెలంగాణ పత్రిక): మెదక్ ఇందిరా గాంధీ ఫోటో స్టేడియంలో శని వారం జరిగిన జిల్లా స్థాయి 60 మీటర్ల పరుగు పందెంలో వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సదాల లిఖిత మొదటి స్థానంలో నిలిచారు. 60 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సంపాదించి గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొనిజర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న జర్నలిస్టులు మాట్లాడుతున్నజిల్లా నేత బాబురావు

**వైరాలో జరుగు టీయూడబ్ల్యూజే ఐజేయుయూనియన్ జిల్లా నాలుగో మహాసభను జయప్రదం చేయండి.**

(తెలంగాణ పత్రిక జులై 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):ఖమ్మం జిల్లా వైరా పట్టణంలోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలోని శబరి గార్డెన్ లో ఈ నెల 24న జరగనున్న టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా యూనియన్ నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రమైన కొనిజర్లలో ఆ సంఘ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బస్వాపురం క్రాస్ రోడ్డు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుని యొక్క విగ్రహం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ప్రధాన రాష్ట్రీయ రహదారిపై తమ సంఘం బ్యానర్ను చేతబట్టి జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఈ ర్యాలీకి హాజరైన సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టు ఎం బాబురావు మాట్లాడుతూ ఈనెల24న వైరా పట్టణంలో జరగనున్న టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా నాలుగో మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్,యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీ విరావత్ ఆలీ,శ్రీ కె.రామ్ నారాయణ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు,ఏనుగు వెంకటేశ్వర్లు తో పాటు యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు వివిధ హోదాల్లోని నాయకులు హాజరుకానున్నారని వారు తెలియజేశారు.ఈ సభలకు జర్నలిస్టుల యూనియన్ నాయకులు ప్రతి ఒక్కరు కూడా మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాల నుండి నియోజకవర్గ కేంద్రాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చే సభ విజయవంతానికి కృషి చేయాలని బాబురావు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ప్రతి ఒక్క జర్నలిస్టు యూనియన్ బాధ్యులు పాల్గొని సభను ప్రతి ఒక్కరు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకొని భారీ స్థాయిలో ప్రచారాలు నిర్వహించి




సభకు జర్నలిస్టులను తరలించే విధంగా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం యూనియన్ నాయకులు పగడాల మధు,తుమ్మలపల్లి మంగపతి రావు,నవీన్,ముత్తన బోయిన శ్రీనివాసరావు,పాపగంటి నాగేశ్వరరావు,కే రవికుమార్, రాము,షరీఫ్ తదితరజర్నలిస్టుల నాయకులు పాల్గొన్నారు.

# తల్లాడ లో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం...

తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై19:స్థానిక తల్లాడ పట్టణ కేంద్రంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మని బస్టాండ్ సెంటర్లో దహనం చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లాల పర్యటించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మీద మరియు ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మిస్టర్ ల గురించి ఇష్టం వచ్చిన విధంగా మాట్లాడిన కేటీఆర్ ను ఉద్దేశించి తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ నువ్వు నీ నోటికి పిచ్చివాగుడితో తెలంగాణ ప్రజల్లో తప్పుదోవ పట్టిస్తున్నావు. ఇది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇక్కడ ప్రజా పాలన నడుస్తుంది అని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడం జరిగింది. కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడితే తగని రీతిలో బుద్ధి చెబుతామని ఉనికి చాటుకోవాలన్న తపన తప్ప



ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం కాదు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు మానేసి మీ నాన్నకెసిఆర్ తో అసెంబ్లీకి వచ్చి వాదనలు వినిపించాలి తెలంగాణ ద్రోహం చేసి మళ్లీ టిఆర్ఎస్ నాయకులే సిగ్గు లేకుండా తెలంగాణ రాష్ట్రంలో ఆరోపణలు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట మీ టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల హయాంలో ఖమ్మం జిల్లాకి మీ టిఆర్ఎస్ నాయకులు మరియు మీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు ఏం చేసిందో, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఖమ్మం జిల్లాకు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి మొత్తం తెలుసని ఇంత చిన్నటి విషయాన్ని మీకెందుకు తెలియదని గట్టిగా కేటీఆర్ ని ప్రశ్నించిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈసారి కనుక తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మీద గాని మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న మంత్రులను ఎమ్మెల్యేలను తప్పుగా మాట్లాడితే మీకు ఇప్పుడు ఏం గతి పట్టిందో రాబోయే రోజుల్లో కూడా చాలా పెద్ద పరిణామాలను ఎదుర్కొంటారని తేల్చి చెప్పేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు మీకు కచ్చితంగా బుద్ధి చెబుతారని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చెప్పడం జరిగింది. ఈ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలి

**ఆయిల్ ఫామ్ లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి**
**సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువులు సిద్ధం చేయాలి**
**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట సాగు, ఎరువుల లభ్యత తదితర అంశాల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 19 ( తెలంగాణ పత్రిక ) :ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగు, ఎరువుల లభ్యత తదితర అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడ్డా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువులు కొనుగోలు చేయాలని, ముందుగానే స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకుంటే వాటి పోషక విలువలు తగ్గిపోతాయని, దీనిపై వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 10% లక్ష్యం కూడా పూర్తి చేయలేదని అన్నారు. రాబోయే రబీ సీజన్ లో పెద్ద ఎత్తున రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చూడాలని, 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కల తో పాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సిద్దిపేట లో నూతన ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయిందని మరో నెల రోజులలో ప్రారంభమవుతుందన్నారు.ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత



డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యార్థుల ప్రమాణాల పెంపుకు చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 19 ( తెలంగాణ పత్రిక ) : విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం విద్యార్థుల ప్రమాణాల పెంపుకు చేపట్టాల్సిన చర్యల పై సంబంధిత అధికారులు, హెడ్ మాస్టర్ లతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన సర్వేలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 9వ తరగతి, 10వ విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం చదివి అర్థం చేసుకోవడం కేవలం 53 శాతం మాత్రమే చేయగలుగుతున్నారని, భాష అర్థం చేసుకోలేక పోతే మ్యాథ్స్, సైన్స్ వంటి పాఠ్యాంశాలు అర్థం చేసుకోలేరని , దీనిని హెడ్ మాస్టర్ లకు నోట్ చేసుకోవాలని, పిల్లలకు భాష పై కనీస పరిజ్ఞానం పెరిగే విధంగా విస్తృతమైన చర్యలు తీసుకోవాలన్నారు.9వ తరగతిలో 31 శాతం విద్యార్థుల కు మాత్రమే బేసిక్ మ్యాథ్స్ బాగా చేస్తున్నారని, రాష్ట్రంలో 40% ఉంటే మన దగ్గర ఇంకా తక్కువ ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గణిత ఉపాధ్యాయులతో హెడ్ మాస్టర్ లు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని, మన దగ్గర ఉన్న



విద్యార్థులకు వినూత్న పద్ధతులలో విద్యాబ్యాసం నేర్పించాలని, ఇదే ఫలితాలు కొనసాగితే ఉపాధ్యాయులు సెలవు పై వెళ్ల వచ్చని కలెక్టర్ తెలిపారు.సైన్స్, సోషల్ సబ్జెక్టులలో కూడా మన దగ్గర 30% విద్యార్థులు మాత్రమే రాణిస్తున్నారని, ఇది చాలా ఆందోళనకరమైన అంశమని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ సంబంధించి ఉన్న పెండింగ్ ఇబ్బందులు వారం రోజులలో సెట్ చేసుకోవాలని, వారం రోజులలో 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలన్నారు. జిల్లాలోని హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులతో పాటు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్స్ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ సిలబస్ సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. స్టాఫ్ మీటింగ్ లలో అకాడమిక్





చర్చలు జరగాలని,ప్రతి నెల 25న పాఠశాలలను ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి విద్యార్థులు ప్రగతి సిలబస్ అమలు బోధన అభ్యాస ప్రక్రియపై సమీక్షించాలన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల ఐచ్చిక సెలవుల జాబితాను విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పంపించాలని, హై స్కూల్ మానిటరింగ్ మరింత పెరగాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారుల పై చర్యలు తీసుకోవాలి

**ఆర్డివో గారికి పిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు**

జహీరాబాద్ ప్రతినిధి జులై 19(తెలంగాణ పత్రిక):జహీరాబాద్ పట్టణం లోని సెట్విన్ కార్యాలయం లో ఈ రోజు సర్టిఫికెట్ ల పంపిణి కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకపోవడం చాలా సిగ్గుచేటు ఇది పూర్తిగా అధికారుల వైఫల్యమే వెనుక ఏర్పాటు చేసిన ప్లెక్సీ లో బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు ఫొటో పెట్టకపోవడం చాలా బాధాకరం ప్రజలచే ఎన్నుకోబడిన స్థానిక ముద్దు బిడ్డ ఎమ్మెల్యే మాణిక్ రావు ఫోటో లేకపోవడం కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్తున్నా ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇలాంటి చర్యలు తాగదని కనీసం అధికారులు గౌరవించకపోవడం చాలా



దుర్మార్గపు చర్య అధికరుల తీరుతో ప్రజలే ముక్కు మీద వేలు వేసుకున్న పరిస్తితి దీనిపై తప్పకుండా స్పందించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, జహీరాబాద్ మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్, మాజీ సర్పంచ్ లు జగదీష్, విజయ్ నాయకులు వహీద్,ఆనందం,ఇస్మాయిల్, వెంకట్,నర్సింహా రెడ్డి,శంకర్‌పటేల్,దీపక్ అప్పి, నిజామ్, గణేష్,చంద్రయ్య,వెంకట్ సాగర్, రాతోడ్ భీమ్ రావు నాయక్ మోహన్ రాతోడ్ దశ్రత లావణ్ సందీప్ మధు సంతోష్ సాగార్ ప్రవీణ్ మేస్సి ఇంజి మోహన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువ పత్రాలు అందజేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శేట్కార్ గారు మరియు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి

**జహీరాబాద్ ప్రతినిధి జూలై 19(తెలంగాణ పత్రిక):** జహీరాబాద్ పట్టణంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు శనివారం ధ్రువ పత్రాలు అందించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ శెట్కార్ మరియు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి ఈ సందర్భంగా ఎంపి సురేష్ శేట్కార్ సెట్విన్ చైర్మన్ యన్ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ లో శిక్షణ పొందిన అభ్యర్థులు స్వయం ఉపాధితో చాలా మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు సెట్విన్‌లో శిక్షణ పొందే అభ్యర్థులకు ఉజ్వల్ పౌండేషన్ ఆధ్వర్యంలో 25% ఫీజు చెల్లిస్తామని చెప్పడం చాలా అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎం.డి. వేణుగోపాల్‌రావు, అర్డీవో రాంరెడ్డి మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, సిడిసి చైర్మన్ ముబీన్, మున్సిపల్ కమిషనర్ సుభాష్ రావు, ఎంపిడిఓ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ మల్లికార్జున్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు.



రాజశేఖర్,తాహేరా బేగం,కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ భీమయ్య,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అసెంబ్లీ అధ్యక్షుడు జమిలాలోద్దిన్ మాజీ వైస్ యం.పి.పిరాములు మల్లారెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,గుండా రెడ్డి,శుక్లవర్ధన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,అరుణ్ రాజు నాగి శెట్టి ఇమామ్ పటేల్ జుబేర్ పటేల్ జావీద్ గోపాల్ నర్సింహులు,బాణోత్ రాజు



నాయక్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి నాగిరెడ్డి రాష్ట్ర కార్యదర్శిహర్షవర్ధన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ ఆయా మండలాల అధ్యక్షులు కిరణ్ గౌడ్ సునీల్ మల్లికార్జున్ మరియు సెట్విన్ శిక్షణ సిబ్బంది అధికారులు సెట్విన్ శిక్షణ పొందిన అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణస్వీకారం

**హైదరాబాద్:** రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్‌భవన్‌లో ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌లుగా ఇప్పటి వరకు ఆరుగురు పనిచేశారు. త్రిపుర హైకోర్టు నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ ఏకే సింగ్ ఏడో చీఫ్ జస్టిస్. ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి హైకోర్టు న్యాయమూర్తులు, శాసనమండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా, హైకోర్టులో మొత్తం జడ్జీల సంఖ్య 42 కాగా ప్రస్తుతం 26 మంది పనిచేస్తున్నారు. ఇద్దరు జడ్జీల బదిలీ.. ఒకరి చేరికతో ఆ సంఖ్య 25కు తగ్గింది. న్యాయకోవిదుల కుటుంబంలో మూడో తరానికి చెందిన జస్టిస్ ఏకే సింగ్ 1965 జూలై 7న డాక్టర్ రాంగోపాల్‌సింగ్, డాక్టర్ శ్రద్ధ సింగ్ దంపతులకు జన్మించారు. ఆయన తల్లివైపు



కుటుంబానికి చెందిన తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు ఆరో ప్రధాన న్యాయమూర్తిగా, మరో తాత జస్టిస్ శంభుప్రసాద్ సింగ్ పట్నా హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందిన ఏకే సింగ్ 1990లో ఉమ్మడి పాట్నా హైకోర్టులో న్యాయ వాదిగా నమోదు చేసుకున్నారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో, 2001 నుంచి 2012 వరకు జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా హైకోర్టు యాక్టింoంగ్ పలు కీలక కేసులు వాదించారు. 2012లో జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయయ మూర్తిగా, 2014లో శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2022లో జార?ండ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా సేవలు అందించారు. 2023లో త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. తాజాగా తెలంగాణ హైకో ర్టు సీజేగా బదిలీపై వచ్చారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందిస్తాం : భద్రాచలం ఎమ్మెల్యే

**ములుగు జిల్లా వాజేడు, జులై 19 :** అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందిస్తామని భద్రాచలం నియోజకవర్గం ఎమెమ్మెల్యే తెల్లం వెంకటరావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలో నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వన మహోత్సవం సందర్భంగా రైతు వేదిక మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు వాజేడు మండలంలో నూతనంగా 9 43 కార్డులు అందించక 739 యాడింగ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత పదేళ్ల ప్రభుత్వంలో ఏనాడు కూడా పేద వాడికి రేషన్ కార్డులు ఇవ్వడం కానీ, యాడ్ చేయడం కానీ జరగలేదని, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు రేషన్ కార్డు కలిగి ఉండాలని అదేవిధంగా శ్రీమంతుడిలాగా సన్న బియ్యంతో భోజనం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం



చేపట్టడం జరిగిందన్నారు.అదేవిధంగా మహిళలకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని డ్వాక్రా సంఘాలుగా ఏర్పడి మహిళలు వడ్డీ లేని రుణాలు పొందాలన్నారు. అంతేకాదు ఈ ఏడాది వ్యవసాయానికి పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పేరుతో ఎకరానికి రెండు దఫాలుగా 6000ల చొప్పున రూ.12 వేలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి విద్యుత్ బిల్లు లేకుండా ఉచితంగా కరెంటు అందించడం జరుగుతుందన్నారు. 1300 ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ను రూ.500లకే అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బసౌకర్యం కల్పిస్తూ మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వస్తుందని, అదేవిధంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇంద్రమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ సయ్యద్ షఫీద్దీన్ హుస్సేన్, సొసైటీ అధ్యక్షులు ఎగ్గడి అంజయ్య, ఎంపీడీవో శ్రీకాంత్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఆర్ ఐ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అద్దె బస్సులను ప్రారంభించిన మంత్రి శ్రీహరి

**మక్తల్, జులై 19 :** నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్టీసీకి మూడు అద్దె బస్సులను అందజేయగా ఇవాళ సాయంత్రం మక్తల్ పట్టణం లో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి అద్దె బస్సులను ప్రారంబించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. వడ్డీ రాయితీ తిరిగి మహిళా సంఘాల ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. మహిళలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రం నారాయణపేటలో మహిళా సమాఖ్య




ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5నెలల క్రితం ప్రారంభించడం జరిగింద న్నారు.నేడు ఆర్టీసీకి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మూడు అద్దె బస్సులను ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా నిలబడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మొగులప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి ఆయా మండలాల ఎంపిడివోలు మహిళా సమైక్య అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ జర్నలిస్ట్ చనిపోవడానికి కారణం కేటీఆర్



**హైదరాబాద్:** కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హన్మంతరావు ప్రశ్నల వర్షం కురిపించారు. ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారు అని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీష్‌రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు మైనంపల్లి హన్మంతరావు.బావ, బామ్మర్థుల బట్టలు విప్పుతానని వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్‌బుక్ పెట్టుకొని ఏం చేస్తారు. అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో మైనంపల్లి హన్మంతరావు మీడియాతో మాట్లాడారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. సెటిలర్స్‌ను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు మైనంపల్లి హన్మంతరావు.గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్స్‌పై కేటీఆర్‌కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ తన జీవితంలో ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాలని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలో కేటీఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు మైనంపల్లి హన్మంతరావు.కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తా..'జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు. కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. గడప గడపకి నేను రాసే పుస్తకాన్ని ఇచ్చే బాధ్యత నాదే. భార్య, భర్తలను కేటీఆర్ విడదీశాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కి లేదు. ఏపీలో వైసీపీ నేతలు బయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం.. అడ్డు రావద్దని కేటీఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు. కేటీఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీష్‌రావు, కేటీఆర్‌లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావట్లేదు. కేటీఆర్‌కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది. కాంగ్రెస్ హై కమాండ్ పిలుపునిస్తే లక్షలాది మంది శ్రేణులు రోడ్లపైకి వస్తారు' అని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.

## రైతు బీమా ఐదు లక్షల చెక్కు ను బాధితకుటుంబానికి అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 19):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జెగ్గరావు పల్లి కి చెందిన చాడ జయపాల్ రెడ్డి,ప్రమాద వశాత్తూ మరణించ గా నామినీ ఆయన భార్య చాడ లక్ష్మి సుమలత,కి రైతు భీమా పథకం క్రింద ఎల్ఐసి నుండి 5 లక్షల రూపాయలు వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయబడినాయి. దీనికి సంబంధించిన ఉత్తర్వు లు ఈ రోజు మర్లపేట గ్రామంలో నిర్వహించిన పామాయిల్ తోటలో గెలల కోత కార్యక్రమానికి విచ్చేసిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం,చేతుల మీదుగా చాడ లక్ష్మి సుమలత,కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్,పిఏసిఎస్ నరసింగాపూర్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి , ఎంపీడీఓ జయశీల, ఎమ్మార్వో నారాయణ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈవో రజిత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, వన్నల రమణారెడ్డి, భీంరెడ్డి మహేశ్వర్రెడ్డి, పులి లక్ష్మీపతి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టణంలో డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన

### ప్రత్యేక స్టాల్ ద్వారా విక్రయాలు



**పినపాక,, జులై 19(తెలంగాణ పత్రిక):** మున్సిపాలిటీలోని మెప్మా,ఆధ్వర్యంలో స్వయంశక్తి సంఘాలు తయారుచేసిన విక్ర యిస్తున్న ఉత్పత్తులు పలువురి ని ఆకట్టుకుంటున్నాయి.శనివా రం పట్టణంలోని పూల మార్కెట్ చౌరస్తాలో స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసి పలు రకాల చేతి ఉత్పత్తులను ప్రదర్శించి అమ్ముతున్నారు. స్టాల్ లో ప్రత్యే క ఆకర్షణలు పలురకాల ఉత్ప త్తులైన, జూట్ బ్యాగ్స్, మేదరి వస్తువులు, చేనేత వస్త్రా లు, హెర్బల్ ఆయిల్స్, సబ్బులు, వివి ధ రకాల పచ్చళ్ళు, సమోసా లు, అల్లికలు, లిప్రాన్ వర్క్ తో తయారు చేసిన మెమెంటోలు,వంటి పలురకాల ఉత్పత్తులు ఈ ఈ స్టాల్ లో అందుబాటులో ఉన్నాయి. పలు ఉత్పత్తులు ఇక్కడ ఆకర్షణగా నిలుస్తున్నాయి.మండలంలోని పలుస్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఇక్కడ విక్రయించడంతో పాటు చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఆహార పదార్థాలు, మార్కెట్ రేటు కంటే ఇక్కడ తక్కువ ధరలకు అమ్ముతున్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా బోనాల పండుగ ఉత్సవాలు



**జమ్మికుంట జూలై 19 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిం చేటువంటి విధంగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బోనాల పండుగ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెత్తిన బోనాలు పెట్టుకుని నైవేద్యాలు సమర్పించారు. మండల విద్యాధికారి హేమలత ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు చేసిన బోనాన్ని నెత్తిన పెట్టుకొని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి సంబరాలలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దబ్బెట రవీందర్ బలరాం విద్యా కమిటీ చైర్మన్ గుండ్ల రాజు, వాలంటీర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టిన సుచరిత దేవి



**తెలంగాణ పత్రిక, జులై 19 ఖమ్మం/ స్టాపర్ వైరా:** ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం. కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. టి. సుచరితాదేవి శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో హైదరాబాద్ లోని ప్రొ.జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని గ్రహ విజ్ఞాన శాస్త్రంలోను పోషకాహార విభాగానికి విశ్వవిద్యాలయ అధిపతిగా ఈమె పనిచేసారు.

## వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ )కమిటీ చైర్మెన్ మరియు సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా ఎ చంద్రశేఖర్

**జహీరాబాద్ ప్రతినిధి జూలై 19 (తెలంగాణ పత్రిక):** జహీరాబాద్ పట్టణంలోని పి.వి.ఆర్ గార్డెన్ లో జరిగిన కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ లింగారెడ్డి గారు నూతన ఆత్మ కమిటీ చైర్మన్ గా ఎన్నికయ్యారు ఈ సంధర్బంగా వారిని మాజీ మంత్రి డా చంద్రశేఖర్ వారి ప్రమాణ స్వీకారంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు కాంగ్రెస్ నాయకులు ఖాజా పంతుల్ అశోక్ గౌసోద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై నరేందర్



**వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక జులై 19:** ఆత్మకూర్ మండల పరిధిలోని ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవసరమైన ఏపీకే లింకులను ఓపెన్ చేయవద్దని ఎస్సై నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వాట్సాప్ గ్రూపులో ఏపీకె అని ఉండే ఏ ఫైల్స్ ను ఓపెన్ చేయకూడదని ఒక్క మీరు ఓపెన్ చేస్తే మీ ఫోనులో ఉన్న డేటా మీ అకౌంట్లో ఉన్న డబ్బులు దొంగిలించబడతాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేందర్ ప్రజలకు సూచించారు.

## కుటుంబ సమేతంగా ఆమనగల్లు దేవాలయాన్ని దర్శించుకున్న- ఎమ్మెల్యే బిఎల్ఆర్





**తెలంగాణ పత్రిక,వేములపల్లి జూలై 19:**శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. శనివారం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో పురాతన కాలం నాటి ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారి పూజలో పాల్గొన్నారు.అనంతరం వారి ప్రథమ పుత్రుడు బత్తుల సాయి ప్రసన్న రెడ్డి వివాహ పత్రికను స్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు,లక్ష్మీదేవి గూడెం గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాజీపేటలో ఘనంగా గోరింటాకు సంబరాలు



**రాయికల్ జూలై 19(తెలంగాణ ప్రతిక):**జగిత్యాల జిల్లా రాయికల్ మండల్ రామాజీపేట ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాంప్రదాయక ఆయుర్వేద గోరింటాకు సంబరాలు ఉపాధ్యాయినీలు మరియు విద్యార్థినిలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గజ్జేల నరేందర్ మాట్లాడుతూ ఆరోగ్యానికి గోరింటాకు ఔషధంగా ఉపయోగ పడుతుందని మరియు ఆరోగ్య సమస్యలు నివారించబడుతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం,రమేష్, విజయ్ కుమార, కిరణ్, రమ, జ్యోతి, స్నేహలత, సుమలత, పద్మ, జమున, వానిశ్రీ, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి సిబ్బంది.శేఖర్, నర్సు తదితరులు పాల్గొన్నారు

## దుర్గమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు




**సంగారెడ్డి జూలై 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి మాణిక్యం:**సంగారెడ్డి పట్టణంలోని దుర్గమ్మ జాతర ఘనంగా నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేశారు. పోతురాజులతో కలిసి జగ్గారెడ్డి నృత్యం చేసి ఉత్సపరిచారు. ప్రజలందరూ వర్షం పడినందున 9 గంటల ప్రాంతంలో వేడుకలను నిర్వహించారు. అలాంటప్పుడు జగ్గారెడ్డి పాల్గొని అందరూ ఆశ్చర్యపరిచేలా డాన్స్ నృత్యం చేసి ప్రజలందరినీ ఉత్సవాపరిచారు. అనంతరం రంగం కార్యక్రమాన్ని జరిపించారు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మూడు ఊర్ల మధ్య ఉన్నటువంటి దుర్గమ్మ జాతరలో మూడు ఊర్ల ప్రజలు వచ్చి ఉత్సాహంగా పాల్గొని అమ్మ మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాతకు ఘనంగా స్వాగతం పలికినటువంటి అనంత కిషన్ తుపాజీ. మరియు ఈ కార్యక్రమాన్ని జరిపించారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజలందరూ కలిసి జాతరను ఘనంగా జరిపించడం జరిగినది.

## ఘనంగా శ్రీ వాగ్దేవి పాఠశాలలో బోనాల వేడుకలు

**సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు -పాఠశాల డైరెక్టర్ సోమ గాని శ్రీను భవ్య**






**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 19:** తెలంగాణ ప్రతీక బోనాల వేడుకలను మిర్యాలగూడ పట్టణంలోని సీతారాం పురం లో గల శ్రీ వాగ్దేవి పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల డైరెక్టర్ సోమ గాని శ్రీను భవ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ బోనాలు అని బోనాల పండుగను నిర్వహించడం ద్వారాప్రజలు తమ కుటుంబాలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, మరియు శ్రేయస్సు కలగాలని కోరుకుంటారనీ,పిల్లకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలిగించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు,తల్లిదండ్రులకు బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు డాన్స్ మాస్టర్ వెంకట్ సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులు పోతరాజుల వేషాధారణతో అంగరంగ వైభవంగా కోలాహాలతో పాటశాల ఆవరణం కేరింతలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎడవల్లి నాగరాజు, చీదెళ్ల మాణిక్యం టీచర్లు సుష్మ, కిషోర్, వాణి పద్మ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం అకస్మిక తనిఖీ

**సబ్ కలెక్టర్ - నారాయణ అమిత్**




**తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ జూలై 19:**మిర్యాలగూడ పట్టణ పరిధిలోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శనివారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయము నందు గల రికార్డులను పరిశీలించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ చేయుట కొరకు సంబంధిత శాఖ నుండి ఎన్ఓసి తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.అలాగే రిజిస్ట్రేషన్ కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సిబ్బందిని సూచించారు.

# బీసీ హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యాయత్నం..?

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన..!**
**ఘటనపై స్పందించని మంత్రి, హాస్టల్ అధికారులు.**
**ఏబీవీపీ ఆధ్వర్యంలో అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ హుస్నాబాద్ లో రాస్తారోకో, ధర్నా**
**ఏబీవీపీ జిల్లా కన్వీనర్, సావుల ఆదిత్య**





**హుస్నాబాద్, జులై 19 (తెలంగాణ పత్రిక):**ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో దుస్థితి పై మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించాలని ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య అన్నారు శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు స్థానిక హుస్నాబాద్ బీసీ సంక్షేమ హాస్టల్లో మనోజ్ మరియు ఆనంద్ అనే ఇద్దరు విద్యార్థులు నిన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాటుపడడంతోసదరు విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించడం జరిగిందని. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మరియు హాస్టల్స్ కో కన్వీనర్ పవన్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రభుత్వ బిసి హాస్టల్ విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాటుపడి 24 గంటలు గడుస్తున్నప్పటికీ స్థానిక అధికారులు కానీ స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ గాని స్పందించకపోవడమే కాక నిన్న మధ్యాహ్నం ఈ సంఘటన జరిగినప్పటికీ సాయంత్రం వరకు కూడా వెలుగులోకి రాకుండా కప్పిపుచే ప్రయత్నం చేశారని ఆరోపించారు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఇలాకాలో బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఆత్మహత్య పాటుపడితే కనీసం స్పందించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న అధికారులపై విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకొని విధుల్లో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో మరియు గురుకులాలను సందర్శిస్తూ విద్యార్థులకు ఏమైనా అయితే అధికారులను విధుల్లో నుండి తొలగిస్తామని గొప్పలు చెప్పడం కాదు సొంత నియోజకవర్గంలో విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాటుపడితే స్పందించి భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల నియోజకవర్గ విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి భీమగోని చరణ్, నగర ఉపాధ్యక్షులు రాజు, రాహుల్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, వేణు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ కరెన్సీ పై అంబేద్కర్ పోటోను ముద్రించాలి

**జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి.**





**హుస్నాబాద్,జులై 19 (తెలంగాణ పత్రిక):**భారతదేశ కరెన్సీ పై రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ బొమ్మతో కూడిన నోట్లను విడుదల చేయాలంటూ సామాజిక ఉద్యమకారుడు జేరిపోతుల పరుశు రాం ఉద్యమానికి చేయూతనిచ్చి నాయకులు ప్రోత్సాహాన్ని అందించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. అనంతరం ప్రధానమంత్రి కార్యాలయానికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాన్ని పంపించారు. శనివారం హుస్నాబాద్ అంబేద్కర్ కూడలిలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ భారతదేశంలో ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టి కరెన్సీని ప్రజలందరికీ అందుబాటులో తెచ్చిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని రూపాయి నోట్ల మీద రిజర్వ్ బ్యాంక్ ముద్రించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సాధన సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జేరుపోతుల పరుశురాం, సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ ముక్కెర సంపత్ కుమార్, అడ్వకేట్ చిత్తారి రవీందర్, నాయకులు మద్రి వెంకటస్వామి, కోమటి సత్యనారాయణ, కొడ ముంజ మహేందర్, వెన్న రాజు, గడిపే బాలు, కొలుగూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**చెక్కుల పంపిణీకి ఎలాంటి ఆటంకాలు లేవు.**
**రాష్ట్ర రవాణా మంత్రి, పొన్నం ప్రభాకర్**





**హుస్నాబాద్, జూలై 19 (తెలంగాణ పత్రిక):**హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను శనివారం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ మండల , మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న 25 మందికి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని,హుస్నాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో వెంట వెంటనే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెళ్లి చేసుకున్న వెంటనే ఆధారాలతో సహా సంబంధిత అధికారి వద్ద అప్లై చేసుకోవాలని,అప్లై చేసుకున్న వెంటనే చెక్కులు వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ చెక్కులకు ఆటంకం లేకుండా పేమెంట్ చేస్తున్నామని తెలిపారు.భవిషత్‌లో కూడా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు ఆలస్యం కాకుండా వెంట వెంటనే చెక్కులు పంపిణీ చేస్తాం..ఎక్కడ కూడా పెండింగ్ లో లేవని, చెక్కులు వచ్చిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డిఓ రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో వరద ప్రభావానికి శాశ్వత పరిష్కారం చూపండి.!

**రాత్రి కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన దుకాణాలు, బస్టాండ్ ప్రాంగణం**
**ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిజెపి పట్టణ అధ్యక్షులు, బత్తుల శంకర్ బాబు.**





**హుస్నాబాద్, జులై 19 (తెలంగాణ పత్రిక):**హుస్నాబాద్ లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురవగా పట్టణంలోని ప్రధాన రహదారులు, దుకాణాలు నీట మునిగిన వ్యాపారస్తుల ఇండ్లను, బస్టాండ్ పరిసర ప్రాంతాలను బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రతిసారి కురిసిన వర్షాలకు వరద నీటి ప్రవాహం వల్ల తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని, వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో భారీ వర్షాలకు పట్టణంలోని ప్రధాన రహదారులు, దుకాణాలు నీట మునిగి వ్యాపారస్తులు ప్రతి సారి తీవ్రంగా నష్టపోతున్నారని, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మున్సిపల్ అధికారులు, గత చైర్మన్ దీనికీ శాశ్వత పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు మాజీ మునిసిపల్ చైర్మన్, కమీషనర్ ఫోటోలు దిగి, సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు తప్పా, వరద నీటి ప్రవాహానికి శాశ్వత పరిష్కారం తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విఫలమయ్యారని తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డు నుంచి వరద నీటి ప్రవాహం హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ఉన్న దుకాణాలు, ఇండ్లు, బస్టాండ్, వినాయక నగర్, నాగారం రోడ్ లో గల దుకాణాలు నీటి మునిగి వ్యాపారస్తుల తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ముందు హుస్నాబాద్ పట్టణంలో భారీ వర్షాలు కురిసినప్పుడు పట్టణంలో తిరుగుతూ వరద నీటి ప్రవాహా కట్టడికి పరిష్కారం చూపుతానని తెలిపారు. కానీ సంవత్సరం కాలంలో ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ఇటీవల బస్టాండ్లో రూ. 2 కోట్లలతో పలు పనులను చేసిన కొద్ది రోజులకే నిన్న కురిసిన భారీ వర్షాలకు బస్టాండ్ ప్రాంగణం పూర్తిగా నీట మునిగి, బురదమయ మైందన్నారు. కాంట్రాక్టర్ వరద నీరు బయటికి పోవడానికి ఏలాంటి పనులు చేయకుండా, సిసి నిర్మాణం చేయడం వల్ల నీళ్ళు ఎక్కడికక్కడ ఆగిపోయి, బురుదై ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే పట్టణంలో వరద నీటి ప్రవాహం పోవడానికి చర్యలు తీసుకోవాలని, బస్టాండ్ లో నీళ్ళు పోవడానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బోడిగే వెంకటేష్, బీజేపీ నాయకులు అబ్బిడి లింగారెడ్డి, పచ్చిమట్ల రాంబాబు, న్యాలం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# నవ భారత్ లో ఘనంగా బోనాల వేడుకలు

**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం బోనాల పండుగ.**
**స్మార్ట్ స్టేట్ జనరల్ సెక్రెటరీ, జగ్గు మల్లారెడ్డి**



**హుస్నాబాద్, జూలై 19 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల పండుగను ప్రతి ఒక్క కుటుంబం రాష్ట్రంలో జరుపుకుంటామని,రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా ఈ పండుగను ప్రతి ఆషాడమాసంలో ఎంతో ఆనందోత్సవాల నడుమ జరుపుకుంటామని, తెలంగాణ బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (బిస్మార్ట్ ) స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని నవ భారత్ హై స్కూల్ కరస్పెండెంట్ గంగారవేణి రవి ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో బోనాల వేడుకలను పాఠశాలలోవిద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పోతరాజు విన్యాసాలు, విద్యార్థినిలు అమ్మవార్ల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు బోనాల పండగ వైభవానికి వన్నెతెచ్చే విధంగా ఉందని అదేవిధంగా బోనాల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించడం ఎంతో సంతోషకరమైనటువంటి విషయమని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంట బోనాల పండుగను వైభవంగా జరుపుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాయిత నవీన్ రెడ్డి, రాములు, రాజు మహిళా ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ల సలహాలు సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.**
**సురక్ష హాస్పిటల్ డాక్టర్ ఎల్. ధర్మానాయక్**

**హుస్నాబాద్ జులై 19 (తెలంగాణ పత్రిక):** బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ కాజీపేట వారి సౌజన్యంతో హుస్నాబాద్ కు చెందిన సురక్ష హాస్పిటల్ డాక్టర్ ఎల్ ధర్మా నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది అనంతరం డాక్టర్ ధర్మానాయక్ మాట్లాడుతూ ఇలాంటి క్యాంపుల ద్వారా పేదలకు ఎంతగానో మేలు చేపడుతుందని నిత్యము కూలి పనులకు వెళ్లే ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు కలుగుతుందని అలాగే ఆరోగ్యాన్ని ముందస్తుగా కాపాడుకునే వీలు ఉంటుంది అందుకు డాక్టర్ల ద్వారా సలహాలు తీసుకుని సరైన ఆహార పద్ధతులను



పాటిస్తూ ఆరోగ్యవంత సమాజాన్ని ఈ సమాజానికి అందించడమే లక్ష్యంగా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న (బాలక్క) బాలవికాస సేవా సంస్థ ఇలాంటి అవకాశాలను గ్రామ గ్రామాలలో ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఒక వరము లాగా నిలుస్తున్నందుకు వారికి మాలపల్లె గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తూ సురక్ష హాస్పిటల్ డాక్టర్ ఎల్ ధర్మ వైద్య బృందానికి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అని తెలిపారు ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్ పి జ్యోతి, ఏ. నిర్మల. టి శ్రీమతి, వైద్య బృందం,సతీష్. సౌజన్య. పిన్నం రాజు,నరేష్. సందీప్. దీప. అంజలి హుస్నాబాద్ నియోజకవర్గ స్పోర్ట్స్ కమిటీ ఇన్చార్జ్ వెన్నరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతుగంటి బాలయ్య, కాంగ్రెస్ నాయకులు బొమ్మగాని రాజ్ కుమార్, గాజుల చంద్రయ్య, బత్తుల మల్లయ్య, వెన్న శారద,వెన్న రాధా,బత్తుల వెంకటస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ మిలీనియం పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు**
**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ.**
**న్యూ మిలీనియం విద్యాసంస్థల ముసిపట్ల తిరుపతిరెడ్డి...**

**జమ్మికుంట జూలై 19 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని ఈ పండుగకు చాలా విశిష్టత ఉందని న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో ఆషాడ మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీనవదుర్గ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రత్యేక మట్టి కుండలో వండిన బోనాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని అన్నారు. తెలంగాణ





రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభపరిణామం అని పేర్కొన్నారు.బోనాల ఉత్సవాలు కేవలం పల్లెల్లోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహిస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించి ఆప్యాయతలను చూపిస్తున్నారని అన్నారు. బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని అదే సంప్రదాయాన్ని నేటి తరం కొనసాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకతని తిరుపతి రెడ్డి అన్నారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనాల పాటలపై నృత్యాలు అందరినీ ఆకర్షింపచేశాయి. విద్యార్థులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణం సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరిచాయి. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విశ్వనాథరెడ్డి ఇంచార్జ్ తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# సుద్దులం పాఠశాలలో స్కూల్ బ్యాగ్స్ అందజేత

**కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.....**

**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 19:**బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ నియోజకవర్గం లోని నిరుపేద కుటుంబంలోని ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఒక మంచి సంకల్పంతో సేవాభావంతో విద్యార్థులకు ఉచితంగా కనీస సౌకర్యార్థం వారికి కావలసిన నోట్ బుక్స్ స్కూల్ బ్యాగ్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కోటగిరి మండలంలోని సుద్దులం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులు 13 మందికి ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సుమలత మాట్లాడుతూ.... ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ





నిరుపేద కుటుంబాలను అండగా నిలవడం మనందరికీ గర్వించదగ్గ విషయమని కొనియాడుతూ కోనేరు ట్రస్ట్ బృందానికి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కోటగిరి మండల అధ్యక్షులు ఏముల నవీన్ మాజీ మండల అధ్యక్షుడు గట్టు రమేష్ శివకుమార్ గోపు అనిల్ పోతంగల్ మండలం సీనియర్ నాయకులు మార్కెళి ప్రకాష్ పటేల్ రుద్రూర్ మండల బీజేపీ అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు సుమలత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపి బలంగా ఉంది**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 19 ( తెలంగాణ పత్రిక ):**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్.రాంచందర్ రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే యెండాల లక్ష్మీనారాయణ పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు నేతకాని వెంకటేష్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ గోమాస శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం.బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. పంచాయతీ మెంబర్ నుంచి జిల్లా



పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలి కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీ.. వారి కష్టం ఎప్పుడూ మరచిపోదన్నారు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈసారి బీజేపీని కోరుకుంటున్నారనీ స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అనుకూల వాతావరణం ఉందని సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి, జడ్పిటిసి సీట్ల కైవసం చేసుకోవాలని ధీమా వ్యక్తం చేశారు..ప్రతి గ్రామగ్రామాన ,కాంగ్రెస్ – బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి.కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలను, వారసత్వ రాజకీయాలను ప్రజలకు ఎత్తిచూపాలి.అలాగే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు సురేష్ రెడ్డి నారాయణరెడ్డి రామగుండం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమవారం లావణ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య లో ఘనంగా బోనాల సంబరాలు

**ముందస్తుగా ఘనంగా బోనాలు**
**నిర్వహించిన ఉపాధ్యాయ బృందం**

**వెల్గటూర్ జూలై 19 (తెలంగాణ పత్రిక):**వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆషాడ మాసంలో హైదరాబాదులో ఘనంగా నిర్వహించే మహంకాళి ఉజ్జయిని బోనాల సందర్భంగా ఈ బోనాలను శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులచే అమ్మవారి వేషధారణ చిన్నారులు, పులి వేషధారణలో, పలువురు చూపరులను అకట్టుకున్నాయి. విద్యార్థులను పాఠశాల ప్రాంగణం నుంచి పోచమ్మ గుడి వరకుబోనాల తోటి డప్పు చప్పుడు తో, డీజే చప్పుడుతో విద్యార్థుల తోటి బారి ర్యాలీ నిర్వహించారు, అనంతరం పోచమ్మ గుడి దగ్గర మొక్కులు చెల్లించారు. అనంతరం పోచమ్మ గుడి దగ్గర చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకర్షించాయి, అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులచే రూపుదిద్దుకున్న అమ్మవారి దగ్గర చిన్నారులచే అమ్మవారి గొప్పతనం గురించి విద్యార్థులచే నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సతీష్, స్రవంతి, రాజేష్, వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, శ్రావణి,వనజ, రజిత, కళ్యాణి, సంధ్య, ఆండాళ్, మల్లేశ్వరి, అంజలి, మంజు భార్గవి, అనుష, సాహితీ, సమత, మమత, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస, వనిత విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.









# నిరుపేదలకు దేవుడిచ్చిన వరం సీఎం రిలీఫ్ ఫండ్

**మంత్రివర్యులు వాకిటి శ్రీహరి**



**వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక జులై 19 :** ఆత్మకూర్ మండల పరిధి లోని బాల కిష్టాపురం గ్రామం లో శనివారం అదే గ్రామానికి చెందిన నేనావత్ జ్యోతికి రెండు కిడ్నీలు పాడైపోవడంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జ్యోతి కి సీఎం సహాయ నిధి నుండి 5 లక్షల రూపాయలు మంజూరైన ఎల్ వో సి పత్రాన్ని మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదలకు ఇస్తున్న వరమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆధార్ అనుసంధానం తప్పనిసరి.

**గుండాల, తెలంగాణ పత్రిక:** ఆయా సమస్యలతో బాధపడుతూ వైద్య శిబిరంలో వికలాంగుల ధ్రువీకరణ పత్రం( సదరం) పొందిన దివ్యాంగు లందరూ కేంద్ర ప్రభుత్వం నుండి జారీ చేసిన యు డి ఐ డి కార్డు, సదరం సర్టిఫికెట్ తో ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని దివ్యంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఇమ్మడి నటరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జారీ చేసిన వైకల్య ధ్రువీకరణ పత్రాలలో సరైన ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్ అనుసంధానం లేకపోవడంతో పూర్తి వివరాలతో కూడిన అనుసంధానంను ఆయా మండలాల్లో మీ సేవ, ఆన్లైన్ కేంద్రాల్లో అనుసంధానం చేసుకోవాలని అన్నారు.



# గొల్లపల్లి మోడల్ స్కూల్ లో ఘనంగా తెలంగాణ బోనాలు








**గొల్లపల్లి జూలై 19తెలంగాణ పత్రిక:**తెలంగాణ సంస్కృతిలో భాగమై, తెలంగాణ పండగలలో ఒకటైన బోనాల పండుగను పురస్కరించుకొని, గొల్లపల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా తెలంగాణ బోనాల పండుగ నిర్వహించారు ఇందులో భాగంగా పాఠశాలను రంగులతో ముస్తాబు చేశారు.పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు భక్తిశ్రద్ధలతో బోనాలను వండి ఊరేగింపుగా స్థానిక పోచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి బోనాలను, నైవేద్యాలను, మొక్కులను సమర్పించారు.కోలాటాలు, పోతరాజు వేషాలు,పులి వేషాలు, వారి అద్భుతమైన విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను తమ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, దీని ద్వారా విద్యార్థులకు తెలంగాణ కళలు, సంస్కృతి సామాజిక సంబంధాలు, నాయకత్వ లక్షణాలు, బృంద చర్చలు, మొదల అంశాలపైన ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని, ఇవి విద్యార్థి మూర్తిమత్వం అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు."ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవిశంకర్, భోగ ప్రవీణ్, తిరుపతి, రాజేందర్ మామిడాల ప్రియాంక, వనిత, నాగ ప్రసన్న, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మినీ లేదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం ఎన్నిక



**జమ్మికుంట జూలై 19 (తెలంగాణ పత్రిక):**జమ్మికుంట మినీ లెదర్ పార్క్ చర్మ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీని ఎన్నుకున్న ట్లు తెలిపారు. అధ్యక్షులుగా మొలుగూ రాజు, జన్న కొండయ్య, అధ్యక్షులు గా రామంచ రాజారాం, ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా మారేపల్లి పోశెట్టి,గాదపాక భూమయ్య,సముద్రాల రవి,పులి వీరస్వామి, సంయుక్త కార్యదర్శిగా ఈదునూరి సరోజన, మంద రాధ, మడిపల్లి లక్ష్మి ,ప్రచార కార్యదర్శిగా ఈదునూరి కిషోర్, కోశాధికారిగా చిట్యాల మొగిలి, ముఖ్య సలహాదారులుగా రాచపల్లి మనేష్ ,శనిగరపు సంపత్, మారెపల్లి ఎమ్మెలా కార్యవర్గ సభ్యులుగా మడిపల్లి రాజేంద్రప్రసాద్, సదిరపు రమేష్, ఇల్లందుల రాజేందర్, మారపల్లి శ్యామ్, రామంచ అనిల్, మారపల్లి శారద, కుమ్మరి కలగుల్లి రామయ్య, వడ్లూరి రమేష్,మొలుగురి శ్రీనివాస్,వడ్లూరు సతీష్,మొలుగు మల్లయ్యతో పాటు పాల్గొన్నారు

# మన తెలంగాణ దినపత్రిక బ్యూరో చీఫ్ వనం వెంకటేశ్వర్లు పరామర్శించిన పువ్వాడ

**(తెలంగాణ పత్రిక జులై 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):**ఖమ్మం జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (Tuwj- IJU) అధ్యక్షులు మన తెలంగాణ దినపత్రిక బ్యూరో చీఫ్ వనం వెంకటేశ్వర్లు మాతృమూర్తి వనం లక్ష్మమ్మ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి ఈ రోజు పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కల నెరవేర్చింది ఎమ్మెల్యే జారె





**తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 19 :** అశ్వారావుపేట నియోజకవర్గంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల ఎంతగా కట్టుబడి ఉందో మళ్లీ ఒకసారి చాటిచెప్పింది. ఇందులో భాగంగా ములకలపల్లి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో కాలంగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న అనేక మంది పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ కులాలు ఐక్యమవ్వాలి

**బీసీలకు పాలనాధికారానికి ఐక్యతే మార్గం : మెట్టుకాడి శ్రీనివాస్**
**గుండు ఆంజనేయులకు కార్యదర్శి, దేవేందర్‌కు ఉపాధ్యక్ష బాధ్యతలు**





**షాద్ నగర్, జూలై 19 (తెలంగాణ పత్రిక):** తెలంగాణలో బీసీలకు పాలనాధికారం రావాలంటే అన్ని సబ్బండ కులాలు ఐక్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలో జరిగిన బీసీ మహాసభ రాష్ట్ర విస్తరణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ "బీసీల సామాజిక, రాజకీయ శక్తిని ఒకే వేదికపైకి తేవాలని, ఐక్యతే శక్తిగా మారే దిశగా ముందడుగు వేయాలన్నది సమయ హితత" అని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముఖ్య నియామకాలు ప్రకటించారు:?? గుండు ఆంజనేయులు – రాష్ట్ర కార్యదర్శి దేవేందర్ (జయశంకర్ భూపాలపల్లి) – కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియామక పత్రాలను మెట్టుకాడ శ్రీనివాస్ స్వయంగా అందించారు. ఈ సమావేశాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ విజయవంతంగా నిర్వహించారు. మెట్టుకాడి శ్రీనివాస్ వ్యాఖ్యలు "బీసీల ఓటు బలంగా ఉండాలంటే 'మన ఓటు మనకే' నినాదంతో పని చేయాలి. విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో బీసీలకు ప్రోత్సాహంఅవసరం." మానపాటి ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు.. "బీసీలు రాజకీయంగా ఎదగాలంటే అన్ని కులాలు ఒకే వేదికపైకి రావాలి. విభజన కాదు, ఐక్యతే మార్గం." ఏవీఎం శ్రీధర్ వర్మ (రంగారెడ్డి, సబ్బండ కులాల మధ్య ఐక్యత పెరిగితేనే సమర్థవంతమైన నాయకత్వం ఏర్పడుతుంది. బీసీలలో సంఘటిత శక్తి అవసరం. గుండు ఆంజనేయులు హామీ: రాష్ట్రవ్యాప్తంగా బీసీ మహాసభ కమిటీలను నిర్మించడమే నా లక్ష్యం. బడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేస్తాను." కార్మిక విభాగంలో ఉపాధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేయడం గౌరవంగా భావిస్తున్నాను. బీసీల చైతన్యాన్ని పెంచేందుకు కృషి చేస్తాను." ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందమూరి బ్రహ్మయ్య, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కే. కృష్ణాజీ, చల్లా భరత్, మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, హరిప్రకాశ్ గౌడ్, మంజుల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం మండలంలోని కార్డన్ సెర్చ్....



**మంచిర్యాల జిల్లా: తుడుం జితేందర్, "తెలంగాణ పత్రిక" జూలై 19:** జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ లో రామగుండం సిపి ఆదేశాల మేరకు శనివారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, మాట్లాడుతూ....ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ కాగితాలను వెంట ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ధ్రువపత్రాలు లేని 50 బైకులు, గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. సరైన ధ్రువపత్రాలను చూపించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జన్నారం ఎస్సై జి. అనూష. దండేపల్లి ఎస్ఐ తైసీనుద్దీన్. పోలీసులు పాల్గొన్నారు.

# భూపతికి కేటీఆర్ అభినందనలు

**బీసీ ఉద్యమాల్లో చురుకులో పాల్గొంటున్నావ్**
**మీ కార్యక్రమాలు అన్నీ కూడా చూస్తున్న**
**బ్రదర్ మీకు ఏ కష్టం వచ్చినా నేను ఉన్న అంటూ భరోసా**



**కొత్తగూడెం ఆర్ సి జూలై 19 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు ను జిల్లా వ్యాప్తంగా బీసీల కోసం అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీల కోసం ఎంతో కష్టపడి ఆపదలో ఉన్న 42 శాతం రిజర్వేషన్ దానిమీద కూడా పార్టీ కార్యక్రమాల్లో కూడా చురుకైన వ్యక్తిపార్టీ కోసం ఎంతో కష్టపడుతూ శ్రమిస్తూ వారి కష్టసుఖాలు తెలుసుకొని వారికి అందుబాటులో ఉంటూ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నభూపతి ఇలాంటి కార్యక్రమాలు మీరు ఇంకా ఎన్నో చేయాలి మంచి పేరు ఉన్నది ఇంకా మంచి పేరు సంపాదించుకోవాలని పార్టీ పరంగా కానీ బీసీలకు ఏ ఇబ్బంది వచ్చినా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని మీరు చేసే ప్రతి కార్యక్రమం నేను చూస్తున్నాను పార్టీ కోసం చాలా కష్టపడుతున్నారు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలి ముందు ముందు రాబోయే రోజుల్లో భవిష్యత్తు ఉన్న నాయకుడివి నీకు ఏ కష్టం వచ్చినా మేము అన్ని విధాలుగా ఆదుకుంటామని పార్టీ ఎప్పుడూ మిమ్మల్ని ఏ ఇబ్బంది వచ్చినా కాపాడుకుంటారని అని అన్నారు

# జహిరాబాద్ లో దేశ మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు వినతి పత్రం అందజేత

**శ్రీ సురేశ్ కుమార్ షెట్కార్ జహిరాబాద్ పార్లిమెంట్ సభ్యులు**
**ఎ చంద్రశేఖర్ మాజీ మంత్రి వర్యులు**

**జహీరాబాద్ ప్రతినిధి జులై 19(తెలంగాణ పత్రిక):** జహిరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మరియు వారి బృంధం అంతా కలిసి 19-07-2025 తేదీన యం పి క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు అస్మా మట్లాడుతు శ్రీ రాజీవ్ గాంధీ పాలనలో తీసుకున్న నిర్ణయాలు దేశంలో సాంకేతిక టెలికాం రంగానికి బలమైన పునాదులు. గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రజలు మొబైల్ ఫోన్లను



ఉపయోగిస్తూ ఈరోజు ప్రపంచాన్ని గుప్పెట్లో పెట్టుకున్నారంటే దానికి శ్రీ రాజీవ్ గాంధీ గారి పాలన సంస్కరణల ఫలితమే అన్నారు దేశానికి శ్రీ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం దేశ యువతకు ఆయన ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన ఆదర్శ నాయకుడి విగ్రహం జహిరాబాద్ పరిసరాల్లో లేకపోవడం లోటుగా కనిపించిందని ఆ లోటును తీర్చడానికి శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు ఈ కరిక్రమంలో మమత, వహీదా బేగం, తుల్జమ్మ, చన్ను బీ, అనీస్ బేగం, మారుని బాయి, సీతా బాయి సుమిత్ర, పుణ్యమ్మ, అహ్మదీ బేగం తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంటలో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి**
**మండల విద్యాశాఖాధికారి హేమలత**
**మోదీ కానుకగాటెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ**
**సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్**

**జమ్మికుంట జూలై 19 (తెలంగాణ పత్రిక):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంటలో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కానుక పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి



సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధుల తో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థి నీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్ల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ దామెర సుధాకర్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం మరియు టీచర్స్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, కోరే రవిందర్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, బుచ్చు శివకుమార్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, దొంతరవేన రమేష్ యాదవ్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, పొనగంటి రవి, కురిమిల్ల అశోక్, ఎనమండ్ల రామస్వామి, ఆకుల పోచయ్య, బోనగిరి ప్రణీత్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అమాత్య... ఇందిరమ్మ బిల్లులు ఎక్కడ

**లబ్ధిదారుల సూటి ప్రశ్న**

**నేరేడుచర్ల జులై 19 (తెలంగాణ పత్రిక):** మాది సుపరిపాలన అని, మాది ప్రజాపాలన అని ఆర్భాటంగా ప్రకటించి ఇందిరమ్మ ఇళ్ళను ఎంపిక చేసి, లబ్ధిదారులను గోసపెడుతున్నారు అని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ప్రశ్నించారు. శనివారం నాడు నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు కలవకుంట్ల సైదమ్మ అనే మహిళ ఆవేదనను పరిశీలించి బిల్లు రాక వారు పడుతున్న అరిగోసను చూసి చలించిన ఆయన మాట్లాడుతూ.... బేస్ మెట్టు కట్టగానే లక్ష రూపాయలు ఎకౌంట్లోవేస్తామని, లెంటల్ వరకు రాగానే మరొక లక్ష రూపాయలు వేస్తామని స్లాబ్ తర్వాత మరొక లక్ష వేస్తామని ఆర్భాటంగా ప్రకటించిన గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒకసారి మీరు దిర్శించర్ల సందర్శించి వారి బాధలను గమనించి వారి సమస్య పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా అలవి గాని వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయ లేక తలలు పట్టుకుంటూ ఒక మంత్రిపై మరొక మంత్రి దుర్భా షలాడుకుంటూ చీటికిమాటికి ఢిల్లీ వెళుతూ కాలం వెళ్లబుచ్చు కుంటున్నారే తప్ప పరిపాలన మీద ఇంకా పట్టు సాధించ లేదని, కళ్యాణి లక్ష్మి సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన లక్ష రూపాయలతో పాటు మా ప్రభుత్వ అధి కారం లోకి వస్తే తులం బంగారం పెడతా మన్న స్కీము ఏడ పోయిందని, చదువుకునే ప్రతి విద్యార్థికి ఉచితంగా ఎలక్ట్రికల్ స్కూటీ ఇస్తామన్న పథకం అటకెక్కించారని వివాహితురాలైన ప్రతి మహిళకు నెలకు 2,500 ఇస్తామన్నారని 500 గ్యాస్ పథకం ఒక గ్యాసు మాటలేనని అర్థమయిందని పరిపాలనలో పూర్తిగా విఫలం చెంది చీటికిమాటికి కేసీఆర్ను కేటీఆర్ ను పత్రిగా ముఖంగా విమర్శించడంతోటే సరిపుచ్చుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన ఆరు వాగ్దా



నాలు అమలు చేసి ప్రజల్లోకి రావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో వారితో పాటు ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ నాగుల్ మీరా కల్వకుంట్ల సైదులు, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# కొత్తగూడెం క్లబ్ లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికల సన్నాహక సమావేశం

**నిర్వహించిన,భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**కొత్తగూడెం ఆర్ సి జూలై 19 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా స్థాయిలో ఉన్న ముఖ్య నాయకుల సమావేశం జరిగినది ఈ సందర్భంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం కార్యచరణ రూపొం దించడం జరిగింది. ఈ యొక్క విషయాలను సంస్థగతంగా పార్టీ మండల స్థాయి నాయకులు జిల్లాస్థాయి నాయకులు రాష్ట్ర స్థాయి నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించే విధంగా ప్రతీ కార్యకర్త ముందుండి నడవాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఇంటికి భారతీయ జనతా పార్టీ కరపత్రం వెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగింది. జిల్లా సంస్థాగత ఎన్నికల కన్వీనర్ జీవీకే మనోహర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పార్టీ అని త్వరలో వచ్చే ఎన్నికలు కార్యకర్తల ఎన్నికలను అందరూ కార్యకర్తలు జిల్లా రాష్ట్రస్థాయిలో



ఉన్న అందరూ నాయకులు పార్టీకి ఈ రెండు నెలల సమయాన్ని ఇచ్చి మన అభ్యర్థుల గెలుపునకు అహర్నిశలు కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కొత్త పాత అని తేడా ఉండదని గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తకు పార్టీలో సుముచిత స్థానం ఉంటుందని అన్నారు ప్రపంచ దేశాలలో ఏ పార్టీ ఇవ్వమని ని సంక్షేమ పథకాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇస్తుందని ఆ విషయాలన్నీ క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తల గా ఉన్న మన అందరిదీ అని అన్నారు., ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారతీయ జనతా పార్టీ కొవ్వొత్తిన ఎగిసిపడుతుందని భారతీయ జనతా పార్టీ ప్రజల గుండెల్లో ఉందని, కార్యకర్తలుగా



మనమందరం కష్టపడి ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లి ముఖ్యంగా యువ కులకు మహిళలకు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట నాయకులు జంపన సీత రామరాజు, జల్లారపు శ్రీనివాస్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ముఖ్య నాయకులు క్రియశిలఖ సభ్యులు పాల్గొన్నారు. ఇర్ప రవికుమార్ దొర మాజీ బీఎస్పీ, జిల్లా అధ్యక్షులు బీఎస్పీ. నుండి ఎమ్మెల్యే, అభ్యర్థి గా భద్రాచలం నుండి పోటీ చేసిన ఇర్ప రవికుమార్ దొర బీజేపీ లో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బీజేపీకండువా వేసి పార్టీ లోకి జాయిన్ చేసుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన ఎంపీ రఘురాంరెడ్డిని సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాలతోపాటు కాంగ్రెస్ నాయకులు

**కొత్తగూడెం ఆర్ సి జూలై 19 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి,ని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తో పాటు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం రాత్రి కొత్తగూడెంలోని, పొంగులేటి క్యాంపు కార్యాలయంలోలి జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా పాల్వంచ మండలానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, రఘురాంరెడ్డిని, ఇన్చార్జిగా నియమితులైనందుకు శాలువా బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ నెంబర్ బాదర్ల జోషి కుమార్, సీనియర్ అడ్వకేట్ అయిత గంగాధర్, కాంగ్రెస్ నాయకులు దర్మసోత్ ఉపేందర్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, వాసం మంగయ్య, వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, అనిత, గిరిప్రసాద్, డిష్ నాగేశ్వరరావు, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, గిరిప్రసాద్,ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్ లన్ని పెంచాలి

**ఈ నెల 24న చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సును , జయప్రదం చేయండి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి ములకలపల్లి రవి మాదిగ**



కొత్తగూడెం ఆర్ సి జూలై 19 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల పెన్షన్లు రూ.4000 పెంచాలని ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ ములకలపల్లి రవి మాదిగ డిమాండ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు.అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు.పెన్షన్ లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని అన్నారు.పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ని కొత్తగూడెం క్లబ్ లో వికలాంగుల హక్కుల పోరాటం -చేయూత పింఛన్ హక్కుల పోరాట సమితి-ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరుగు జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారుప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు తరలి వచ్చి జిల్లా సన్నాక సదస్సును విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు దాసరి శ్రీను మాదిగ,వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు దామెర్ల సర్వయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా సమన్వయకర్త కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు దేపంగి రమణయ్య మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు యిసంపల్లి కృష్ణ మాదిగ, నల్లగట్ల వెంకన్న మాదిగ, పాల్గొన్నారు,

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం ఆర్ సి జూలై 19 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.మంత్రి పొంగులేటి,ఎంపీ రఘురామిరెడ్డి తో కలిసి ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న కొత్వాల,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లో ప్రచారం గావించి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కృషిచేసి కాంగ్రెస్ సత్తా చాటాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావులి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి కొత్తగూడెంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, కొత్తగూడెం నియోజకవర్గం లోని 4 మండలాల ముఖ్య కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్వంచ మండల సమావేశంలో కొత్వాల, మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు రైతు సంక్షేమం కోసం ఒకే దఫా 2 లక్షల రుణమాఫీ, పంట పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12,000 రైతు భరోసా, సన్న వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్, ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు, భూభారతి పేరుతో రెవెన్యూ వ్యవస్థలో మార్పులు, వంటి రైతు సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఎంపీటీసీలు, జడ్పిటిసిలు సర్పంచ్ ఎన్నికల్లో గ్రామాల్లో ఎక్కువగా రైతాంగం ఉంటారని కార్యకర్తలు వారికి పథకాలను వివరించి కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి,ఎర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్,అయిత గంగాధర్,ధర్మసోత్ ఉపేందర్, వాసం మంగయ్య,వై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలి

**వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్**



నేరేడుచర్ల జులై 19 ( తెలంగాణ పత్రిక):ఆగస్టు 13న హైదరాబాదులో జరిగేచేయూత పింఛన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యడవెల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు చింత సతీష్ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఆరుగ్యారంటీల పథకాలలో చేయుత పెన్షన్ దారులైన వికలాంగులకు 4000 రూపాయలనుండి 6000 రూపాయల వరకు పెంచుతామని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీతా కార్మికులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలకు పెంచుతామని నేటికీ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న పెంచుతామన్న పెన్షన్లు పెంచకపోవడం దారుణమని ఆయన అన్నారు. ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే చేయూత పింఛన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ హమ్మద్ ఖాన్, సీనియర్ నాయకులు చెక్క లక్ష్మణరావు, వెంకటయ్య, ప్రదీప్ ,గోపి, శివ ,అబ్బాస్ ,వేణు ,సతీష్ ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మంలో ఆంధ్రా భూ బకాసురుడి అరాచకం !



(తెలంగాణ పత్రిక జులై 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):ఏపీలో వెలగబెట్టింది చాలక తెలంగాణలోనూ విచ్చలవిడి అక్రమాలు , ఖమ్మంలో ఎన్నారై భూములపై కన్నేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ల పరంపర,అమ్మపాలెంలో అమ్ముడుపోయిన ఆర్బీఐ నిబంధనలు.. యథేశ్చగా కోర్టు ధిక్కరణ , ఏపీలో గత ప్రభుత్వ పెద్దల తాలూకా మనిషినంటూ బరితెగింపు , ఇప్పుడు ఖమ్మాన్ని తాకిన ఆంధ్రా రియల్ ఎస్టేట్ విష సంస్కృతి , తొలుత రిజిస్ట్రేషన్.. ఆనక 60-40 పర్సెంటేజీతో సెటిల్మెంట్ , ఖమ్మంలో కొత్త తరహా సెటిల్మెంట్లకు బొడ్డు కోసిన "కొత్తా దేవుడండీ"! ,నయీమ్ తరహా నయా దందాతో వణికిపోతున్న ఖమ్మం నడి బొడ్డు , ఆంధ్రా , తెలంగాణ రాష్ట్రాల నడుమ ఉన్న ఖమ్మం జిల్లా రెండు రాష్ట్రాల మిశ్రమ సంస్కృతికి పెట్టింది పేరు.. కమ్యూనిస్టులకు కంచుకోటగా చెప్పుకునే ఖమ్మం గడ్డ రాజకీయ చైతన్యానికి నిజంగా ఓ కొలమానమే.. అలాంటి ఖమ్మం జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగానికి అమితమైన ప్రాధాన్యం ఉంది.. అయితే భూ వ్యాపారం నేలను విడిచి ఆకాశాన్ని తాకిన రోజుల్లోనూ ఇక్కడ నిబంధనల ఉల్లంఘన తలెత్తింది లేదు.. కాగా ఓ ఆంధ్రా నయవంచకుడు ఖమ్మం రియల్ ఎస్టేట్ లో నయీమ్ మాదిరి ఆగడాలకు బరితెగిస్తున్నాడు.. మునుపెన్నడూ లేని చందంగా ఖమ్మంలో నయా విష సంస్కృతికి పురుడు పోశాడు.. ఇక్కడి ఎన్నారై భూములపై కన్నేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని కోట్లల్లో సెటిల్మెంట్ కు తెర లేపాడు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్ సర్కారు కొలువై ఉన్నప్పుడు నాటి ప్రభుత్వ పెద్దల పేర్లను ఎంచక్కా వాడుకున్న ఈ ప్రబుద్ధుడు అటు ఆంధ్రాలో ఇటు హైదరాబాద్ లో రియల్ దందా సాగించాడు. సీఎం పేషీలో ప్రముఖుల పేర్లు వల్లెవేస్తూ రియల్ ఎస్టేట్ పైరవీలు నడిపాడు. ఇప్పుడు దినదినాభివృద్ధి చెందుతున్న ఖమ్మంపై అతగాడి దృష్టి పడింది.. "కోర్టు వివాదంలో ఉన్న భూములైనా.. ఎన్నారైలకు చెందిన భూమి అయినా.. పోరంబోకు భూములైనా.. ఇక మీ భూమిలో ప్రభుత్వ భూమి కలిసి ఉన్నా సరే.. అసలు పూర్తిగా సర్కారు స్థలమే అయినా సరే.. చివరికి అది అసైన్డ్ భూమి అయినా ఫర్వాలేదు.. నేను చెప్పిన పేరిట రిజిస్ట్రేషన్ చేయండి.. అంతే చాలు.. మిగతాది నేనే చూసుకుంటా" అంటూ ఖమ్మంలో విలువైన భూములపై గద్దలా తిరుగుతున్నాడు. ఇలా భూములను అన్యాక్రాంతం చేసే క్రమంలో ఎలాంటి పరిణామాలకైనా తనదే బాధ్యత అంటూ భరోసా ఇస్తున్నాడు. రిజిస్ట్రేషన్ తర్వాత 60-40 పర్సంటేజీతో సెటిల్మెంట్ చేయడాన్ని ఇతను ఆనవాయితీగా మార్చుకున్నాడు. "రెండు రాష్ట్రాల్లో పోలీస్ పవర్ నా చేతిలో ఉంది.. రెవెన్యూలో ఎలాంటి రికార్డు కదలాలన్నా నాకు చిటికెలో పని.. మీరు రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వచ్చి నేను చెప్పిన పేరిట రిజిస్ట్రేషన్ చేస్తే అంతే చాలు.. భూమిపైకి వెళ్లేటప్పుడు ఎవరడ్డు వచ్చినా నేనే చూసుకుంటా.. పరిస్థితి చేయి దాటితే రౌడీలను రంగంలోకి దించుతా.. లోకల్ రౌడీలు సరిపోకపోతే హైదరాబాద్ నుంచి గుండాలను దించుతా.." క్లుప్తంగా ఇది ఆ భూ బకాసురుడి తీరు. భూముల అన్యాక్రాంతం కోసం ఎంతకైనా తెగించి, దేనికైనా బరితెగించడంలో అతను "ప్రవీణు"డు. ఖమ్మంలో నయా నయీమ్ తరహాలో రెచ్చిపోతున్న ఈ భూ బకాసురుడి వీర విహంగానికి రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతోంది. ఇతగాడి పోకడకు నివ్వెరపోవడం వ్యాపారులు , బాధితులవంతవుతోంది .నిబంధనలు హుష్ కాకి.. ఓ ఎన్నారై భూమి రిజిస్ట్రేషన్. భారతదేశాన్ని విడిచి విదేశీ పౌరసత్వం పొందిన ఎన్నారైలు ఇక్కడ ఆస్తులను కొనుగోలు చేసే విషయంలో చట్ట ప్రకారం కొన్ని నిబంధనలున్నాయి. అవేంటంటే.. ఎన్నారైగా ఉన్న వ్యక్తి భారతదేశంలో ఫార్మ్ హౌస్ గానీ, వ్యవసాయ భూమి కానీ, ప్లాంటేషన్ భూమి కానీ కొనుగోలు చేయకూడదు. ఇలా ఒక వేళ కొనుగోలు చేయాలంటే ఆర్బీఐ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. పర్మిషన్ లేకుండా కొనుగోలు చేస్తే భూమి విలువకు మూడు రెట్ల జరిమానాను భారత ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇలా ఎన్నారైలు కొనుగోలు చేసిన భూమిని మరొకరికి విక్రయించడం కూడా చట్ట ప్రకారం నిషిద్ధమే అవుతుంది. అలాంటి భూములను బినామీ పేర్లతో కొనుగోలు చేసే "ప్రావీణ్యం" మన సిద్ధహస్తుడికే చెల్లుతోంది. ఖమ్మం జిల్లా కేంద్రానికి చుట్టూ 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న భూములు ధర పరంగా రెక్కలు తొడుక్కున్నాయి. దీంతో రియల్ భూ బకాసురులు భూముల అన్యాక్రాంతానికి ఎంతకైనా తెగిస్తున్నారు. ఖమ్మం నగరానికి పన్నెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మపాలెంలో ఈ ఆంధ్రా కబ్జాకోరు ఒక ఎన్నారైకి చెందిన ఎనిమిదెకరాల భూమిపై కన్నేశాడు. ఈ భూమి కోర్టు వివాదంలో ఉన్నప్పటికీ ఒక బినామీ పేరిట జీపీఏ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈక్రమంలో ఆర్బీఐ నిబంధనలతో పాటు కోర్టు ధిక్కరణకు కూడా పాల్పడ్డాడు. ఒకవేళ వివాదం చోటుచేసుకుంటే రౌడీయిజాన్ని ప్రదర్శించడం, గుండాగిరీకి దిగడం కోసం మందీ మార్బలాన్ని సిద్ధం చేసుకున్నాడు. అలాగే ఈ భూమికి పక్కనే ఉన్న మరో వివాదాస్పద భూమిలో సైతం రూ.3 కోట్లను బయానా రూపంలో పుచ్చుకోవడం ఇప్పుడు మరింత వివాదాస్పదంగా మారింది. ఇలా వివాదాల్లో ఉన్న భూములను తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ తర్వాత ఆ వివాదాన్ని మరింత పెంచి పెద్ద చేయడాన్ని ఇతగాడు తన నైజంగా మార్చుకున్నాడు. ఈక్రమంలో పోలీసింగ్, రెవెన్యూతో పాటు ఇతర ప్రభుత్వ యంత్రాంగాలను సైతం యథేశ్చగా వాడుకుంటూ, అవసరమైతే రౌడీలను రంగంలోకి దించి ప్రత్యర్థులను,బాధితులను బెంబేలెత్తిస్తున్నాడు. ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ఏమీ ఈ దుస్థితి.రాష్ట్రంలో ఏ జిల్లాకు పట్టని అదృష్టం ఖమ్మం జిల్లాకే పట్టింది. ఎందుకంటే ఇక్కడి నుంచి రాష్ట్ర కేబినెట్ లో ముగ్గురు మంత్రులు కొలువై ఉన్నారు. ఇందులో ఒకరు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కాగా మరొకరు ఎంతో కీలకమైన రెవెన్యూశాఖ మంత్రి కావడం విశేషం. ఇలాంటి ఖమ్మం జిల్లాలో ఆంధ్రా నుంచి వచ్చిన ఒక భూ బకాసురుడు హల్చల్ చేయడమే విడ్డూరం. కమ్యూనిస్టుల ప్రాబల్యం కలిగి అత్యంత చైతన్యం కలిగిన మేధావులున్న ఈ జిల్లాలో ఓ వ్యక్తి ఇక్కడి భూములపై రాబంధులా మారి పెత్తనం చేయడం విస్మయం కలిగిస్తోంది. అలాగే సీఎం పేషీలో ప్రముఖుల పేర్లు చెబుతూ ప్రభుత్వ యంత్రాగాలను సైతం ప్రభావితం చేస్తున్న తీరు విస్తుగొలుపుతోందని తెలంగాణ ప్రజా చైతన్య వేదిక తరపున ఖండించారు .

# న్యూ విజన్ స్కూల్ లో అంగరంగ వైభోగంగా బోనాల పండుగ వేడుకలు



నర్సంపేట జులై 19 తెలంగాణ పత్రిక :వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి సమీపంలో ఉన్న న్యూ విజన్ స్కూల్ లో బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, విద్యార్థులు పోతరాజుల వేషం తో తమ తోటి విద్యార్థులను తమ ఆట, పాటలతో అలరించడం జరిగింది, బోనం నైవేద్యాన్ని అమ్మ వారి ప్రతిమ ఏర్పాటు చేసి అమ్మవారికి శాఖ, బోనం ను స్కూల్ కరస్పాండెంట్ పోరెడ్డి నర్సింహారెడ్డి సమర్పించడం జరిగింది, బోనం అంటే భోజనం అని, ముఖ్యంగా ఈ బోనాల పండుగ తెలంగాణ వ్యాప్తంగా ఆషాఢమాసంలో జరుపుకుంటారని అన్నారు, అదే విధంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎరుకల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న యావత్ ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని తెలంగాణ పల్లెల్లో బోనాల పండుగ జరుపుకుంటారని గుర్తు చేశారు, ఈ బోనాల వేడుకలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మోతే రాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ గా సృజన బాధ్యతలు స్వీకరణ




నార్సింగి జులై 19 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో నూతన సబ్ఇన్స్పెక్టర్గా సృజన శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలం లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.అసాంఘిక కార్యక్రమాలు, జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ అహ్మద్ మొయినుద్దీన్ విఆర్ మెదక్ పోలీసు స్టేషనకు బదిలీపై వెళ్ళారు.

# మల్యాల గొల్లపల్లి సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బందితో సమీక్ష నిర్వహించిన

**జిల్లా ఎస్.ఈ సుదర్శనం**





గొల్లపల్లి జూలై 19తెలంగాణ పత్రిక :సూపరింటెండ్ ఇంజనీర్ బి. సుదర్శనం మల్యాల మండలం లోని శ్లోక కన్వెన్షన్ హాల్ లో గొల్లపల్లి, మల్యాల, కొడిమ్యాల ,పెగడపల్లి మండలాల విద్యుత్ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాల నివారణ మరియు విద్యుత్ భద్రత ప్రమాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఉద్యోగిని ప్రమాదాలు జరగకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు గూర్చి వారిచే సమాధానాలు అడిగి సమీక్షించారు , అందరు సిబ్బందితో ప్రమాద నివారణ పై ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో ఎటువంటి విద్యుత్ ప్రమాదాల జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్లక్షం వహించితే కటిన చర్యలు తప్పవని ఆదేశించారు. విద్యుత్ సిబ్బంది ఫీల్డ్ లో పనిచేసేటప్పుడు సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోకుంటే 3000 రూపాయలు పెనాల్టీ వేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈసందర్భంగా వారి వెంట డి.ఈ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ గంగారాం , జగిత్యాల డి ఈ రాజిరెడ్డి గారు, ఏ.డీ.ఈలు వరుణ్ కుమార్, మహేందర్ , ఏ.ఏ .ఓ లక్ష్మీనారాయణ, నాలుగు మండలాల ఏ.ఈ లు , సబ్ ఇంజనీర్లు , ఓ%డ%ఏం ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడికి మృతి చెందిన చిన్నారి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త.**

**తాజా మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి.**



శివంపేట/ తెలంగాణ పత్రిక 19:శివంపేట మండలం రూప్ల తండాలో జరుపుల ఓబ్య లావణ్య కుమారుడు చిన్నారి నితిన్ వీధి కుక్కల దాడికి మృతిచెందగా ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త అలాగే బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం నగదు 10000. వేల రూపాయల అందజేశారు. అలాగే ఆ చిన్నారి కుటుంబాని పరామర్శించిన తాజా మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, అలాగే వారి సొంత నిధుల నుండి 5000. వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాలోత్ రూప్ల మాలోత్ రాము మాలోత్ వినోద్ మూడవత్ నర్సింగ్ జర్పుల రాజేందర్ మరియు తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త.**



శివంపేట/తెలంగాణ పత్రిక 19:శివంపేట మండలం చండి గ్రామానికి చెందిన సింగంశెట్టి స్రవంతి రెండు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి చికిత్స నిమిత్తం 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చండి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఈ ముత్యం రెడ్డి మరియు బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఇంచార్ల సత్యనారాయణ కుమార్ బొబ్బిలి యాదిరెడ్డి కమ్మరి నర్సింలు పుల్లగుల్ల వెంకటరెడ్డి కమ్మరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మరంపల్లి నూతన ఎంపీడీవో గా వెంకటాచారి



మరంపల్లి : జూలై 19 (తెలంగాణ పత్రిక): మరంపల్లి మండల నూతన ఎంపీడీవో గా వెంకటా చారి శనివారం బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి నుండి బదిలీ పై మరంపల్లి మండల ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు.

# అరుదైన చరిత్ర సృష్టించిన "జమ్మికుంట" మున్సిపాలిటీ

**స్వచ్ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించిన జమ్మికుంట.**
**మున్సిపల్ కమిషనర్ ను,అధికారులను, సిబ్బందిని అభినందించిన సిడిఎంఏ..**



**జమ్మికుంట జూలై 19 (తెలంగాణ పత్రిక):** రాష్ట్రంలో ఉన్న 143 మున్సిపాలిటీల పరిధిలో గతంలో ఇంటిపన్ను వసూళ్లలో రెండు ఆర్థిక సంవత్సరాలు మొదటి సాధించి అరుదైన చరిత్ర సృష్టించిన జమ్మికుంట మున్సిపాలిటీ. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ స్వచ్ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించడం అభినందనీయమని సిడిఏంఏ శ్రీదేవి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, అధికారులను, సిబ్బందిని అభినందించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2023 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలలో 92వ స్థానం, దేశంలో ఉన్న 4416 మున్సిపాలిటీలలో 1216వ స్థానంలో జమ్మికుంట మున్సిపాలిటీ నిల్వగా, 2024 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 143 మున్సిపాలిటీలకు జమ్మికుంట మున్సిపాలిటీ 17వ స్థానం, దేశంలో 4589 మున్సిపాలిటీలకు గాను జమ్మికుంట మున్సిపాలిటీ 217వ స్థానం సాధించడం హర్షణీయమని ఆయన అన్నారు. స్వచ్ సర్వేక్షన్ లో జమ్మికుంట 17వ స్థానంలో నిలిపే విధంగా కష్టపడ్డ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, గత పాలకవర్గ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పలువురు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు



**కోదాడ : జూలై 19** బోనాల పండుగ సంబరాలను ఎస్ ఆర్ ప్రైమ్ విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జోనల్ ఇంచార్జ్ స్నేహలత బోనం ఎత్తుకొని అందరికీ మంచి జరగాలని, అష్ట ఐశ్వర్యాలు కలగాలని, ఆయురా రోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు పండగల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం మన భాద్యత గా చెప్పారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని తెలుసుకోవడంలో ఆసక్తిని చూపించాలన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని విషయాలలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. విద్యార్థులు అమ్మవారి వేషధారణ, పోతురాజు వేషధారణ మొదలగు వేషధారణలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించే మోటివేషన్ క్లాసెస్




**నేరేడుచర్ల జూలై 19 (తెలంగాణ పత్రిక):** నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలోని హై స్కూల్లో చదువుతున్న 9 మరియు 10 వ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోల్ సెట్టింగ్ టాపిక్ పై మోటివేషనల్ క్లాసెస్ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైది రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ మరియు క్లబ్ ట్రెజరర్ సరికొప్పుల నాగేశ్వర రావు విద్యార్థులకి భవిషత్ లో గోల్ ఎలా సాధించాలి,గోల్ సాధించడంలో రకాలు, మార్గాలు గురించి విద్యార్థులకి అవగాహన కల్పించారు అదేవిధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం గురించి కూడా అవగాహన కల్పించారు,విద్యార్థులు ఆసక్తి గా,ఉత్సాహంగా పాల్గొన్నారు.. కార్యక్రమాన్ని ఉద్దేశించి క్లబ్ అధ్యక్షులు సైదిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తరుపున యువ వికాస్ ప్రోగ్రామ్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శ్రీనివాస్ రావు , స్కూల్ అసిస్టెంట్ సిరికొండ అనిల్ ,ఉపాధ్యాయులు రాఘవ రెడ్డి , వెంకటేశ్వర్లు స్కూల్ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

# మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి..

**శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణమాచార్యులు...**



**హుజురాబాద్ జూలై 19 (తెలంగాణ పత్రిక):** జమ్మికుంట శ్రీ వెంకటేశ్వర ఆలయంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో నేడు మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ అవకాశం జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత మహిళలు వినియోగించు కోవాలని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధానచార్యులు డింగరి హరికృష్ణమాచార్యులు తెలిపారు.(గర్భాశయ ముఖద్వారం మరియు రొమ్ము క్యాన్సర్ కు ఉచిత పరీక్షలు చేయబడును) వికాస తరంగిణి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వికాస్ కో ఆర్డినేటర్స్. ముక్క శివకుమార్ బచ్చు వీరలింగం, అంతం రాజిరెడ్డి ,పుల్లూరి ప్రభాకర్ రావ్, వికాస తరంగిణి సభ్యులు పుల్లూరి శ్రీనివాస్,ఎదులాపురం వెంకటేష్,ఎలవేణి సమ్మయ్య మహిళలు కర్ర రజిత,తిరుమల, ఆశా జ్యోతి, పావని,మరియు భవాని పాల్గొన్నారు.

# ఎరువుల టోకెన్ల కోసం సహకార సంఘ కార్యాలయం ఎదుట రైతుల పడిగాపులు , నెల ఐన దొరకని వైనం

**మండలంలో రైతులకు కాకుండా అధికారుల బందువులకు, తెలిసిన వాళ్ళకు, పలుకుబడి ఉన్నా ఛోట, బడా నాయకులకు మొదటగా టోకెన్ల జారి**




**వాంకిడి జూలై 19 (తెలంగాణ పత్రిక):** -వాంకిడి మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో రైతులు టోకెన్ల కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని ,టోకెన్ల జారి విషయం లో అధికారులు తమకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని,నెల అయిన ఇంకా చాలా మంది రైతులకు సకాలం లో టోకెన్లు జారి కావడం లేదని రైతులు వాపోతున్నారు.తమ ఆధార్ కార్డు,పట్ట పాస్ పుస్తకం నకలు జిరాక్స్ కాపీలు కార్యాలయం లో జూన్ లో ఇచ్చిన, జూలై అయి పోవాల్సి వచ్చిన ఇంతవరకు తమకు ఇంకా అధికారులు టోకెన్ లు ఇవ్వ లేదని, మా కంటే వెనక వచ్చిన వారికి టోకెన్లు జారి అయ్యాయి అని, కార్యాలయం లో అధికారులు తమ బందువులకు ,తెలిసిన వాళ్ళకు,పలుకుబడి ఉన్నా మాజీ మండల ప్రజా ప్రతినిధులను చూసి, వరుసలో ఉన్నా, లేకున్నా పిలిచి మరీ వారికి వెంటనే టోకెన్లు జారి చేస్తున్నారని ఇది ఎంత వరకు న్యాయం అని ,రైతులు అధికారులపై అసహనం వ్యక్తం చేశారు.అధికారులకు ఇచ్చిన ఆధార్ కార్డు,పట్ట పాస్ పుస్తకం యొక్క నకలు జిరాక్స్ కాపీలను అధికారులు పడేస్తున్నారని , అడిగితే ఇష్టం వచ్చినట్లు దూషిస్తున్నరని, టోకెన్ కావాలంటే ఇంకోసారి ఆధార్ కార్డు ,పట్ట పాస్ పుస్తకం యొక్క నకలు జిరాక్స్ కాపీలు సమర్పించాలని పది సార్లు కార్యాలయం చుట్టూ తిప్పు తున్నారు.ఇకనైనా అధికారులు అందరిని సమానంగా చూసి ఎరువుల టోకెన్ల ప్రక్రియ వేగవంతం చేసి రైతులందరికీ సకాలం లో ఎరువులను అందేటట్లు చూడాలని అధికారులను రైతులు కోరుతున్నారు.

# గత స్థానిక ఎన్నికల్లో తీర్పునే మళ్లీ పునరావృతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం**
**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి**
**రుద్రగూడెం ఎంపీటీసీ స్థానం మళ్ళీ గెలవాలి**
**ఎంపీటీసీ , జడ్పిటిసి ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం టిఆర్ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి: మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్**

**నల్లబెల్లి జూలై 19 తెలంగాణ పత్రిక:** నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం, నాగరాజుపల్లి, మామిడ్ల వీరయ్యపల్లి, ఒల్లేనర్సయ్యపల్లి టిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ పరిధి ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది..ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ బాద్యులు గందే శ్రీనివాస్ గుప్తా, ఎం. మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నుటెంకి సూరయ్య, గొనె శ్రీదేవి మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అబద్ధపు మాటలు, ప్రతి పక్షాలపై దుష్ప్రచారం చేస్తూ కాలం ఎల్లతీస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన అభివృద్ధి మినహా ప్రస్తుత ఎమ్మెల్యే మాధవ రెడ్డి ఒరగబెట్టింది ఏమి లేదన్నారు.



# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**బహుజన లెఫ్ట్ పార్టీ**
**రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్**

**కామారెడ్డి , జులై 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు.ఈరోజు హైదరాబాద్ నల్లకుంట లోగల రాష్ట్ర కార్యాలయంలో దండి వెంకట్ అధ్యక్షతన జరిగిన పార్టీ రాష్ట్ర కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది బహుజన శ్రామిక కులాల ప్రజలు ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న అర్హులైన నిరుపేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు.బిసి, ఎస్సీ ఎస్టీ మత మైనారిటీలు అగ్రకులపేదలైన బహుజన కార్పొరేషన్ లకు జనాభా దామాషా ప్రకారం నిధులు మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులకు తగిన నిధులు మంజూరు చేయించడంలో రాష్ట్రం ఎన్నికైన 8 మంది పార్లమెంటు సభ్యులు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిన పోయారని చెప్పారు.ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించడం లో బీఆర్ఎస్ పార్టీ వైఫల్యం చెందిందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ధి రాములు ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత, ఎలిమినేటి శ్రీశైలం, సహాయ కార్యదర్శి వడ్ల సాయి కృష్ణ,మరోజు సునీల్,పాండు నాయక్,వెంకటేష్,అరుణ ,ప్రభు లింగం నాగరాజు, గంగాధర్, సమ్మయ్య,చైతన్,,తదితరులు అన్ని జిల్లాలకు చెందిన పార్టీ కన్వీనర్ లు పాల్గొన్నారు.




# ములుగులో 23న వికలాంగుల మహా గర్జన సభను విజయవంతం చెయ్యాలి

**ఎమ్మార్పీఎస్ గుగ్గిళ్ల సురేష్ మాదిగ మండల ఇంచార్జి ఎంపెల్లి శంకర్ మాదిగ**

**మంగపేట,జూలై,19(తెలంగాణ పత్రిక):** మండల కేంద్రంలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముఖ్యధితిగా ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇంచార్జి చేతల రమేష్ మాదిగ ఎమ్మెస్పి కో ఇంచార్జి తడుగుల విజయ్ మాదిగ విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు మంచోజు చంద్రమోగిలి చారి ఎం ఎస్ పి జిల్లా నాయకులు వావిలాల స్వామి మాదిగ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/- లు వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలి. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జిఓ ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తిచేయాలి తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు 6000వేలు పింఛన్ పెంచాలి లేని ఏడల ఆగస్టులో హైదరాబాద్ రాజదానిలో లక్షలాది వికలాంగులతో ప్రజలతో మహా గర్జన సభ జరుగుతుంది ఈ నెల 23న ములుగు లో మంద కృష్ణ మాదిగ అన్నగారు వస్తున్నారు ప్రతి ఒక్క వికలాంగు వితంతువు వృద్దులు అధిక సంఖ్యలో వచ్చి వికలాంగుల మహా గర్జన సభను విజయవంతం చేయాలి అన్నారు ఈ కార్యక్రమం లో ఏం ఎస్పి జిల్లా నాయకులు వావిలాల స్వామి మాదిగ గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఎంపెల్లి శంకర్ మాదిగ వి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యాక్షులు గాందెర్ల నర్సింహారావు గాజుల ఈశ్వరయ్య మండల నాయకులు వెంకన్న బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# నారక్క పేట గ్రామ అభివృద్ధి పనులపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా

**నల్లబెల్లి జులై 19 తెలంగాణ పత్రిక :** నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామ అభివృద్ధి పనులపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా నారక్క పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పాల్గొనిమాట్లాడుతూ నిన్న నారక్క పేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వారి పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసినారని వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని గ్రామ అభివృద్ధిని మేమే చేసినాం కాంగ్రెస్ వారు చేసిన అభివృద్ధి ఏం లేదని మాట్లాడిన మాటలను ఖండిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ బీఫామ్ చేతి గుర్తుతో పై ఎమ్మెల్యే మాధవ రెడ్డి సహకారంతో ఎంపీపీగా గద్దెనెక్కి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి అర్హత సారంగపానికి లేదు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పది సంవత్సరాలు అధికారంలో ఉండి గ్రామ అభివృద్ధిని గాలికి వదిలేసినారు.మీరు అధికారంలో ఉన్నప్పుడు గ్రామంలో మీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమంలో గ్రామంలో ప్రతి కుల సంఘానికి భవన నిర్మాణం కట్టిస్తామని కొబ్బరి కాయలు కొట్టి వదిలేసినాడు,మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సి డి ఎఫ్ నిధులతో పద్మశాలి సంఘానికి భవన నిర్మాణం నిర్మించి బోరు మోటర్ అందించి నారు.మీ నాయకుడుమహిళా సంఘం భవన నిర్మిస్తామని మూడుసార్లు కొబ్బరికాయలు కొట్టి ముగ్గు పోసి మూడుసార్లు ముచ్చటగా వదిలేసినారు.మా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గెలిచిన వెంటనే భవన నిర్మాణం పనుల ప్రారంభించి నిర్మాణం పనులను పూర్తి చేసినాము,మీ నాయకుడు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు నిర్మిస్తామని వారికి ఉన్న ఇండ్లను నిలువ నీడ లేకుండా చేసి డబుల్ బెడ్రూంలో మంజూరు చేయకుండా మోసం చేసినారు.మా నాయకుడు ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణ పనులను ప్రారంభించినారు.ఇంద్రమ్మ నిర్మాణ పనులు గ్రామంలో చకచక జరుగుతున్నాయి మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గ్రామంలో పోచమ్మ గుడి వద్ద బోనాల పండుగ సందర్భంగా మహిళలు పడుతున్న ఇబ్బందులు చూసి గుడి చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం చేయించినారు ,ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి వద్ద బోరు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయించినారు.లాసాని రవి ఇంటి నుండి లింగంపల్లి రాములు భావి వరకు మట్టి రోడ్డు నిర్మాణం చేసినాం హై స్కూల్ ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల సౌకర్యం కొరకు పాఠశాలలో క్రీడా మైదానాన్ని నిర్మించి నాము,ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేసినారు.గ్రామంలోని 60 మహిళా సంఘాల సభ్యులకు సుమారుగా 20 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసినాము,మీ ప్రభుత్వంలో మీ నాయకుడు సివిల్ సప్లై చైర్మన్ గా ఉండి ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు ఇవ్వలేదు,మా నాయకుడు మా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నాం,మీ నాయకుడు గ్రామానికి గ్రామ పంచాయతీ భవనం మంజూరు అయ్యిందని చెప్పి ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని కూల్చివేయుంచినాడు.గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం లేకుండా చేసినారు.ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్ భవన నిర్మాణానికి 14 లక్షల రూపాయలు మంజూరు చేసినారు,రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్నాం,గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఫ్రీ ప్రైమరీ పాఠశాల మంజూరు చేసినారు.గౌడ వృత్తి చేసుకునే కులస్తులకు కాటమయ్య రక్షణ కిట్లు అందించినం.దళిత బంధు బీసీ బందు ఇస్తామని చెప్పి మీరు మోసం చేసినారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఇప్పుడు టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారు కానీ ,ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆనాడే మీకు బుద్ధి చెప్పినారు.మా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో గ్రామంలో మేము చేపట్టిన అభివృద్ధి పనులను నిరూపించడానికి మేము బహిరంగ చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా దమ్ముంటే రండి ఇప్పటికైనా ప్రజలకు మాయమాటలు చెప్పి అబద్ధ ప్రచారాలను మానుకోండి లేకుంటే ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారు స్థానిక ఎన్నికల్లో .ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి ఉపాధ్యక్షులు అడపరాజు ప్రధాన కార్యదర్శి వక్కల యోగేశ్వర్ మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్ మాజీ ఎంపీటీసీ గుండాల రాజ కొమురయ్య మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయ సాబ్ మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ పాక కుమారస్వామి బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు అడిగిచెర్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచాల రాజు చిందం కుమారస్వామి మెరుగు మల్లయ్య వైనాల మొగిలి వైనాల సురేష్ ఇట్ట బోయిన కోటి అడప సాంబమూర్తి మట్టికే గోపాల్ గుండెకారి వినయ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



RNI No. APTEL/2008/23088
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

# పెబ్బేరు పట్టణ కేంద్రంలో 12 వార్డులలో బిఆర్ఎస్ నాయకులు పర్యటన

**12 వార్డులలో ఉన్న సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతి**



**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూలై 19:** పెబ్బేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ గత వారం రోజుల నుండి పెబ్బేరు పట్టణంలో 1 వార్డు నుండి 12 వ వార్డు వరకు పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంలో ప్రతి వార్డులలో సమస్యలు సమస్యలు ఉన్నాయి, పర్యటన సమయంలో ప్రజలు స్వయంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దృష్టికి తీసుకురావడం జరిగింది. పెబ్బేరులో ఉన్న సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం దారా సమస్యల పరిష్కారం చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. పెబ్బేరులో ఉన్న మురికి కాలువలు తీయకపోవడం 1వ వార్డులోని వివేకనంద కాలనీలో డ్రైనేజ్ ఏర్పాటు చేయ్యాలి. వీధీ లైట్లు సరిగ వెలగడం లేదు. ఇండ్ల మధ్యలలో ఉన్న ఖాళీ స్థలంలో కంప చెట్లు తొలగింపు నీళ్ళు సరిగ్గా రావాడం లేదు. వాటర్ ప్లాంట్స్ సరిగ్గ పని చేయుటం లేవు. 4వ వార్డులో గ్రంథాలయం జానంపేట నరేష్ ఇంటి దగ్గర కొత్తగా నళ్ళ కలెక్షన్ ఇచ్చినప్పటి నుండి ఇండ్లలోకి నీళ్ళు సరిగ్గా రావడం లేదు. పబ్లిక్ పాటర్ ట్యాప్ కూడా బంద్ అయినది. విద్యుత్ తీగలు ఇండ్లపై ఉన్నవి. అటువంటి వాటిని తొలగించగలరు. విద్యుత్ స్థంబాలు ఇండ్ల ముందర మరియు కొన్ని రోడ్డుకు మధ్యలో ఉన్నవి. అట్టి వాటిని తొలగించగలరని మనవి. ప్రతి వార్డుల నందు శానిటైజేషన్ సరిగ్గా జరగడం లేదు. ప్రతి వార్డుల నందు మంచి నీటి సమస్య తీవ్రంగా వున్నది. ప్రతి వార్డుల యందు పాగింగ్ సరిగ్గా జరగటం లేదు. పెబ్బేరు రోడ్డు విస్తీర్ణలో భాగంగా పెబ్బేరు నుండి వనపర్తి కి పోవు రోడ్డు అసంపూర్తిగా వున్నది. కావున రోడ్డు పని, డ్రైనేజ్ పని, కరెంట్ పోల్స్ షిఫ్టింగ్ పని త్వరగా పూర్తి చేయగలరని మనవి. ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర గల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ టెండర్ పూర్తి అయినది కాని పనులు మొదలు పెట్టలేదు. పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం గురించి గత ప్రభుత్వం 40,00,000 రూపాయలు టాఫిడెస్ కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటి వరకు కూడా పని చేయడం లేదు. పెబ్బేరు మున్సిపాలిటిలోని కర్నూల్ బైపాస్ నుండి హైద్రాబాద్ బైపాస్ వరకు కోటి రూపాయాలు రోడ్డు విస్తీర్ణకు, సెంట్ర లైటింగ్'కు కల్వర్టులకు, సుంకులమ్మ గుడి దగ్గర కల్వర్టు నిధులు కేటాయించడం జరగింది. కాని ఇప్పటి వరకు ఎందుకు పనులు జరగడం లేదు. పెబ్బేరు మున్సిపాలిటిలోని గత ప్రభుత్వం స్టేడియం నిర్మాణం కోసం పి.జె.పి క్యాంపు ఆవరణలో 10 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. దాని నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలను జిల్లా కలెక్టర్ కి ప్రపోజల్లో పంపించడం జరిగింది. ఇప్పటి దాకా నిధులు ఎందుకు కేటాయించడం లేదు. దయచేసి అట్టి నిధులను త్వరగా తీసుకువచ్చి నిర్మాణం చేయగలరని మనవి. పెబ్బేరు మున్సిపాలిటి నందు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం గత ప్రభుత్వం 2 ఎకరాల 0.20 గుంటల స్థలం కేటాయించడం జరిగింది. దీని నిర్మాణం కోసం 2 కోట్ల నిధులు కూడా గత ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అట్టి పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పెబ్బేరు పట్టణంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు విలేకరి కాలనీ ప్రక్కన 6 ఎకరాల 0.20 గుంటల ఇరిగేషన్ స్థలం ఉన్నది. అట్టి స్థలం నిర్వసితులకు కేటాయించడం జరిగింది. అట్టి లేఅవుట్ను డెవలప్మెంట్ చేసి త్వరగా నిర్వసితులకు కేటాయించవల్సిందిగా మనవి. పెబ్బేరు మున్సిపాలిటిలో పేదవారి కోసం 204 డబుల్ బెడ్ ఇండ్లు కేటాయించడం జరిగింది. ఇందుకు గాను డిప్ ద్వారా (కలెక్టర్ ఆధ్వర్యంలో) నిర్వసితులకు కేటాయించడం జరిగింది. ఇంక మిగిలిన 64 ఇండ్లు రోడ్డు విస్తీర్ణలో పోయిన బాధితులకు లేదా పేదవారికి కేటాయించవల్సిందిగా మనవి. పెబ్బేరు హైద్రాబాద్ బైపాస్ రోడ్డు యందు పార్కు నిర్మాణం కోసం అక్కడ స్థలం కేటాయించడం జరిగింది. అక్కడ పార్కును డెవలప్మెంట్ చేసి అట్టి పార్కులో స్వామి వివేకనంద విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. పెబ్బేరు పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు రాని పేదవారు చాలా మంది ఉన్నారు. ఇంక కొన్ని ఇందిరమ్మ ఇండ్లు కేటాయించవల్సిందిగా మనవి. అర్హులైన పేద ప్రజలందరికి రేషన్ కార్డు కేటాయించాలి, పెబ్బేరు మున్సిపాలిటిలో అమృత్ -2 లో త్రాగు నీటి సమస్య శాశ్వతంగా తీర్చడానికి గత ప్రభుత్వం 11 కోట్ల 80 లక్షల రూపాయాలు కేటాయించడం జరిగింది. త్వరాగా అట్టి పనులు మొదలు పెట్టలని మనవి. పెబ్బేరు మున్సిపాలిటి యందు కరెంట్ లో వోల్టేజ్ సమస్య ఉన్నది. అట్టి దానిని త్వరగా పరిష్కరించగలరని మనవి. 7వ వార్డు తహసీల్దార్ ఆఫీసుకు పోయే దారి చిన్న చినుకలు పడ్డ జూరాల కాల్వను తలపిస్తుంది. అదే దారి గుండ ఇరుకు రోడ్డు ఒకే సైడ్ రెండు ట్రాన్సుర్మమర్లు వున్నవి. దాని వల్ల రహదారి చోదకులకు, ది చక్ర వాహనం పై వెళ్లే వారికీ ప్రమాదకరంగా మారుతుంది. దాన్ని వెంటనే పరిష్కరించగలరు. పెబ్బేరుకు ప్రధాన ఆర్థిక పరమైన సంత స్థలం 30 ఎకరాల. 0.12 గుంటల భూమిని ఇప్పుడు ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే తీసుకోస్తామాన్నారు. ఆ స్థలంను ప్రభుత్వంతో ఒప్పించి మున్సిపాలిటికి తర్వగా ఇప్పించగలరని అన్ని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మూడు రోజుల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 19:**మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లన్నీ గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.మార్చి నెలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ఇప్పటివరకు కొన్ని గ్రౌండ్ కాకపోవడంపై ఆమె పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఎవరైనా ఇల్లు నిర్మించుకునేందుకు ఆసక్తి చూపకపోతే వారి నుండి ఇష్టం లేనట్టుగా రాతపూర్వకంగా తీసుకోవాలని,అలాంటి వారి జాబితాను రూపొందించి పంపించాలని చెప్పారు. రెండు ,మూడు రోజుల్లో మంజూరైన అన్ని ఇండ్లు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా గ్రామ పంచాయతీల వారీగా పంచాయతీ కార్యదర్శులతో వివిధ స్థాయిలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు.గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,ఇన్చార్జి ఎంపిడిఓ సుమలత, కనగల్ తహసిల్దార్ పద్మ, ఉన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా ఐదు రోజుల కార్యాచరణ పాటించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం ఆర్ సి జూలై 19 (తెలంగాణ పత్రిక ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్వచ్ఛ సర్వేక్షణ్ -2025 లో భాగంగా గ్రామాల పరిశుభ్రతను పెంపొందించేందుకు ఐదు రోజుల కార్యాచరణను అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ సర్వేక్షణ్ పై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమం కింద ప్రతి వారం ఐదు రోజుల కార్యాచరణను పాటించాలని సూచించారు. సోమవారం రోజున బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు వంటి ఖాళీ ప్రదేశాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి, వాటి స్థానంలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలను నాటాలని ఆదేశించారు. మంగళవారం తడి చెత్త-పొడి చెత్త వేరు చేయడం వల్ల లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇక నుంచి ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజుల్లోనే పొడి చెత్తను సేకరించాలని తెలిపారు.బుధవారం రోజున ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో పనికిరాని వస్తువులను తొలగించడం, నీటి నిల్వలు లేకుండా చూసేలా చర్యలు తీసుకోవడం, నీటి నిలువుదల చోట్ల ఇంకుడు గుంతలు త్రవ్వే పనులు చేయాలని సూచించారు. గురువారం రోజున డ్రైనేజీల శుభ్రత, దోమల నివారణకు మందుల పిచికారీ, కమ్యూనిటీ మరుగుదొడ్ల శుభ్రత చేపట్టాలని చెప్పారు. శుక్రవారం నాడు ప్రతి ఇంటి ఆవరణంలో మరుగుదొడ్ల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఇండ్లలో మరుగుదొడ్ల వాడకం, తడి-పొడి చెత్త వేరు చేయడం, కంపోస్టు షెడ్ల నిర్వహణ, మురుగు నీటి ప్రవాహం, పారిశుధ్యం వంటి అంశాలను పరిశీలిస్తారు. ఐదు రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం మరింత సులభతరం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.రానున్న బుధవారం లోపు ప్రతి గ్రామపంచాయతీలో మ్యాజిక్ సోక్ పిట్లు పూర్తిగా నిర్మించాలి. అలాగే, పిచ్చి మొక్కల నుండి వచ్చిన వ్యర్థాలతో బయోచార్ తయారు చేసి, దానిని మరుగునీటి శుభ్రత, దోమల నివారణకు ఉపయోగించవచ్చని సూచించారు. ప్రతి గ్రామంలో ఏబీసీడి డ్రైవ్‌ల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వనమోత్సవ లక్ష్యాలను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# SPR పాఠశాల లో అడ్మిషన్ల పేరుతో వసూలు చేసిన 20 లక్షల రూపాయలను విద్యార్థులకు తిరిగి ఇవ్వాలి..



**కామారెడ్డి టౌన్, జూలై 19 (తెలంగాణ పత్రిక):**ఓపెన్ గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసిన తర్వాతనే ఫిజులు వసూలు చేయాలి.జిల్లా విద్యా శాఖ అధికారికి పిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు..BVM, SFI,NSUIఈ సందర్భంగా బీవీఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ కుమార్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ల పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచి 5000 రూపాయలు వసూలు చేసి గవర్నింగ్ బాడీ లేకుండానే ఫీజులు నిర్ణయించిన SPR పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకుండా ఇష్టానుసారంగా యజమాన్యం ఏకపక్షంగా ఫీజులను నిర్ణయించి వేలది రూపాయలను వసూలు చేస్తున్నారన్నారు. యజమాన్యం చెప్పిన షాపులోనే పుస్తకాలను కొనాలని ఒత్తిడి చేస్తూ ఎక్కువ ధరలు పుస్తకాలను అమ్ముతున్నారన్నారు. ఐఐటీ తరగతి పేరుతో అదనంగా 15 వేల నుంచి 20 వేల రూపాయలు వసూలు చేస్తూ దిశా ప్రోగ్రాం తో పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. తల్లితండ్రులారా మీ సమక్షంలో మాత్రమే ఫిజులను నిర్ణయించాలని విద్యా హక్కు చట్టం చెపుతుంది. వెంటనే ఓపెన్ గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేసి ఫీజులను నిర్వహించాలన్నారు. అడ్మిషన్ పేరుతో వదులు చేసిన ఐదు వేల రూపాయలను విద్యార్థులకు తిరిగి ఇవ్వాలి.లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ టీంకు,స్టాలిన్, శ్యామ్ ,మనోజ్,సూఫీయాన్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో వీధి కుక్కల స్వైర విహారం పట్టించుకోని అధికారులు



**సంగారెడ్డి జూలై 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.:**సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ కాలనీలో కుక్కల సైర విహారం చేస్తున్నాయి. శ్రీకృష్ణ దేవాలయం సమీపంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రెండు రోజుల క్రితం ఓ చిన్నారిని కుక్కలు తీవ్రంగా గాయపరిచాయని చిన్నారి పిల్లలను వృద్ధులు బయటికి రావాలంటే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వీధి ఒక వాడా అని చెప్పకుండా సంగారెడ్డి మొత్తంలో కుక్కలు చాలా పెరిగిపోయినవి కాబట్టి వాటిని అరికట్టే ఎందుకు అధికారులు మున్సిపల్ సిబ్బంది త్వరలో చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చిన్నపిల్లలు స్కూలుకు పోవాలంటే వారి వెంబడి అమ్మ గాని నాన్న గాని వెళ్తేనే పిల్లలు స్కూలుకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి వీధి ప్రతి వాడలో ఉన్నటువంటి కుక్కల బెడదను అతి తొందరలో అరికట్టాలని మున్సిపల్ అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు.

# డీఎస్పీ మహేష్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన సీపీ గౌస్ ఆలం





**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జూలై19(తెలంగాణ పత్రిక):** గుండె పోటుతో శుక్రవారం మరణించిన డీఎస్పీ మహేష్ అంత్యక్రియలు శనివారం కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ స్మశానవాటికలో జరిగాయి. ఈ అంత్యక్రియల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొని,డీఎస్పీ మహేష్ పార్థివ దేహంపై పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, డీఎస్పీ మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. డీఎస్పీ మహేష్ సేవలను కొనియాడారు. కమిషనర్‌తో పాటు అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, అడిషనల్ డీసీపీ ఏఆర్ భీం రావుతో పాటు కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది డీఎస్పీ మహేష్ భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్ కుటుంబ సభ్యులు,బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

# బీసీలలో చైతన్యం నింపాలి

**- సిద్దిపేటలో మేధావులు కలిసిన మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు కటకం నర్సింగ్**



**సిద్దిపేట, జూలై 19 (తెలంగాణ పత్రిక):**బీసీలలో చైతన్యం నింపాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకులు కటకం నర్సింగ్ అన్నారు. సిద్దిపేటలో శనివారం రాష్ట్ర నాయకులు కటకం నర్సింగ్ మాట్లాడుతూ గ్రామ పాటలో రెండో విడతలో భాగంగా ఆగస్టు 3న జరిగే గ్రామ జెండా కార్యక్రమానికి నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేటలో అనేకమంది కార్యకర్తలను శ్రేయోభిలాషులను కలుస్తూ బీసీలలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు, లగిశెట్టి సాయి బాబా అడ్వకేట్, సుంచు శ్రీనివాస్ నేత, అంజి రజక, వడ్డేపల్లి దశరథ ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బోనం ఎత్తుకొన్న విద్యార్థినిలు

**పోతురాజు వేషాదరణలతో విద్యార్థులు**
**అభినందించిన బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి**



**నర్సంపేట జులై 19 తెలంగాణ పత్రిక :**బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్-అక్షర స్కూల్ నందు శనివారం (19/7/2025) రోజున బోనాల పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమనికి బాలాజీ విద్యాసంస్థల అధినేత డా:వనజ రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బోనాల జాతర పండగ యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఆషాడ మాసంలో తెలంగాణలో బోనాల జాతరలో ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి జరుపుకోవడం జరుగుతుందన్నారు.అందులో బాగానే నేడు బోనాల పండుగ ఏర్పాటు చెయ్యగా విద్యార్థులు బోనాలు తమ ఇంటి వద్ద తయారు చేసుకుని రావడం,మరికొందరు పోతురాజుల వేషధారణలో రావడం తమని ఆకట్టుకున్నారని అన్నారు. తదుపరి స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత పేరు ప్రసిద్ధిగాంచిన పండుగ బోనాల పండుగ.. ఈ బోనాల పండుగ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో బోనలు తమ ఇంటి వద్ద నుండి తయారు చేసుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పిస్తారు. సకాలంలో వర్షాలు పడి సిరిసంపదలు తమ చేతికి అందాలని.. బోనాల పండుగ జరుపుకుంటారు.ఈ బోనాల జాతర రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటారని విద్యార్థిని విద్యార్థులకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి,ట్రెజరర్ డాక్టర్ వనజ,ఎంఈఓ సారయ్య,బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, అక్షర స్కూల్ ప్రిన్సిపల్ భవాని, సి ఏ ఓ సురేష్,బాలాజీ మహిళా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ రామ్ రాజ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





**కొత్తగూడెం ఆర్ సి జూలై 19 (తెలంగాణ పత్రిక ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్. పాల్వంచ డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ ఆర్. సతీష్ కుమార్,పాల్వంచ సీఐ సతీష్,అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు. సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు.



# ఘనంగా బోనాల వేడుకలు



**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక)జూలై 19:**ఏన్కూర్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ (న్యూ ఎరా గ్రూప్ అనుబంధం) ఆవరణలో శనివారం బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణం బోనాల పండుగ వాతావరణంతో కళకళలాడింది.సాంప్రదాయ సంగీత ధ్వనులు, నృత్య ప్రదర్శనలు, బోనం సమర్పణ దృశ్యాలు, రంగురంగుల రంగవల్లులతో అలంకరించిన పాఠశాల ఆవరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వర్ రావు, కరస్పాండెంట్ వి. వెంకట సాయి, యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ వేషధారణలో మెరిసిపోయారు. ముఖ్యంగా, పోతురాజు వేషధారణలో చిన్నారులు చేసిన అద్భుతమైన నృత్య ప్రదర్శనలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. బోనాల సందర్భంగా జరిగే సాంప్రదాయ నృత్యరీతులను, సాంస్కృతిక ప్రదర్శనలను విద్యార్థులు అద్భుతంగా ఆవిష్కరించారు. రంగురంగుల దుస్తులు, సాంప్రదాయ నృత్య రీతులు, బోనం సమర్పణ దృశ్యాలు వీక్షకులను కట్టిపడేశాయి. తమ ప్రదర్శనల ద్వారా తెలంగాణ సంస్కృతి గొప్పదనాన్ని, బోనాల పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులు చక్కగా చాటి చెప్పారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి జడ్జి కె.భవ్య



**కోదాడ:జూలై 19:**మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య కోరారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం తమకు జరుగుతున్న అన్యాయాలపై చట్టాలను రక్షణగా ఉపయోగించుకొవాలన్నారు,మహిళలు గృహహింస కు గురైతే కోర్టులో కేసు వేసుకోవచ్చన్నారు, గృహహింస కేసులో మహిళలకు షెల్టర్,నష్టపరిహారం, భరణం,స్త్రీ ధనం తిరిగి ఇవ్వడం కోసం చట్టం పని చేస్తుందన్నారు. మొదటి అదనపు జడ్జి ఎండీ.ఉమర్ మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థ బలమైనదని దాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. వివాహాలు, కుటుంబం సంసారాల్లో మూడవ వ్యక్తి ప్రమేయం వలన గొడవలు వస్తాయని,వాటి వలన కోర్టు వరకు రావాల్సి వస్తుందన్నారు. రెండవ అదనపు జడ్జి జకీయా సుల్తానా మాట్లాడుతూ గృహహింస చట్టంలో భాగంగా కుటుంబం నుండి వేరుగా వేరే ప్రాంతంలో నివసించే వారిపై కేసులు పెట్టడం తగదన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు,గట్ల నర్సింహారావు, మంద వెంకటేశ్వర్లు,సామ నవీన్ కుమార్, కె.శరత్ కుమార్, ఆవుల మల్లిఖార్జున్, పారాలీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కాకతీయ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

**కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు**



**జమ్మికుంట జూలై 19 (తెలంగాణ పత్రిక):**జమ్మికుంట పట్టణ కాకతీయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ ఈ టెక్నో స్కూల్ స్కూల్లో బోనం ఎత్తుకొని అందరికీ మంచి జరగాలని, అష్ట ఐశ్వర్యాలు కలగాలని, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు పండగల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని తెలుసుకోవడంలో ఆసక్తిని చూపించాలన్నారుకాకతీయల విద్యాసంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని విషయాలలో అవగాహన కలిగి ఉండాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. విద్యార్థుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు అమ్మవారి వేషధారణ, పోతురాజు వేషధారణ మొదలగు వేషధారణలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,పారిశుద్ధ్య పనులపై నిరంతర పర్యవేక్షణ :జన్నారం భోజనపు



**సురేందర్ జూలై 19 (తెలంగాణ పత్రిక):** జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి, పారిశుద్ధ్య పనులపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని జన్నారం మండల పంచాయతీ అధికారి జలంధర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశామన్నారు. భారీ వర్షాలు పడుతున్న దృష్ట్యా అన్ని గ్రామాలలోని నీటి వనరులను క్లోరినేషన్ చేయించేలా దృష్టి పెట్టామన్నారు. ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

# హమాలి కూలీలకు యూనిఫాం పంపిణీ - శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 19:**మిర్యాలగూడ మండలం అవంతి పురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు మార్కెట్ దాడవయి, హమాలీ అడకూలి లకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి యూనిఫాం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మార్కెట్ కమిటీ రాష్ట్రంలోనే ఉత్తమమైన మార్కెట్ కావున దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు.. అలాగే హమాలీలకు ఎటువంటి సమస్య ఉన్నా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు అధికారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా

# ప్రజలు ఇచ్చిన తీర్పు సరిపోదా

**కేసీఆర్, కేటీఆర్ ల పై హాట్ కామెంట్స్**
**సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో జరిగిన ప్రెస్ మీట్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**సత్తుపల్లి, జులై 19, (తెలంగాణపత్రిక)**
:ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చిన తీర్పు సరిపోదా అంటూ కేసీఆర్, కేటీఆర్ ల పై సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో జరిగిన ప్రెస్ మీట్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 9 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది... ఏ మొహం పెట్టుకొని ఖమ్మం జిల్లా కి వస్తున్నావు అని ప్రశించారు ఖమ్మం జిల్లా అభివృద్ధిని సర్వనాశనం చేసిన మీకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఇచ్చిన తీర్పు సరిపోదా అన్నారు. మీరా హామీల గురించి మాట్లాడేది అన్నారు. మీరిచ్చిన హామీ దళిత ముఖ్యమంత్రి ఎక్కడ, మీరిచ్చిన హామీ దళిత బంధు ఎక్కడ, మీరిచ్చిన హామీ బీసీ బందు ఎక్కడ, మీరిచ్చిన హామీ ఇంటికొక ఉద్యోగం ఎక్కడ, మీరిచ్చిన హామీ దళితులకు మూడు ఎకరాల భూమి ఎక్కడ, మీరిచ్చిన హామీ పూర్తిస్థాయిలో రుణమాఫీ ఎక్కడ.. ఇలా చెప్పుకుంటూ పోతే మీ హామీలు పుస్తకాలు రాయొచ్చు... అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పారు అన్నారు. మహిళల ను అవమానపరుస్తూ, హేళన చేస్తూ మీరు చేసిన కామెంట్స్ ని ఒక మహిళగా ఖండిస్తున్నాను అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నోటికి వచ్చినట్టు తిడుతున్నావ్... మీ దిగజారుడు రాజకీయాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సారి అవమానపరిస్తే మా ఖమ్మం జిల్లా కార్యకర్తలే నిన్ను తరిమి తరిమి కొడతారు అన్నారు. మా జిల్లా మంత్రులపై నువ్వు చేసిన కామెంట్స్ సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు. మా జిల్లా మంత్రుల రాజకీయ అనుభవం అంత లేదు నీ వయసు... వారి అనుభవం ముందు నీ పిల్ల చేష్టలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఈ తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర చేసి ప్రతి పేదవాడి కష్టం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రధాన భూమిక పోషించిన ఉప ముఖ్యమంత్రిలు భట్టి విక్రమార్క పై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఉమ్మడి జిల్లాలో వారు చేసిన అభివృద్ధి తెలుసుకో చూసి నేర్చుకో అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బహిరంగంగా చాలెంజ్ చేసి మీ పార్టీని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లేకుండా చేశారు... వారిపై నువ్వు లేనిపోని బండాలు మాటలు మాట్లాడితే ఈసారి వారు కన్నెర్ర చేస్తే రాష్ట్రంలోనే నీ బీఆర్ఎస్ పార్టీ దిక్కు లేకుండా పోతుంది అన్నారు. మీ బీఆర్ఎస్ పార్టీ పాలన కాలంలో మీరు చేసిన ఫోన్ ట్యాపింగ్ వల్ల ఎందరి ఆడపిల్లల జీవితాలు తారు మారయ్యాయో ప్రజలందరికీ తెలుసు అన్నారు టిఆర్ఎస్ పార్టీ అంటేనే వసూళ్లు దందా పార్టీ, గూండాయిజం పార్టీ, నయవంచన చేసే పార్టీ... మీ పార్టీలో నిలబడే అభ్యర్థులే మీకు కరువయ్యారు అన్నారు ఈ రాష్ట్రంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో మీ బిఆర్ఎస్ పార్టీకి పొట్ట గతంలో లేకుండా చేస్తాం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి, తుమ్మల , పొంగులేటి, ఇతర క్యాబినెట్ మంత్రులు ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా అమలు పరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. మూడు నెలలకు ఒకసారి వచ్చే మీ అయ్య అక్కడ.... ముందు నీ ఇంటి సమస్యను చక్కదిద్దుకోండి.. స్వయంగా మీ అక్క కవిత గారే నా ఫోన్ కూడా ట్యాపింగ్ అయిందని తెలిపారు. రేవంత్ రెడ్డి దెబ్బ ఎలా ఉంటుందో కేసీఆర్ కి, నీకు బాగా తెలుసు... తెలుసుకో.. అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో గ్రామ గ్రామాన పండగ వాతావరణం....కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నావు అన్నారు. రేవంత్ రెడ్డి కష్టపడి కింద స్థాయి నుంచి ఈరోజు ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగారు... నీలాగా విదేశాల్లోంచి ప్రజల సొమ్ముతో ఎదగలేదు అన్నారు. ఆనాడు మీ ఆస్తి ఎంత ఈరోజు మీ ఆస్తి ఎంత... ఈ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది అన్నారు. తండ్రి కొడుకులు ఓ మాయల మరాఠీలు అన్నారు. కేటీఆర్ రాకతో ఖమ్మం జిల్లా అపవిత్రమైనది అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా కేటీఆర్, కెసిఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేస్తూ ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలన లో నిజమైన పేదవాడికి అందిన ఒక్క పథకం గురించి చెప్పగలవా అన్నారు. ప్రజల గురించి దేవుడి ఎరుగు... కనీసం శాసనసభ్యులకు కూడా మీ నాన్న కేసీఆర్ కనపడేవారు కాదు.... ప్రజలిచ్చిన తీర్పు, గుణపాఠం చాల లేదా.... ఇంకా గట్టిగా కావాలా అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ పై కృతజ్ఞత కూడా లేని నువ్వా మాట్లాడేది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలతో తెలంగాణ రాష్ట్రంలో సంబరాలు చేసుకుంటు న్నారన్నారు. మీ అక్క కవిత ని జైల్లో ఎందుకు వేసారో ప్రజలకు తెలుసు అన్నారు. మా జిల్లా మంత్రివర్యులు ఎప్పుడూ ప్రజల్లోనే ఉంటూ, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాతలుగా నిలుస్తున్నారు అన్నారు. వారి అభివృద్ధి ఉమ్మడి జిల్లాలో జరగని ముద్ర... ఖబర్దార్ కేటీఆర్... ఈసారి మా ప్రభుత్వం పై మా ముఖ్యమంత్రి పై మా మంత్రులు పై నిరాధార ఆరోపణలు చేసిన, అవాకులు చవాకులు పేలిన నిన్ను కాంగ్రెస్ కార్యకర్తలు తరిమి తరిమి కొడతారు అన్నారు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

## హామీల అమలు కోసం చిత్త శుద్ధితో పనిచేసేది కాంగ్రెస్

# కమిషన్ల కోసమే ప్రాజెక్టులు కట్టిన కేసీఆర్

**కాళేశ్వరం అవినీతిపరులు త్వరలో తీహార్ జైలుకే..**
**తమ కుటుంబం కోసం ధరణి ద్వారా 30 వేల ఎకరాలను కబ్జాలను చేశారు**
**టిపిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 19:**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై మొదటిసారి జిల్లా కేంద్రానికి విచ్చేసిన గజ్జల కాంతంకి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికినారు, ఎన్టీఆర్ విగ్రహం వద్ద గజ్జల కాంతం ని సాదరంగా ఆహ్వానిస్తూ శాలువా లతో సత్కరించి పార్టీ శ్రేణులతో కలిసి డిసిసి కార్యాలయం వరకు ర్యాలీగా గజ్జల కాంతం చేరుకొని ప్రెస్ మీడియా మిత్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజాభిమానాలు పొందుతూ ప్రజల్లో విశ్వాసం పెంచుకుంటోందని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సిద్ధంగా ఉందని రాష్ట్ర పీసీసీ నూతన ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు.దళితుల వర్గీకరణ చేసి చరిత్ర సృష్టించడమే కాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చేస్తున్న కృషిని యావత్ తెలంగాణ ప్రజానీకం అభినందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని, దశాబ్ద కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేస్తోందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల మాటే లేదని ఆరోపించారు. రైతులకు రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, 500 కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ఇలాంటి ప్రజా ప్రయోజన సంక్షేమ పథకాలపై ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది. కేవలం 18 నెలల పాలనలోనే ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో ప్రజలను దోచుకుంది తప్ప, ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు.ప్రజల కోసం కాకుండా కమిషన్ల కోసమే ప్రాజెక్టులు నిర్మించారని కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ల కోసమే నిర్మించబడింది. అందులో రూ.80 వేల కోట్లు దోచుకున్న వారు త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమని, విద్యుత్ విభాగంలో రూ.50 వేల కోట్ల మేర కుంభకోణాలు జరిగాయని ఆరోపణలు చేశారు. దళితుని సీఎంగా చేస్తానని చెప్పిన కేసీఆర్, మూడెకరాల భూమి పంపిణీ వాగ్దానంతో ఎన్నోసార్లు దళితులను మోసం చేశాడు. యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఏం చేశారని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబం పదేళ్లలో 3 లక్షల కోట్ల అక్రమ సంపద కూడగడితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 60 వేల ఉద్యోగాలను అందించిందన్నారు. హైదరాబాదులోనే 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని తమ సన్నిహితుల పేర్లతో దోచుకున్నారని ఆరోపించారు.భూములను దోచుకోవడానికే కేసీఆర్ ధరణి తీసుకొచ్చారని చెప్పారు. త్వరలో కేసీఆర్ కుటుంబం తీహార్ జైలుకే వెళ్లడం ఖామని విమర్శించారు.పెద్ద మొత్తంలో రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, పింఛన్లు,




విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని చెప్పారు. ఇవి రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రకటించిన హామీలే అని గుర్తు చేశారు, వాటిని సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని ప్రశంసించారు.కేసీఆర్ కుటుంబం తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేసిందని, కానీ రాహుల్ గాంధీ కుటుంబం దేశ ప్రజల కోసం తమ ఆస్తులను ప్రజలకు అంకితం చేశారని అలాంటి కుటుంబం పై ఆరోపణలు చేసే అర్హత హక్కు కేసీఆర్ కుటుంబానికి లేదని పేర్కొన్నారు, పిసిసి ప్రధాన కార్యదర్శిగా తన నియామకానికి సహకరించిన కేంద్ర నాయకత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. “వారికి నేను రుణపడి ఉంటాను,” అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆకార భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్, లింగంపల్లి బాబు సముద్రాల అజయ్, బాలబద్రి శంకర్, బొబ్బిలి విక్టర్, అస్తపురం రమేష్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ



**ఎమ్మెల్సీ శంకర్ నాయక్**
**సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి - అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 19:**రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ అన్నారు.శనివారం ఆయన నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో నల్గొండ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని, అలాంటిది తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులను ఇస్తున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రేషన్ కార్డులు రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని చెప్పారు.కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు .సన్న బియ్యం దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు రాని వారందరూ రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇది నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిపారు.కాగా నల్గొండ నియోజకవర్గంలో శనివారం వరకు 10,001 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది. అంతేకాక 12733 మందిని రేషన్ కార్డులలో నమోదు చేయడం జరిగింది. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం కింద 204 మందికి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వనమహోత్సవం కింద ఎమ్మెల్సీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆర్డీవో, సిబ్బందితో సహా ఆర్ డి ఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# వ్యవసాయం లో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించాలి

**నానో ఉత్పత్తులతో నష్టం తక్కువ- ఫలితం ఎక్కువ**
**మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు**



పరకాల నియోజకవర్గం జులై 19 తెలంగాణ పత్రిక :గీసుగొండ మండలం లోని ఏలుకుర్తి రైతువేదికలో ఏరువాక సాగుబడి రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని మాట్లాడుతూ వానాకాలంలో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తీసుకోవాలి. వ్యవసాయంలో రసాయన ఎరువుల పురుగుమందుల వినియోగాన్ని క్రమక్రమంగా తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సిఫార్సును మించి వాడిన రసాయనిక ఎరువులు భూమిని, నీటిని కలుషితం చేస్తున్నాయని తద్వారా అట్టి రసాయనాలు ఆహార చక్రం లోకి ప్రవేశించి వివిధ రకాల క్యాన్సర్లకు కారణమవుతున్నాయని అన్నారు. కాబట్టి రైతులు ఎరువులను భూసార పరీక్షల ఆధారంగా అవసరమైన మోతాదులో వాడాలి అన్నారు.రైతులు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు కూడా దాన్ని ఏ పంటపై ఎంత మోతాదులో వాడాలో తెలుసుకున్న తర్వాతనే వినియోగించాలని విచక్షణ రహితంగా వాడితే పర్యావరణం దెబ్బతింటుందన్నారు. నిరంతరం ఎరువుల సరఫరా కొనసాగుతుంది కాబట్టి ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ నెలకు సరిపడా బ్యాగులు మాత్రమే కొనుగోలు చేయాలని కోరడం జరిగింది. ఇఫ్కో సంస్థ మేనేజర్ విశాల్ మాట్లాడుతూ నానో ఉత్పత్తులు అయిన ద్రవరూప యూరియా డిఏపి లను ఏ విధంగా వినియోగించాలో దాని వల్ల ప్రయోజనాలు ఏమిటో రైతులకు తెలియజేయడం జరిగింది. వీటిని ప్రేయర్ ద్వారా గాని డ్రోన్ ద్వారా గాని పిచికారీ చేసుకోవచ్చునని వీటితోపాటు ఇతర పురుగు మందులను కూడా కంపెనీ సూచించిన విధంగా కలిపి పంటల పై వాడుకోవచ్చునని తెలిపారు. అనంతరం రైతు అనిల్ వ్యవసాయ క్షేత్రంలో పత్తి పంటపై డ్రోన్ ద్వారా ద్రవరూప ఎరువులను పిచికారి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇఫ్కో ప్రతినిధి శ్రీ విశాల్, క్లస్టర్ ఏ ఈ ఓ స్మిత, కార్యదర్శి నరేష్, వ్యవసాయ కళాశాల రావెప్ విద్యార్థులు గ్రామ రైతులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి-పి. హరి ప్రసాద్ బాబు,

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి

**బీసీ సంక్షేమశాఖ సంచాలకులు జి.ఆశన్న**
**ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వసతి గృహాల్లో ఆహార పదార్థాలు సూచి శుభ్రత పై శిక్షణ**








సికింద్రాబాద్/కంటోన్మెంట్ జులై 19తెలంగాణ పత్రిక : విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే సుచి శుభ్రతతో గల నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని బీసీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి.ఆశన్న అన్నారు. శనివారం నాంపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలోని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సూచనల మేరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ వసతి గృహాల వంట మనుషులకు ఆహార పదార్థాల వండించే అంశం,సూచి,శుభ్రత పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు లో ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలతో పాఠశాలలు,వసతి గృహల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థికి కూడా సుచి శుభ్రతతో నాణ్యమైన ఆహార పదార్థాలలో అందించే బాధ్యత ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులపై ఉన్నదని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు నాణ్యత ప్రమాణాలతో ఉండాలని వంటలు చేసే సమయంలో వంట మనుషులు పలు జాగ్రత్తలు వహించాలని, వంటగదిని, వంట పాత్రలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. త్రాగునీటి ట్యాంకులను తరచుగా శుభ్రం చేయాలని ముఖ్యంగా నీటితోనే అన్ని ఉత్పన్నమవుతుంటాయని సూచించారు.కాంట్రాక్టర్లు అందించి పరిశీలించాలని, కల్తీని, గడువు తేదీలను గుర్తించాలని సూచించారు. అలాగే వసతి గృహాల్లో సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా తనిఖీలు చేస్తూ ఉండాలని అన్నారు. వస్తే గృహాల్లో వంటలు, ఆహార పదార్థాలు వండించే వంట మనుషులు వ్యక్తిగత పరిశుభ్రతతో ఉండాలని రెసిడెన్షియల్ పాఠశాలలో వసతి గృహాలకు వచ్చే కూరగాయలు పండ్లు గుడ్లు ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.తుదుపరి వంట మనుషులకు కిచెన్ లో వంట మనుషులకు ఫుడ్ సేఫ్టీ ఇండియా అధికారులు,సిబ్బందితో వంటలు చేపట్టే విధానం, వంట గదిలో శుభ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలపైపూర్తిస్థాయి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి ప్రవీణ్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి,ఇలియాస్ అహ్మద్, టి విజయ్ కుమార్ రిటైర్డ్ డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్, ఖలీల్, ధర్మేందర్ పాల ఫస్ట్ అండ్ ఫుడ్ కంట్రోలర్,వసతి సంక్షేమ అధికారులు, ప్రధానోపాధ్యాయులు,వంట మనుషులు పాల్గొన్నారు..

# జర్నలిస్టులు... ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి

**జర్నలిజం వృత్తి కాదు... సామాజిక బాధ్యత.!**
**- సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి**
**- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి**




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 19 (తెలంగాణ పత్రిక):ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియాలో పని చేసే జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి లాంటి వారని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమవతి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి ఆడిటోరియంలో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా జర్నలిస్టులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. సోమవారం శిక్షణ తరగతుల ముగింపులో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అర్హులకు అందరికీ అందేలా కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా మీడియా పక్షాన తమ వంతు సహకారం అందించాలని కోరారు. అదే విధంగా జర్నలిజం వృత్తి కాదు... అది ఒక సామాజిక బాధ్యత అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక యుగంలో జర్నలిజం చరిత్రాత్మకమైన మార్పు లు వస్తున్నాయని పేర్కొన్నారు. నైతిక నియమావళి, మీడియా చట్టాలు అనే అంశంపై ప్రసంగించారు. వాస్తవాలు ప్రజా ప్రయోజనం జరిగితే తప్ప బాబా సాహెబ్ అంబేద్కర్ తో పాటు రాజ్యాంగ సభ్యులు ఆశించారో... అదే భావనతో జర్నలిస్టులు పని చేయాలన్నారు. వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుంది తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు. ప్రముఖ సంపాదకులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిజం గతం వర్తమానం భవిష్యత్తు మీడియా ధోరణులు , యాధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ ఉడుముల సుధాకర్ మాట్లాడుతూ ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు ఎలా వైరల్ అవుతాయో వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అమలు తీరును వివరించారు. అందరికి ఉపాధి నీ కల్పించాల నేదే ఈ పథకం ఉద్దేశం అన్నారు. ఇప్పుడు ఈ పథకం అమలుకు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వర్క్ లు కేటాయిస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు సర్టిఫికెట్ లను ప్రధానం చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ సెక్రటరీ ఎన్ వెంకటేశ్వరరావు, టియు డబ్ల్యూజేజిల్లా అధ్యక్షులు కే.రంగాచారి, తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువలు శుభ్రం లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం

**కార్యదర్శులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.**
**- పారిశుద్యం పై దృష్టి సారించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి.**
**- జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి.**



దుబ్బాక, జూలై19(తెలంగాణ పత్రిక):గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను నిషేధిస్తూ పారిశుద్ధ్యం పై దృష్టి సారించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు కృషి చేయాలని సిద్దిపేట జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి అన్నారు. శనివారం రాయపోల్ మండలం అనాజీపూర్, రాయపోల్ గ్రామ పంచాయతీలు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠధామం, ప్రధాన రహదారి వెంట ఉన్న మురుగు కాలువలు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వణను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల లో పారిశుధ్య పనులు ఎక్కడ జరగడంలేదని రోడ్డుకు, ఇరువైపులా ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలు, చెత్తాచెదారం పేరుకు పోయాయన్నారు. మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమలు ఈగలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉంది. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించడం జరిగింది. రాయపోల్ లో వైన్స్ షాప్, హోటల్స్ దగ్గర ఉన్న ప్లాస్టిక్ తొలగించాలని, ఒకవేళ షాప్ వాళ్ళు ప్లాస్టిక్ గ్లాసులు వినియోగిస్తే పెనాలిటీ వేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రాయపోల్ మండల పరిషత్ కార్యాలయం నుంచి పంచాయతీ కార్యదర్శులకు టెలి కాన్ఫరెన్స్ తీసుకున్నారు. వనమహోత్సవంలో భాగంగా గ్రామాలలో విరివిగా మొక్కలు నాటి పెంచాలన్నారు. పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించే పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఎంపీఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలీఫ్, పంచాయతీ కార్యదర్శులు పూర్ణచందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ ను సందర్శించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు

**విద్యార్థుల ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు భూశంకర చారి.**



హుస్నాబాద్, జూలై 19 (తెలంగాణ పత్రిక):నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో ) నేషనల్ చైర్మన్ ఐలేని శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట భూశంకరాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన హుస్నాబాద్ జూలై 18 శుక్రవారం రోజున బిసి సంక్షేమ వసతి గృహానికి చెందిన 9 తరగతికి చదువుతున్న మనోజ్, ఆనంద్, అనే విద్యార్థులు ఆత్మహత్యాయత్నంపై సంక్షేమ వసతి గృహాన్ని మరియు విద్యార్థులు చదువుతున్న జడ్పీహెచ్ఎస్ పాఠశాల, సందర్శించి ప్రిన్సిపాల్ కలసి సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగింది మరియు విద్యార్థులకి,ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోగ నిలకడగానే ఉందని విద్యార్థి తెలియజేశారు, వసతి గృహానికి చెందిన హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో ఫోను చేయగా కరీంనగర్ హాస్పిటల్ లో విద్యార్థులతో ఉన్నానని చెప్పారు వారి ఆరోగ్యం నిలకడగా ఉందని జరిగిన విషయాన్ని అడుగగా విద్యార్థులు వసతి గృహంలోని తోటి పిల్లల తినుబండారాలు తెచ్చుకొని పెట్టే లో పెట్టుకొని తాళం వేయగా మనోజ్, ఆనంద్, అనే విద్యార్థులు పగులగొట్టి దొంగలించి తిను బండారాలు తిన్నాదంతో తోటి విద్యార్థులతో గొడవ జరగగా హాస్టల్ వార్డెన్, జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ దగ్గరికి తీసుకువెళ్లి మందలించాడు, అవమానంగా తీసుకున్న విద్యార్థులు మధ్యాహ్నం సమీపం లోని తోటలోకి వెళ్లి అక్కడ ఉన్న క్రిమిసంహారక మందు కొంచెం తాగి పడిపోయారు ఈ ఘటనలో అప్రమత్తమైన వార్డెన్ మామిడి తోటకు వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని హాస్టల్ వార్డెన్ తెలిపారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రమేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు, పోలోజు రవి, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి తగరం లక్ష్మణ్, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడిపే సంపత్, చిగురు మామిడి మండల అధ్యక్షుడు రాజు, అక్కన్నపేట కన్వీనర్ చొప్పరి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకతీతంగా జరిపే ముస్లింల పండుగ కౌడిపీరీల పండుగ

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం ఆర్ సి జూలై 19 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కుల మతాలకతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవులు జరుపుకునే ముస్లింల పండుగ,కౌడిపీరీల, పండుగ అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. మొహర్రం పండుగ అనంతరం వారి సోదరులు అయిన,కౌడిపీరీలు (ఇమామ్ కాసిం, మౌలాలి, నాలే హైదర్) పండుగను 10 రోజులు నిర్వహిస్తారు. శుక్రవారం రాత్రి చివరి రోజున,కౌడిపీరీలను, పాత పాల్వంచ లోని వీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో, కొత్వాల, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించే పండుగ,కౌడిపీరీలు, పండుగ అని,కొత్వాల,అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కౌడిపీరీల నిర్వాహకులు బాబుమీయా అజ్మత్ అలీ, యాకుబ్ అలీ, గుమ్మ అలీ, జాకీర్, హాఫీజ్, రహమత్ అలీ, యాసిన్ పాషా, మౌలాలి, పిల్లల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మర్లపేట గ్రామంలో ఆయిల్ పామ్ మొదటి గెలల కోత కొనుగోలు

**పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై,19): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మర్లపేట గ్రామంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మొదటి గెలల కోత అలాగే కొనుగోలు కార్య క్రమంలో చొప్పదండి శాసనసభ సభ్యు లు మేడిపల్లి సత్యం,పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రైతులతో మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గ చూపాలని చెప్పి నేను కూడా ఆయిల్ ఫామ్ పంట ను సాగు చేస్తాను అని చెప్పడం జరిగింది,ఆయిల్ ఫామ్ పంట కొనుగోలు ఒప్పంద పత్రాలని రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల నాయకులు , ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి శేఖర్, జిల్లా ఉద్యాన అధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తాసిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయ శీల, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఉద్యాన శాఖ అధికారులు లోకేష్, గోవర్ధన్, ఏఈఓ రజిత, పంచాయతీ సెక్రెటరీ, ప్రియునిక్ కంపెనీ జనరల్ మేనేజర్ మల్లేశ్వరరావు, జోనల్ మేనేజర్ రోహిత్, జిల్లా మేనేజర్ ప్రేమ్ సాయి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చాలు.. కాలనీలో కష్టాలు మొదలు

రాజేంద్రనగర్ ప్రతినిధి, జూలై 19,తెలంగాణ పత్రిక: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం చౌదర్ గూడ ఇందిరమ్మ కాలనీలో చినుకు పడితే చాలు కాలు తీసి



కాలు వేసే పరిస్థితి లేకుండా పోయింది. దీనికి కారణం అధికారుల అవినీతి నాయకుల నిర్లక్ష్యం. 111జిఓ లో పర్మిషన్లు లేనప్పటికీ అక్రమ నిర్మాణ దారులు అధికారులకు నాయకులకు చేతులు తడపడంతో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. నిబంధనలకు విరుద్ధంగా అతి భారీ ఎత్తున షెడ్లు నిర్మించడంతో ఈ విపత్తు కు కారణంగా చెప్పుకోవచ్చు. చౌదరిగుడా ఇందిరమ్మ కాలనీ ప్రధాన దారి ముందు ఏర్పాటుచేసిన అతి భారీ షెడ్ల వలన అటుకురిసిన వర్షం నీళ్ళు మొత్తం కూడా నేరుగా ఇందిరమ్మ కాలనీకి వరదగా రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ షెడ్ లో నుండి వచ్చే వరద నీరుని ఇందిరమ్మ కాలనీకి మళ్ళించడం వలన కాలనీవాసులు తీవ్రంగా అధికారుల పైన మండిపడుతున్నారు. వెంటనే సమస్యకు పరిష్కారం తెలిపి తమ కాలనీవాసులను వరదల నుండి కాపాడాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# వేగవంతంగా ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ - ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక, నల్లగొండ జులై 19:నవంబర్ నాటికి నకిరేకల్ నూతన ఏరియా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేసి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా



త్రిపాఠి వైద్యాధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు .శనివారం ఆమె నల్గొండ జిల్లా,నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు .కాంట్రాక్టర్, వైద్యాధికారి శోభారాణి తో మాట్లాడుతూ త్వరితగతిన ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ,నవంబర్ లోగా నిర్మాణం పూర్తయితే నవంబర్ నుండి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రస్తుత ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, అనస్తీసియా డాక్టర్, జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి**



**ఇబ్రహీంపట్నం జులై 19 (తెలంగాణ పత్రిక):**–శాంతి భద్రతల పరిరక్షణ కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి అన్నారు.శనివారంవిజిబుల్ పెట్రోలింగ్ లో భాగంగా ఇబ్రహీంపట్నం బస్టాండ్ ను సందర్శించారు.ఈ సందర్భంగా డీసీపీ విద్యార్థులతో మాట్లాడుతూ వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.చెడు స్నేహాలకు,సోషల్ మీడియాకు దూరంగా ఉండి చదువు పట్ల శ్రద్ధ చూపాలన్నారు.ఆకతాయిల వేధింపులకు గురైతే 100కు గాని షీటీం కు గాని ఫిర్యాదు చేయాలన్నారు.దృఢ సంకల్పంతో ఉన్నత చదువులు చదవాలని,మనోధైర్యాన్ని కోల్పోయి ఆత్మహత్య అలాంటి తప్పులు చేయొద్దని బాలికలకు సూచించారు.బాలికలు తమ ఫోటోలను వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టడం వల్ల సమస్యలు ఎదురవుతాయన్నారు.సోషల్ మీడియా ప్రభావం తదితర అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం అడిషనల్ డీసీపీ బీవీ సత్యనారాయణ,ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు,సర్కిల్ ఇన్స్పెక్టర్ లు మహేందర్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి,వేణుగోపాల్, కృష్ణంరాజు,నందీశ్వర్ రెడ్డి,మధు,సబ్ ఇన్స్పెక్టర్లు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ పాఠశాలలో బోనాల ఉత్సవాలు..



**వీణవంక ప్రతినిధి,జులై 19( తెలంగాణ పత్రిక):**వీణవంక మండలం వల్బపూర్ గ్రామం లో ప్రాథమికోన్నత పాఠశాల లో శనివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ బోనాల ఉత్సవాలలో పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి సెంటర్ పిల్లలు పోతరాజు ఎల్లమ్మ పాత్రలో నృత్యం చేసుకుంటూ చాలా ఆనందంగా బోనాల పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు అలాగే అంగన్వాడి సెంటర్ 1 సెంటర్ 2 పిల్లలు అంగన్వాడి టీచర్లు ఆయాలు విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొని మాట్లాడుతూ.. వచ్చేవిద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో ఇదే సమయంలో 50 మంది పిల్లలతో కళకళలాడుతూ బోనాల పండుగ జరుపుకోవాలని ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజన్న, మరియు ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, అరుణ దేవి, జ్యోతి, అంగన్వాడి టీచర్లు వాణిశ్రీ, శ్యామల, ఆయాలు విజయ, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి రేణుకఎల్లమ్మ ఆలయంలోచోరీ



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,19 (తెలంగాణ పత్రిక):**మండల కేంద్రమైనవెల్దుర్తి రేణుక ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు .గురువారం ఉదయం రోజుమాధురిగానే అని పురోహితులు దతేశ్వర్ ఆలయంలో పూజలు చేసి తాళం చేశారు. శుక్రవారం ఉదయం ఆలయానికి పూజలు చేసేందుకు రాగా ఆలయ గర్భగుడి తాళం పగులగొట్టి ఉండడంతో గౌడ సంఘం సభ్యులకు సమాచారం అందించారు అక్కడికి చేరుకున్న ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.చోరి ప్రదేశానికి చేరుకున్న పోలీసులు చోరీజరిగిన తీరునుపరిశీలించారు. ఆలయ తాళాలు పగలగొట్టి దొంగలు ఆలయంలో గలకొంత నగదును దోచుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు.

# మల్లాపూర్ లో భారతీయ జనతా పార్టీ పాదయాత్ర

**రైతులు కదలిరండి గోపిడి శ్రీనివాస్ రెడ్డి**



**మల్లాపూర్ జూలై 19 (తెలంగాణ పత్రిక)** మల్లాపూర్ మండలంలో ఈ నెల 20 తేదీన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇందూరు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అర్వింద్ నాయకత్వంలో మల్లాపూర్ గ్రామం శ్రీ కనక సోమేశ్వర స్వామి కొండ నుంచి నిజాం షుగర్ ఫ్యాక్టరీ, ముత్యంపేట వరకు పాదయాత్ర ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ శ్రీ పల్లె గంగారెడ్డి పాల్గొంటారు.అని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలని రిలే నిరాహార దీక్ష:



**జన్నారం జూలై 19 భోజనపు సురేందర్ (తెలంగాణ పత్రిక):** కవ్వాల్ అభయారణ్యంలో భారీ వాహనాల రాకపోకలకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని బిజెపి జన్నారం మండల అధ్యక్షులు మధుసూదన్ రావు డిమాండ్ చేశారు. భారీ వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జన్నారంలో సామాజికవేత్త భూమాచారి చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు భూమాచారిని కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి కార్యాలయంలో చొక్కారావు జయంతి వేడుకలు

**చొక్కారావు చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు**
**దీర్ఘకాలిక రాజకీయ మార్గదర్శి చొక్కా రావు**
**జిల్లా రాజకీయాలలో చొక్కా రావు పేరు చిరస్మరణీయం. - రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 19:**మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి దివంగత శ్రీ జువ్వడి చొక్కా రావు 102 వ,జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్ ,జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై చొక్కా రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చొక్కా రావు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు పోరాడి తెలంగాణ బోర్డు సాధించడానికి ముఖ్యపాత్ర పోషించినారని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారని నీతి నిజాయితీకి మారుపేరు చొక్కారావు అని, అత్యంత కీలకమైన పదవులలో ఉండి కూడా సాధారణ వ్యక్తి లాగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసేవారని, చొక్కారావు అడుగుజాడల్లో కాంగ్రెస్ కార్యకర్తలు నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.చొక్కా రావు విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. మాజీ మంత్రి చొక్కారావు జయంతి సందర్భంగా నగరంలోని వన్ టౌన్ కూడలి వద్ద గల చొక్కా రావు విగ్రహం వద్ద అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ తదితరులతో కలిసి చొక్కా రావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారితో ఉన్న స్మృతులను గుర్తుకు చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో చొక్కారావు చిరస్మరణీయం.జిల్లా పరిషత్ చైర్మన్ గా రాజకీయాల్లో ఆదర్శంగా తీసుకోవాల్సిన నేత.నీతికి నిజాయితీకి మారుపేరు గా చొక్కరావు జిల్లా రాజకీయాల్లో చిరస్థాయి గా నిలిచిన వ్యక్తి.చొక్కా రావు గారు 1957 ప్రాంతంలో రవాణా శాఖ మంత్రి గా పనిచేసినారు, నేను వారి శిష్యుడిగా రాజకీయాల్లో ఇప్పుడు రవాణా శాఖ మంత్రి గా వ్యవహరిస్తు న్నాను ఎల్ఎండి లో ఉన్న రవాణా శాఖ కార్యాలయంలో అక్కడ ఉన్న ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ కి వారి పేరు పెట్టుకోవడం జరిగింది. రాజకీయాల్లో ఒక నితిబద్ధత కలిగిన చొక్కారావు ..వారి దగ్గర రాజకీయం నేర్చుకోవడం గర్వంగా భావిస్తున్నాం ఈనాటి యువత చొక్కా రావు లాంటి రాజకీయ నాయకుల చరిత్ర తెలుసుకొని ప్రజా సమస్యల పై ఏవిధంగా లీనమై నాయకులుగా ఎదగాలో వారి జీవిత చరిత్ర చూస్తే అర్థం అవుతుంది రాజకీయాలు ఆర్భాటానికి పరిమితమైన పరిస్థితి ఉంది..త్వరగా ఉన్నత పదవులకు వెళ్లాలని రాజకీయాలు జరుగుతున్నాయి.కానీ దీర్ఘకాలిక రాజకీయాలు చేయాలంటే చొక్కా రావు ని చూసి నేర్చుకోవాలి నేటి యువత కు వారి ఆశీర్వాదం వారి ఆలోచన విధానం ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కర్ర సత్య ప్రసన్నా రెడ్డి, మహమ్మద్ తాజుద్దీన్, పులి ఆంజనేయులు గౌడ్ శ్రావణ్ నాయక్ బోనాల శ్రీనివాస్, అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.




# నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యం

**- ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా అధికారులు కృషి చేయాలి**
**- 2025 లో ఒకరికి ఉరి శిక్ష,10 మందికి జీవిత ఖైదుతో పాటు వివిధ కేసుల్లో మొత్తం 75 మందికి శిక్షలు విధింపు**
**- నిందితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు, సి.డి.ఓలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేత**
**జిల్లా ఎస్పి- శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**






**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 19:**కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా యస్పి అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లకి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కేసుల్లో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు. కోర్టు అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు ఆడిగి పని చేయలని అన్నారు. కేసు తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చూచించారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు.ఈ సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తం గా ఒక్కరికీ ఉరిశిక్ష పడగా 10 మందికి జీవిత ఖైదు వివిధ కేసులలో మొత్తం 75 మందికి శిక్షలు విధించడం అభినందనీయం అని అన్నారు.ఈ సందర్భంగా నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ప్రాసిక్యూటర్ లకు , కోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా యస్పి అభినందించి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,డి.సి.ఆర్బి డీఎస్పీ రవి,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీవాణి, అఖిల, జవహర్ లాల్, రంజిత్ కుమార్,డిసిఆర్బి సిఐ శ్రీను నాయక్, యస్.ఐ వెంకట్ రెడ్డి,కోర్టు డ్యూటీ లైజెనింగ్ ఆఫీసర్ నరేందర్,కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 19 తెలంగాణ పత్రిక:** మహిళా వారోత్సవాలను రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం షాపూర్ గ్రామంలో ఎస్వీఆర్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సమాఖ్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు పావలా వడ్డీ కింద 340 కోట్లు రూపాయలు మంజూరు చేయగా అందులో శంషాబాద్ మండలానికి 90 లక్షల రూపాయల చెక్కులను మండల అభివృద్ధి అధికారులతో కలిసి మహిళా సంఘాలకు అందజేశమన్నారు.మహిళలు ఆర్థికంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను అందించి వారి వ్యాపారాలు, స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని మహిళలు మరింతగా అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ జోజప్ప,డీపీఎం జయశ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ ఉల్లాస్, ఎంపీడీవో మున్ని,స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ , మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి , కో-ఆపరేటివ్ చైర్మన్ లు శ్రావణ్ కుమార్ గౌడ్, దవణాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనె గౌని శ్రీకాంత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, కోటేశ్వర్ గౌడ్, గుడాల కృష్ణయ్య గౌడ్, కొడావత్ రవీందర్ నాయక్,సతీష్ యాదవ్, రమేష్ యాదవ్, ఉదయ్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలి,

# స్వచ్ఛ రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**




**హుజురాబాద్ జూలై 19 (తెలంగాణ పత్రిక):**గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు.సిపిఎం పార్టీ జమ్మికుంట, ఇల్లంతకుంట, హుజురాబాద్, ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగినది.ఈ యొక్క సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, దేశంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, రైతు,కార్మిక, వ్యవసాయ కూలీలు మరియు పేద మధ్యతరగతి ప్రజలపై పన్నుల భారం మోపుతూ పరోక్ష దోపిడిని కొనసాగిస్తుందని, కొద్ది మంది పెట్టుబడిదారుల కోసం వారి ఆస్తులు పోగుపడేందుకు తన విధానాలు కొనసాగిస్తుందని, ఒకపక్క దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి, ఉపాధి,ఉద్యోగ అవకాశాలు తగ్గాయని, దేశంలో బిజెపి ఎలుబడిలో కొత్తగా పరిశ్రమలు సృష్టించక పోగా, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ కారు చౌకగా గుత్తా పెట్టుబడుదారులకు బడా పారిశ్రామిక వ్యక్తులకు దోచిపెడుతుందని పక్క దేశాలతో యుద్ధం పేరుతో ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తూ ప్రశ్నించే వ్యక్తులను సంఘాలను అణిచివేస్తుందని, ఆరోపించారు. మతఎరమైన విద్వేషాలను రెచ్చగొడుతూ, దేశంలో వివిధ రాష్ట్రాలలో జాతుల మధ్య తెగల మధ్య విద్వేషాలు సృష్టించి తన రాజకీయ ఉనికిని కాపాడుకుంటుందని, మతం వ్యక్తిగత విశ్వాసం అయినప్పటికీ, దానిని రాజకీయాలకు పులిమి బిజెపి లబ్ధి పొందుతుందని, ఒకపక్క దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతుంటే, మతమౌఢ్యం సృష్టించి స్వార్థ రాజకీయాలకు పాల్పడుతుందని, గతంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతాంగ పోరాటంతో దిగివచ్చిన మోడీ ప్రభుత్వం, మళ్లీ ఇప్పుడు స్వాతంత్రానికి పూర్వం కొన్ని సాధించుకున్న కార్మిక చట్టాలు కొన్ని, స్వాతంత్రం వచ్చాక కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొస్తూ, పని గంటలు పెంచుతూ ఉద్యోగ భద్రత లేకుండా చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా వారి లాభార్జన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని, కొన్నింటిని మాత్రమే అమలు చేసి, ఇంకా మహిళలకి 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, పూర్తిస్థాయిలో రుణమాఫీ, 4000 రూపాయల పెన్షన్, నిరుద్యోగ భృతి లాంటి హామీలను అమలు చేయకపోతే ప్రజా వ్యతిరేకతను మూటకటుకుంటుందని, అలాగే పైకి చూడ కేంద్ర ప్రభుత్వంతో విభేదిస్తున్నట్టు ప్రచారం చేస్తూ, మోడీ ప్రభుత్వ విధానాలను వంత పాడినట్టు రాష్ట్రంలో కూడా అమలు చేస్తుందని తెలిపారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ తాను సొంతంగా బలమున్న స్థానాలలో పోటీ చేస్తుందని తెలిపారు. అలాగే ప్రజా సమస్యలపై నిరంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు పోరాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, కొప్పుల శంకర్ ఇల్లంతకుంట మండల కార్యదర్శి చెలుపురి రాములు, సైదాపూర్ మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్, మండల నాయకులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, శ్రీకాంత్, కన్నం సదానందం, కొత్తూరు మల్లయ్య, మల్లేష్, అశోక్, రాచపల్లి ఐలయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల సంబరాలు






**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూలై 19 తెలంగాణ పత్రిక :**ఖమ్మం: మామిల్లగూడెం బ్రాంచ్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో బోనాల పండుగను విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ బోనాల వేడుకను ఉపాధ్యాయులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.జానపద నృత్యాలు, పటాకులు, హారతులు, మంగళ వాయిద్యాలతో స్కూల్ ప్రాంగణం సాంస్కృతిక వాతావరణాన్ని తలపించింది. చిన్నారులు పట్టు వస్త్రాలు ధరించి అమ్మవారికి బోనాలు సమర్పించడం మరింతగా ఆకట్టుకున్నది.ప్రిన్సిపల్ మాట్లాడుతూ, “ఈ రకమైన సాంప్రదాయ కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సంస్కృతి, భక్తి భావన పెరుగుతుంది” అని పేర్కొన్నారు.ఈ బోనాల ఉత్సవాన్ని విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య ,ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి ,హై స్కూల్ డీన్ ఉమా ,ప్రైమరీ ఇన్చార్జ్ మధుహారిక, పిపిటి ఇంచార్జ్ గీత , ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# నానో యూరియా, నానో డిఏపిలను కొన్ని రకాల పురుగుమందులతో కలిపి పిచికారి చేయవచ్చును

### మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి



**కూసుమంచి, జులై 19 ( న్యూస్ తెలంగాణ పత్రిక ) :**కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో యడవల్లి రామిరెడ్డి అనే రైతు వరి వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఏఈవో సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో రైతు తీసుకోవాల్సిన జాగ్రత్తలు





**నర్సంపేట జులై 19 తెలంగాణ పత్రిక :**ప్రస్తుత వాతారణ పరిస్థితులలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు శనివారం రోజు దుగ్గొండి మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఏరువాక సాగుబడి ., సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాధవి, ఆధ్వర్యంలో నిర్వహించరు. ఇందులో డాక్టర్. నాగభూషణం, కోఆర్డినేటర్ డట్, వరంగల్ సైంటిస్ట్ . పి. సారంగం, కన్సల్టెంట్,జాతీయ ఆహార భద్రతా న్యూట్రిషనల్ మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా. విజయనాయక్ వ్యవసాయ విస్తరణ అధికారి రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు వరి, ప్రత్తి, మిరప మొక్క జొన్న పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.వరి వరి సాగు చేసే రైతులు పచ్చి రొట్ట పైరుగా సాగుచేసిన పెసర, జీలుగ మొదలగు పచ్చి రొట్ట పైర్లను పూత దశలో ఎస్ ఎస్ పి వేసుకొని నేలలో కలియ దున్నాలి. కలుపు యాజమాన్యం : నాటు వేసిన 3-5 రోజుల లోపు ప్రేటిలా క్లోర్ 600 మి. లి. లేదా సాఫ్ట్ 600 ఎమ్మెల్ ,లేదా , లాండ్ ఎక్స్, పవర్ 4కేజి , ఎరోస్ 4కేజి ,ఇసుకలో కలుపుకొని వేసుకోవాలి. వరి నాటు వేసే వారం రోజుల ముందు నారు మడిలో కార్బో ఫ్యురాన్ 3 జి గుళికలను ఒక గుంట నారు మడికి 400 గ్రా. ల చొప్పున వేసినచో వరి నారు పెట్టిన తర్వాత గొట్టం రోగం కాండం తొలిచే పురుగు రాకుండా అరికట్టవచ్చని తెల్పినారు. ప్రత్తి భాస్వరం ఎరువులైన ఒక బస్తా డిఎపి లేదా ఏదైనా ఒక కాంప్లెక్స్ ఎకరాకు విత్తిన 20 రోజుల లోపు పదనులో వేసుకోవాలి. ఆ తర్వాత కాంప్లెక్స్ ఎరువులను పై పాటుగా వేయకూడదు.20,40,60,80 రోజులకి 4దఫాలుగా యూరియా 25-30 కిలోలు ం పోటాష్ 10 -15 కిలోలు కలిపి వేసుకోవాలి.ప్రత్తిలో కలుపు నివారణకు క్విజలోఫాఫ్ ఇథైల్ (టర్గా సూపర్) 400 మి.లీ ం పైరితియెబాక్ సోడియం(హిట్ వీడ్) 250 మి.లీ లేదా ప్రొప క్విజఫాఫ్(ఎజిల్)ం పైరితియెబాక్ సోడియం(హిట్ వీడ్) 250 మి.లీ కలిపి ఒక ఎకరా విస్తీర్ణములో పిచికారి చేయాలి.ప్రత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు, ప్రత్తి లో రసం పీల్చే పురుగుల కోసం నీలి, పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున వాడాలి.పచ్చదోమ, పెను,పై ముడత మొదలగు రసం పీల్చే పురుగు నివారణ కోసం కాండానికి పూత పూసే పద్దతిని చేపట్టాలి.ఈ పద్దతిలో మోనోక్రొటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో మొదట 30 రోజుల వ్యవధిలో ఒకసారి తర్వాత 45 రోజులలో చేపట్టాలి.తిరిగి 60 రోజుల వ్యవధిలో ఫ్లోనికమిడ్, నీరు 1:20 నిష్పత్తిలో కలిపి కాండానికి పూత పూసే పద్దతిని చేపట్టాలి.ఈ పద్ధతి వలన ఖర్చు తగ్గును మేలు చేసే మిత్ర పురుగులు రక్షించబడి పంటను పురుగుల బారినుండి రక్షించగలవు.మొక్కజొన్న :పోస్ట్ ఎమేర్జెన్స్ గా మొక్కజొన్న లో కలుపు నివారణకు టేంబోట్రియోన్ ద్రావకం ( లాడిస్ ) 115 మీ.లి. ం అట్రజిన్ 400 గ్రా.లు లేదా హాలో సల్ఫ్యూ రాన్ ( సెంప్రా) 36 గ్రా. ం అట్రజిన్ 400 గ్రా.లు లేదా టోప్రమిజోన్ ( టింజర్) 36 మి.లి. ంఅట్రజిన్ 400 గ్రా.లు లేదా మీసో ట్రయోన్ ( కలారీస్ ఎక్స్ ట్రా) 1400 మి.లి ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలి.ఘన రూపంలో సాంప్రదాయంగా లభించు రసాయనిక ఎరువులగు డి ఏ పి యూరియా మొక్కల వినియోగ సామర్థ్యం చాలా తక్కువగా 20 నుండి 40% మాత్రమే ఉన్నందున, వీటికి బదులుగా ద్రవ రూపంలో లభించు నానో డి ఏ పి నానో యూరియాప్లస్ వివిధ పంటలపై పిచికారి ద్వారా వాడినచో మొక్కల వినియోగ సామర్థ్యం ఆకుల ద్వారా చాలా ఎక్కువగా ఉండగలదు.కావున రైతు సోదర సోదరీమణులకు విజ్ఞప్తి దుక్కి లో వేసుకునే సాంప్రదాయ రసాయనిక ఎరువులగు డి ఏ పి లేదా కాంప్లెక్స్ ఎరువులు లేదా ఎస్ ఎస్ పి, యూరియా, ఎంఓపి మొదలగు దుక్కిలో సిఫారసు చేసిన మేరకు వేసుకోవాలి.తరువాత పై పాటుగా వాడే సాంప్రదాయ ఎరువులకు బదులుగా ద్రవ రూపంలో లభించు నానో యూరియాప్లస్ నానో డిఏపి పంట పెరుగుదల దశలో అంటే పంట మొలకెత్తిన 30 -35 రోజులకు లేదా నాటిన 20 25 రోజులకు ఎకరాకు అర లీటర్ చొప్పున ఎకరాకు సరిపడా నీటిలో కలుపు కొని పంట ఆకులపై పిచికారి చేయాలి.రెండవ పిచికారి మొదటి పిచికారి చేసిన 15 నుండి 20 రోజుల తర్వాత తిరిగి రెండవసారి కూడా పిచికారి చేసుకోవచ్చును. దీనివలన సాంప్రదాయ ఎరువుల అవసరాన్ని 50% వరకు తగ్గించుకొనవచ్చును. ఇట్టి ద్రవ రూపంలో లభించు నానో యూరియాప్లస్ నానో డీఏపీ పంట బెట్ట పరిస్థితులు పంట జాలుబట్టిన సమయంలో కూడా పంటపై పిచికారి చేసినచో ఇట్టి ఎరువులను ఆకుల రంధ్రాల ద్వారా తీసుకొని పంట దిగుబడిని పెంచుటకు దోహదపడును.కావున మార్కెట్లో లభించు నానో యూరియా ప్లస్ నానో డి ఏ పి ఎరువులను వివిధ పంటలలో, పండ్ల తోటలలో, కూరగాయ పంటలలో పైపాటుగా పిచికారి చేసుకోవచ్చును. మండల వ్యవసాయ అధికారి మాధవి

# పోతురాజు వేషధారణల తో అలరించిన విద్యార్థులు అంగరంగ వైభోగంగా బోనాల పండుగ వేడుకలు





**నర్సంపేట జులై 19 తెలంగాణ పత్రిక :**వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి సమీపంలో ఉన్న న్యూ విజన్ స్కూల్ లో బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, విద్యార్థులు పోతరాజుల వేషం తో తమ తోటి విద్యార్థులను తమ ఆట, పాటలతో అలరించడం జరిగింది, బోనం నైవేద్యాన్ని అమ్మ వారి ప్రతిమ ఏర్పాటు చేసి అమ్మవారికి శాఖ, బోనం ను స్కూల్ కరస్పాండెంట్ పోరెడ్డి నర్సింహారెడ్డి సమర్పించడం జరిగింది, బోనం అంటే భోజనం అని, ముఖ్యంగా ఈ బోనాల పండుగ తెలంగాణ వ్యాప్తంగా ఆషాఢమాసంలో జరుపుకుంటారని అన్నారు, అదే విధంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎరుకల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో ఉన్న యావత్ ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని తెలంగాణ పల్లెల్లో బోనాల పండుగ జరుపుకుంటారని గుర్తు చేశారు, ఈ బోనాల వేడుకలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మోతే రాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు 2000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేత..

### రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య..





**వీణవంక ప్రతినిధి, జులై 19( తెలంగాణ పత్రిక).** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పుల్యాల మల్లమ్మ అనారోగ్యం తో మరణించగా,విషయం తెలిసిన వెంటనే రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహు టిన వెళ్లి,ఆమె మృతిపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరా మర్శించి,తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కుమారుడు రమేష్ కు 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇదే గ్రామంలో అంబాల ఎల్లమ్మ అనా రోగ్యం తో మరణించగా నివాళులు అర్పించి మృతురాలి కుమారులైన మొండయ్య, రాయమల్లు,సమ్మయ్య,రాజయ్య లకు 2000 రూపాయలను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట మాజీ రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్య,మాజీ ఎంపీటీసీ లక్ష్మి- భూమయ్య,మాజీ వార్డ్ మెంబర్లు మధునయ్య,చింతల రాజయ్య, విజయ- రాజు, నాయకులు పోతుల సురేష్, బొంగోని ఎల్లయ్య,ఉయ్యాల రాజు, కట్కోజుల సంపత్, ఎల్బాక సతీష్, అంబాల రవీందర్, కుమార్ పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# ఎంపీ నిధులతో బోర్ లు ఏర్పాటు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 19)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్,చొరవతో బోయినిపల్లి మండల కేంద్రంతో పాట మల్లాపూర్ గ్రామాలలో ప్రజల నీటి సమస్యను తొలగించడానికి బోర్లు మంజూరు చేయడం జరిగినది.దీనికి బోయినిపల్లి ,మల్లాపూర్ గ్రామ ప్రజలు, బండి సంజయ్ కుమార్, కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహాచారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ,క్యాతం తిరుపతిరెడ్డి, రాజూరి కిరణ్,కిరణ్ బూత్ అధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి ,మెరుపుల గంగాధర్ గౌడ్, రామానుజం, బ్రహ్మ ప్రసాద్, కళ్యాణం అనిల్, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడిపై హత్యాయత్నం - ముగ్గురు అరెస్ట్

### షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ వెల్లడి
### నిందితులు రిమాండ్‌కు తరలింపు
### బ్లేడ్‌తో గొంతుకోసిన ఘటన కలకలం



షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మి నారాయణ

**షాద్‌నగర్, జూలై 19 (తెలంగాణ పత్రిక):**రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చిలకమర్రి రవీందర్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు షాద్‌నగర్ ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ తెలిపారు.నిందితులు అదే గ్రామానికి చెందిన బాల్ రెడ్డి, అతని కుమారులు హరికృష్ణ రెడ్డి, శివకృష్ణారెడ్డి అలియాస్ కోటిలుగా గుర్తించారు. గ్రామంలో ఇటీవలే రవీందర్ రెడ్డితో ఘర్షణ జరిగిన నేపథ్యంలో, కక్ష పెంచుకున్న నిందితులు ఈ దాడికి పాల్పడ్డారని ఏసీపీ వివరించారు.బోనాల రోజు రవీందర్ రెడ్డి గ్రామానికి వచ్చిన సమయంలో, శివకృష్ణారెడ్డి అలియాస్ కోటి బ్లేడ్‌తో ఆయన గొంతు కోసినట్లు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకుని న్యాయ విచారణ కోసం రిమాండ్‌కు తరలించామని, ప్రస్తుతం తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం...

### వర్షాకాలం కావడంతో విషపురుగులు ,దోమలతో అనారోగ్యాలు.....
### పట్టించుకోని పంచాయతీ అధికారి...
### కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు అంకం భూమయ్య







**గొల్లపల్లి జూలై 19తెలంగాణ పత్రిక :**గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలోని గత పది ఏండ్లుగా మురుగు కాలువలోని నీరు ఎటు వెళ్లక అక్కడే నిలువ ఉండడంతో జనాలు నానా అవస్థలు పడుతూ నిత్యం దోమలతో కుస్తీ పడుతూ అనారోగ్యాలకు గురి అవుతున్న పద్మశాలి కాలనీలో వాసులు ముఖ్యంగా ఇళ్ల నుంచి వాడుక నీరు బయటకు వెళ్లే మార్గం లేక, గతంలో కరెంటు మోటర్ ద్వారా పంపింగ్ చేసేది అది కాస్త చెడిపోవడంతో ప్రధాన రోడ్లపై చేరి,నిలిచి ఉంటు వర్షం నీరు కూడా కాలువల ద్వారా వెళ్లడం లేదు ,ఫలితంగా రోడ్లపై నీరు నిలిచి ఉండటం, దుర్వాసన దోమలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఇళ్ల నుంచి వచ్చే నీరు డ్రైనేజీలో నిలిచి రోడ్లపైకి వచ్చి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ దుర్వాసన వస్తుంది,అని ఇది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.ముందస్తు వర్షాలతో కాలనీ లో నీరు నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగి,మలేరియా ఇతర దోమ ద్వారా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.నీరు నిలిచిపోవడం వల్ల రోడ్లు దెబ్బతింటాయి,కాలనీలో మురికి కాలువ లేకపోవటం వల్ల పదవ వార్డు కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మా సమస్యను వెంటనే పరిష్కరించాలి గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై పంచాయతీ అధికారిని వివరణ కోరగా నిధులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీనిపై అధికారులు మరియు ఆరోగ్య శాఖ సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు

# GO No 49 ను రద్దు చెయ్యాలన్న సకల కళా డైరెక్టర్ కాత్లే శ్రీధర్



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 19 :-**ఇచ్చోడ మండల కేంద్రంలోని దుబార్ పెట్ గ్రామానికి చెందినది ఆదివాసి సకల కళా డైరెక్టర్ కాత్లే శ్రీధర్ జియో నెంబర్ 49 ను రద్దు చేయాలని అన్నారు.....ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ..... ఆదివాసీల ఉనికి అస్థిత్వం మనుగడను దెబ్బతీసే టైగర్ జోన్ ఆసిఫాబాద్ జిల్లాకు విస్తరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన GO నెం.49ను రద్దు చేయాలని కోరుతూ.... ఈ నెల 21 సోమవారం రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో బందును పాటించాలని అమాయకులైన ఆదివాసులకు వారి అభివృద్ధికి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయపడాలి కానీ ఇలాంటి కొత్త కొత్త జీవులను తీసుకువచ్చి ఆదివాసుల మనుగడలను దెబ్బతీస్తే ఊరుకునేదే లేదని దానికోసమే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పకడ్బందీ గా బంద్ నిర్వహించాలని పేర్కొన్నారు..... కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ సీనియర్ కళాకారులు పెందుర్ భగవంతు రావు చాహకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# సీఎం సహాయనిధి పథకం పేదలకు వరం

### - ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం జూలై 19( తెలంగాణ పత్రిక):-** సీఎం సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు.శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడ కు చెందిన సాహెబ్ గూడ బాచయ్య తండ్రి బాలయ్య కి తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ 37000/- ముప్పై ఏడు వేల రూపాయల చెక్కును ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి తన నివాసంలో అందజేశారు.అనంతరం మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థిక మేలు జరుగుతుందన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమ్ రెడ్డి మైపాల్ రెడ్డి,లబ్ధిదారుడు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
ఆదివారం,
జూలై 20, 2025
కరీంనగర్



# ఐజేయు మహాసభను జయప్రదం చేయండి

**ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె ఖాదర్ బాబా**



**కల్లూరు జూలై 19(తెలంగాణ పత్రిక):** ఈనెల 24న వైరా మండల కేంద్రంలోని శబరి గార్డెన్స్ లో జరిగే టి యు డబ్ల్యు జే ( ఐజేయు ) జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె ఖాదర్ బాబా కోరారు. శనివారం కల్లూరు మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.. కార్యక్రమానికి ప్రెస్ ఆకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరహతలీ, ప్రధాన కార్యదర్శి కే,రామనారాయణతో సహా పలువురు మంత్రులు పాల్గొన్నట్లుగా తెలిపారు.. జర్నలిస్టుల సంక్షేమాన్ని కోరుతూ పలు తీర్మానాలు ప్రవేశపెట్టే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ ని కలిసిన మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు



**మేడిపల్లి-భీమారం తెలంగాణ పత్రిక జూలై 19:** మేడిపల్లి మండల ఎస్సైగా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన మాడ శ్రీధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ పోలీసు మరియు ప్రెస్ సమన్వయంతో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగాలని నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ రెడ్డి కి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మహేష్,వజ్రలింగం, రహీం,మల్లేశం, రఫీ,ఆంజనెయులు,చిరంజీవి,సాయికుమార్,ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ మేడం.. మాకు న్యాయం చేయండి.

**జిల్లా కలెక్టర్ కు రైతు విజ్ఞప్తి**



**చిన్నకోడూరు /సిద్దిపేట, జులై 19 (తెలంగాణ పత్రిక):** మేడం మాకు న్యాయం చేయండి అని ఒక రైతు ఆవేదనతో జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నాడు. వివరాల్లోకి వెళితే చిన్నకోడూరు మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన చాడ మల్లారెడ్డి, చాడ నరసింహారెడ్డి లు ఇద్దరూ తండ్రి కొడుకులు వీరిద్దరికి మండల పరిధిలోని ఇబ్రహీం నగర్ గ్రామ శివారులో 33,170,171,197 సర్వే నెంబర్లలో 6.31 గుంటల భూమి ఉందన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం మండల సర్వేయర్, డివిజన్ సర్వేయర్, జిల్లా సర్వేయర్లు వచ్చి చుట్టూ హద్దులు ఏర్పాటు చేశారన్నారు. మా చుట్టుపక్కల రైతులకు మా సర్వే నెంబర్లు లో వారికి భూమి లేకున్నా మా నెంబర్ లోనే ఉంటూ మాపై దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. పలుమార్లు వేసిన పంటను చెడగొడితే వారిపై చిన్నకోడూరు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయ్యాయి అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి. నాకు తగు న్యాయం చేయగలరని రైతు వేడుకుంటున్నారు.

# బాణోతు హరి సింగ్ మరణం బి ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటు: : మన్నెం శ్రీనివాస్ రెడ్డి



**మఠంపల్లి : జూలై 19 (తెలంగాణ పత్రిక):** మఠంపల్లి మండలం ఆవిరేణి కుంట తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బాణోతు హరిసింగ్ ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ ఘాతంతో మరణించగా శని వారం మఠంపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి హరిసింగ్ భౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని కోరుకున్నారు. వారి కుటుంబాన్ని ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పందుల బెడద తొలగించండి...



**ఇల్లంతకుంట జూలై 19 తెలంగాణ పత్రిక :** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని 7వ వార్డు కాలనీ వాసులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పలు ప్రాంతాల్లో మురికి నీరు నిలిచిపోవడంతో పందులకు అడ్డాలుగామారిపోయాయని. మురికి నీటిలో పందులు స్వేచ్ఛగా సంచరిస్తూ చుట్టుపక్కల ప్రాంతాలను దుర్గంధం గా మార్చుతున్నాయని. దోమలు విపరీతంగా పెరిగి, స్థానికంగా వైరల్ జ్వరాలు వ్యాపిస్తున్నాయి నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక అధికారులను అనేక మార్లు అప్రమత్తం చేసినప్పటికీ, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, పందుల ఉనికిని నియంత్రించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన గ్రామ సెక్రెటరీ



**తుర్కపల్లి జూలై 19 (తెలంగాణ పత్రిక) :** తుర్కపల్లి మండల కేంద్రంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డును మంజూరు చేసిన గ్రామ సెక్రెటరీ పరీషా శైలజ. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ కందుకూరి అమరేందర్ గ్రామ పంచాయతీ సభ్యులు కొత్తగా రేషన్ కార్డులు పొందిన సభ్యులు పాల్గొన్నారు .ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సెక్రెటరీ అర్హులందరికీ తెలియజేశారు.

# మహిళ సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందు కెళ్తుంది ఎంపీ కడియం కావ్య

**మహిళలను వ్యాపారస్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు కు ప్రభుత్వం కృషి .. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డిలి**

**వరంగల్ జిల్లా జులై 19 తెలంగాణ పత్రిక :** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం సంగెం మండల సమాఖ్య లో అందనపు గదులు,గీసుకొండ మండల సమాఖ్య లో ప్రహరీ గోడ నిర్మాణం పనులకి ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఎంపీ కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి అభివృధి పనులకు శంకుస్థాపన చేయడమైనది.సంగెం శాంతి మండల సమైక్య అదనపు గదులకు 8 లక్షలు,గీసుకొండ ప్రగతి మండల సమైక్య కు కాంపౌండ్ గోడ కి 10 లక్షల రూపాయలను ఎంపీ ల్యాండ్స్ నిధుల నుంచి పనులు ప్రారంభించుటకు శంకుస్థాపన చేయడమైనది.ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా ఎంపీ కడియం కావ్య, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేశారని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో అభివృద్ధి పథకాలను అందించడం జరుగుతుం దన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దేశ ప్రగతి మహిళ ప్రగతి పైననే ఆధారపడి ఉంటుందని చెప్పడం జరిగిందని వారి సందర్భంగా గుర్తు చేశారు. మహిళలు సర్వశక్తి సంపన్నులు వంట చేయడమే కాదు వ్యాపారము చేయగలరని అన్నారు.ఆశ వర్కర్ల నుండి అంతరిక్షం వరకు మహిళలు ఎక్కడ తగ్గే దే లేకుండా ముందుకు వెళ్తున్నారని అది గమనించి సీఎం ఇంద్ర మహిళా శక్తి పథకం ద్వారా మహిళల అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టారని వారన్నారు.ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.మహిళా సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళలను కోటీ శ్వరులుగా చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.పరకాల నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ ను ఏర్పాటు చేయబోతు న్నామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇంద్ర మహిళా శక్తి సంబరాలను పొడిగించిన నేపథ్యంలో మీరు అంత సంబరాలు జరుపుకుంటూ గత సంవత్సరం ప్రగతికి వచ్చే సంవత్సరం ఎలాంటి ప్రగతి సాధించాలి అనేదానిపై మీరు సంబరాలతో పాటు ప్రగతి పై ఆలోచించాలి అన్నారు.సంగెం గీసుకొండలలో ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్సు ఆర్టీసీ బస్సు వచ్చిందని అవి అభివృద్ధి లోకి వచ్చుటకు కృషి చేయాలన్నారు.ఇందిరా మహిళా శక్తి పథకంలో ప్రభుత్వం నుండి ఇన్స్టిట్యూషనల్ బిల్డింగ్స్ లో కిషోర్ బాలికలు 60 ఏళ్లు దాటిన మహిళలు దివ్యాంగుల గ్రూపులు చేయాలన్నారు. ముఖ్యంగా సంఘం నుండి సీనియర్ సిటిజన్స్ వారి పిల్లలు చూడడం లేదని కలెక్టరేట్కు వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేకుండా వారి నిస్సహాయ స్థితిని స్వయం సహాయక సంఘాల ద్వారా సమస్యలు పరిష్కరించే దిశగా ఉండాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి,మండల సమైక్య అధ్యక్షురాలు రాధిక, మహిళా సంఘాల సభ్యులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీలోని జంతర్ మంతర్ మైదానం లో జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**జిల్లా బౌద్ధ మహా సభ అధ్యక్షులు మహుల్కర్ అశోక్**

**వాంకిడి జూలై 19 (తెలంగాణ పత్రిక):-** బిహార్ రాష్ట్రంలోని బుద్ధగయాలోని మహా బోధి మహా విహార్ ను భారతీయ బౌద్ధులకు అప్ప చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25, 26 తేదీలలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ మైదానంలో నిర్వహించే ధర్నాలో జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వాంకిడి మండల కేంద్రములోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్,సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్ లు కోరారు. మహా బోధి మహా విహార్ నిర్వహణ బాధ్యతల నుంచి బ్రాహ్మణులను తొలగించి,నాలుగు నెలల నుండి బుద్ధగయాలో శాంతియుత ఆందోళన నిర్వహిస్తున్న స్థానిక ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని దేశ రాజధానికి మార్చినట్లు జాతీయ బౌద్ధ భిక్షుల సంఘం ప్రకటించిందని ఈ మహాధర్నాకు జిల్లా బౌద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడానికి ఢిల్లీ తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు కొయ్యాల మహేష్, రమాబాయి మహిళా మండలి కార్యవర్గ సభ్యులు లక్ష్మీబాయి జాడే, అంబేద్కర్ సంఘం నాయకులు భీమ్ రావు చునార్కర్, నూతన్ ప్రసాద్,దిలీప్ , జాడే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా నిలువలు.

**యూరియా కొరత డీలర్ల సృష్టి.**
**అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట జులై 19 తెలంగాణ పత్రిక :** నర్సంపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, సహకార,రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూరియా కొరత రైతులు పడుతున్న ఇబ్బందులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా సరఫరా ఉందని,రైతులు ఆందోళన చెందొద్దని తెలియజేశారు సహకార సంఘం,వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి డీలర్ల నుండి రైతులకు యూరియా ఎరువులు పంపిణీ జరిగేలా చూడాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మీ పర్యవేక్షణ లోపం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతిపక్షాలు అల్ప సంతోషంతో రైతులను రెచ్చగొడుతూ పత్రికల్లో ప్రకటన కోసం హడావుడి చేస్తున్నారని అన్నారు.రైతులు కూడా జాగ్రత్తగా ఎరువులను వాడుకోవాలని,అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా తగిన మోతాదులో వాడాలని సూచించారు.

# నిబంధనలకు విరుద్ధంగా కిస్మత్ పూర్ లో సెల్లార్ తవ్వకాలు.



**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 19 తెలంగాణ పత్రిక:** నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తవ్వకాలు రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ పరిధిలో జరుగుతుంది. నిబంధనల ప్రకారం వర్షాకాలంలో సెల్లార్ తవ్వకాన్ని ప్రభుత్వం నిషేధించింది. కానీ బండ్లగూడ జాగిర్ మున్సిపాలిటీ పరిధిలో కిస్మత్పూర్ - బండ్లగూడ వెళ్లే దారిలో యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తవ్వకాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు.. సెల్లార్ తవ్వకం ప్రక్కననే అపార్ట్మెంట్లు విల్లాలలో జనం నివాసం ఉంటున్నారు. ఈ సెల్లార్ తవ్వకం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకొని తవ్వకాలని ఆపివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అనారోగ్య కారణాలతో వృద్ధుడు ఆత్మహత్య



**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జులై 19** అనారోగ్య కారణాలతో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పద్మనగర్ గ్రామానికి చెందిన కుడిక్యాల సిద్ధిరాములు తండ్రి వెంకటయ్య(73) వయసు గల వృద్ధుడు వృద్ధాప్యంలో ఉండి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేవాడు పలు ఆసుపత్రులలో చూయించి వైద్యం చేయించిన మృతుని యొక్క ఆరోగ్యం నయం కావట్లేదని దిగులు చెంది శనివారం తెల్లవారుజామున ఇంటి ముందు ఉన్న రేకుల షెడ్డు ఇనుప పైపుకు లుంగీ తొ ఉరివేసుకొని చనిపోయాడు. మృతుని కుమారుడు కుడిక్యాల కుమారస్వామి పోలీసులకు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.ఉపేంద్ర చారి తెలిపారు.

# టీజీఎస్ఆర్టీసీ జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం.



**జగిత్యాల జులై 19తెలంగాణ పత్రిక:** టీజిఎస్ ఆర్టిసి జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు.అద్దె బస్సుల యజమానుల సంఘం జగిత్యాల డిపో అధ్యక్షులుగా మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా చుక్క వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా శీలం సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా వాల్గొండ సురేష్, గౌరవ అధ్యక్షులుగా సాగి రామారావు, గిరి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులుగా ముకుంద కొమురయ్య, రాచకొండ కుమారస్వామి, వేముల మహేష్, మాదాడి రాజ రాకేష్ రావు, కొలగాని మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జగిత్యాలలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ కలసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తెలంగాణ కార్మిక గనుల శాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన అల్లాడి పాల్ రాజ్ డేగల వంశీ



**(తెలంగాణ పత్రిక జులై 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):** ఈరోజు హైదరాబాదులో తెలంగాణ కార్మిక గనుల శాఖ మంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి ని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించిన భద్రాద్రి జిల్లా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ముంపు మండలాల ఇంచార్జ్ డేగల వంశీ, ప్రధాన సమస్యలు అయినా మన భద్రాచలం అభివృద్ధి గురించి మరియు విభజన ప్రక్రియలో భాగంగా కోల్పోయిన భద్రాచలం కి ఆనుకొని ఉన్న ఆ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలిపే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా తెలంగాణ లో కలపాలని దక్షిణ అయోధ్య గా పిలువబడే భద్రాచలం అభివృద్ధికి బాటలు వేయాలని మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి మంత్రి సానుకూలంగా స్పందించి నేను ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి మరియు రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్తానని సాధ్యమైనంత త్వరగా ఆ ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ లో కలిపే విధంగా భద్రాచలం అభివృద్ధి కోసం సహాయ పడతానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో నక్కా సందీప్, డేగల సన్నీ తదితరులు పాల్గొన్నారు..

# అనారోగ్య కారణంతో వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య



**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జులై 19 :** గోపాలరావుపల్లి గ్రామానికి చెందిన కదారి జ్యోతి,భర్త. మల్లారెడ్డి, వయసు 40 సంవత్సరాలు, కులం రెడ్డి, అను ఆమె గత నెల రోజుల నుండి కడుపునొప్పితో బాధపడుతుండగా మృతురాలికి అప్పెండేక్స్ ఆపరేషన్ చేయించినా కూడా కడుపునొప్పి తగ్గకపోవడంతో పలు ఆసుపత్రిలో చూపించి మందులు వాడినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో, మృతురాలు కడుపు నొప్పితో బాధపడుతూ ఈరోజు ఉదయం 08:00 గంటల సమయంలో మృతురాలు ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి తన బెడ్ రూమ్ లో ఉన్న ఇనుప పైపుకు చున్నీతో ఉరివేసుకొని చనిపోయినదని, మృతురాలు యొక్క మరణం పై ఎలాంటి అనుమానం లేదని మృతురాలు భర్త అయిన కదారి మల్లారెడ్డి,తండ్రి. భూమిరెడ్డి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎం.ఉపేంద్ర చారి తెలిపినారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 19** సంగారెడ్డి జిల్లా కంది, ఐఐటీ హైదరాబాద్ లో శనివారం రోజు ఉదయం జరిగే 14వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

## వేములవాడ పట్టణంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర



**20వ,తేదీ, మహంకాళి అమ్మవారికి బోనాలు పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు పాల్గొవాలని మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు**

**వేములవాడ జులై 19 తెలంగాణ దినపత్రిక** లిఉజ్జయిని మహంకాళి ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఈరోజు శనివారం రోజున శాఖాఅంబారీ అవతారంలో అమ్మవారి దర్శనమిచ్చారు. మహంకాళి ఆలయ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. 20వ తేదీ ఆదివారం రోజున మహంకాళి అమ్మ వారి అవతారంలో దర్శనమిస్తారు. ఆదివారం అమ్మవారికి ఘనంగా బోనాలు మొక్కులు చెల్లించి సాయంత్రం గొర్రెపోతులు పలహార బండి, పోతురాజుల, విన్యాసాలతో, మహిళా కళాకారులతో,డప్పు చప్పుట్ల మధ్య, పట్టణ పుర వీధుల గుండా అమ్మవారి శోభయాత్ర , జరుపుననుట్లు, పేర్కొన్నారు ఈ ఉత్సవాలలో భక్తులు, ప్రజలందరూ, పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఉజ్జయిని మహంకాళి ఆలయ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ తెలిపారు

## జాబితాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ



**జగిత్యాల రూరల్ ((తెలంగాణ పత్రిక) జూలై 19**
జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ మా సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని సహకరించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఈదుల రాములు, మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి నరసయ్య,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ లో జరిగే బోనాల ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కి వినతి

**మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ నిర్వాహకులు**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ లో ఆదివారం రోజు జరిగే బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఆహ్వానించారు. సోమవారం జరిగే రాజీవ్ గృహకల్ప లో తొట్టెలు వేడుకకు నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ %ు% సాంబశివారెడ్డి మిత్ర బృందం , జెఎస్ఆర్ యూత్ సభ్యలతో కలిసి శనివారం ఎమ్మెల్సీ %ు% ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబ శివ రెడ్డి, నీరుదు యాదగిరి, బిక్షపతి, జలగం చంద్రయ్య, నర్సింగ్, శ్రీను,కురుమూర్తి జెఎస్ఆర్ యూత్ సభ్యులు ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్,ఆవుల రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి వినతుల వెల్లువ



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజలు, నాయకులు పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించబోయే బోనాల పండుగకు ముఖ్యతిధిగా హాజరువ్వాలని పలు ఆహ్వానాలు అందజేశారు. ఈనెల 26వ రోజున కొంపల్లి లో మల్టీ స్పెషలిటి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## సంగారెడ్డి 21న ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడమైనదిలిజిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య.



**సంగారెడ్డి 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ పరిమి టీ** సంగారెడ్డి జిల్లాలో సోమవారం అనగా 21 వ తారీఖు నాడు ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించాలి అనే ఆలోచనతో ఉన్న. బోనాల పండుగ సెలవు సందర్భంగా. సోమవారం ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ తెలిపారు.

## గ్రామాలను , భూమిని అడవిని ,నీటిని కార్పొరేట్లకు అప్పచెప్పే కుట్రే జీ.ఓ.సంఖ్య 49

**- పులులసంరక్షణ లేదా పులుల ప్రత్యేక అడవిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని కరపత్రాలను విడుదల చేసిన**
**- భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మరియు కొలం జిల్లా అధ్యక్షులు.**



**వాంకిడి జూలై 19 (తెలంగాణ పత్రిక):-**
ఆదివాసులను మరియు ఇతర పేదలను జల్, జంగల్ మరియు జమీన్ కు దూరం చేసే జీ.ఓ సంఖ్య 49ని 2025 మే 30 తేదీన మోడీ సర్కార్ కు తలవంచి రేవంత్ సర్కార్ తీసుకు వచ్చింది.ఈ జీఓ అమలైతే కుమురం భీమ్ జిల్లాలోని 15 మండలంలోని 339 గ్రామాలకు మనుగడ లేకుండా పోతుంది. కావున వెంటనే ఈ జీఓ 49 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తు వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామ పంచాయితీ లింబు గూడ గ్రామంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ , కొలం సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం జలపతి మాట్లాడుతూ.. జీఓ 49 మహారాష్ట్ర లోని చంద్రాపూర్ జిల్లా లోని తడోబా ,అందేరి ప్రత్యేక అడవిని కవ్వాల్ ప్రత్యేక అడవి లో కలుపుతూ కుమరం భీమ్ జిల్లాలోని కాగజ్ నగర్, ఆసిఫాబాద్ పరిధిలోని 339 గ్రామాలను పేర్కొంటూ తీసుకువచ్చిన జి ఓ సంఖ్య 49కి కుమురం భీమ్ పులుల సంరక్షణ ప్రత్యేక అడవిని రద్దు చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతం భారత రాజ్యాం గంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున జిల్లాలో గ్రామ సభలు నిర్వహించకుండా , స్థానిక గిరిజనుల ప్రజాభిప్రాయం తీసుకోకుండా, పీసా చట్టం అమలు చేయకుండా ,జీఓ ను తీసుకురావడం రాజ్యాంగ వ్యతిరేకం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా బిజెపి పాలించే రాష్ట్రాలలో అవలంబిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సిగ్గుచేటు. పులుల సంరక్షణ అడవుల సంరక్షణ పేరుతో ఆదివాసీలను ఖాళీ చేయించి ప్రభుత్వ అడవిని కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పి ఆదివాసులను, ఇతర పేదలను అడవులకు,ఊర్లకు మరియు భూములకు దూరం చేయాలనే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నాగం పన్ను తున్నాయి.దానికి నిదర్శనమే ఈ జీఓ నెంబర్ 49 తీసుకురావడం. దీన్ని ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీమ్ జిల్లా కమిటీ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుంది.లేక పోతే ఆదివాసులను నిరుపేద ప్రజలను కలుపుకొని రానున్న రోజుల్లో మండల,జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జాడి తిరుపతి ,ఆత్రం దేవ్ రావు,సీడం జైతు, ఆత్రం మారు ,ఆత్రం లక్ష్మణ్,భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నియోజకవర్గ స్థాయి అంశాల పత్రాన్ని అందజేసిన వేమూరి సత్యనారాయణ.



**కోదాడ** కోదాడ టిడిపి నియోజకవర్గ స్థాయి వివిధ అంశాల పత్రాన్ని శనివారం మునగాల మండలం పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. కోదాడ నియోజకవర్గం తో పాటు. తెలంగాణా లో తెలుగు దేశం పార్టీ అవసరాన్ని ఇటీవల జరిగిన పార్టీ సంస్థాగత మండల కమిటీల నియామకాలు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి గతంలో తాను చేసిన పార్టీ కార్యక్రమాలతో పాటు గత పది హేను సంవత్సరాలు గా సామాజిక కార్యక్రమాలకు సంబంధించిన వివిధ దినపత్రిక లో ప్రచురించిన ప్రతులను లోకేష్ కు అందజేసినట్లు తెలిపారు. అధికారం దూరమై ఇరవై సంవత్సరాలు పైబడిన క్షేత్ర స్థాయిలో ఇప్పటికీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ఉన్నారని పార్టీ పెద్దలు ఇక్కడ పార్టీ పై దృష్టి పెడితే తెలంగాణ లో పార్టీ కి పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అదే విధంగా ఇటీవల వివిధ దినపత్రిక లో వచ్చిన వార్తల గురించి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు గురించి ప్రస్తావించగా ప్రస్తుతం తెలంగాణా రాజకీయాలు తన చుట్టే తిరుగుతున్నాయి అని. రాబోయే రోజుల్లో తెలంగాణ పై దృష్టి పెడతాను అని నిరంతరం కార్యకర్తల సంక్షేమం కోసం క్రుషి చేస్తున్నట్లు తమకు రెండు రాష్ట్రాల ప్రజలు రెండు కళ్ళు లాంటి వారని. రెండు దశాబ్దాల గా అధికారం లేకపోయినా పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ పార్టీ ప్రతిష్టను కాపాడుతున్న నిస్వార్థ కార్యకర్తలకు ఔత్సాహిక యువత కు మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు దేశంలో ఏ పార్టీ ఇవ్వని విధంగా ఐదు లక్షల ప్రమాద బీమా ఇస్తున్నామని పార్టీకి కార్యకర్తలు పునాది అని వారిని కాపాడుకోవడమే తమ లక్ష్యం అని రాబోయే రోజుల్లో తెలంగాణ కార్యకర్తలకు అండగా ఉంటామని వారి బాధ్యత కూడా తానే తీసుకొని పార్టీని సంస్థగతంగా మరింతగా బలోపేతం చేసినందుకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని సత్యనారాయణ తెలిపారు.

## ఇచ్చోడ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సందర్శన కార్యక్రమం



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 19 :-**
ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండలంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఇచ్చోడ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శనివారం రోజునా ఉదయం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పేరు మల్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్ మాట్లాడుతూ.... మన డిగ్రీ కళాశాలలో అపారమైన అనుభవజ్ఞులైన లెక్చరర్లు ఉన్నారని కొని ఆదారు ( వారి గురించి గొప్పగా చెప్పారు.) కళాశాలకు ప్రశాంతమైన వాతావరణం ఉన్నదని స్కాలర్షిప్ సౌకర్యం అలాగే ఎన్ఎస్ఎస్ యూనిట్ కూడా ఉన్నదని డీట్ ( డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) ద్వారా ఉపాధి కల్పిస్తున్నారని తెలియజేశారు. ఇట్టి కళాశాలలో బిఏ, బీకాం ( కంప్యూటర్ అప్లికేషన్స్) బీఎస్సీ లైఫ్ సైన్సెస్ ( బి జెడ్ సి, బి జెడ్ సి ఎస్ ) బిఎస్సి ఫిజికల్ సైన్సెస్( ఎంపీసీ, ఎంపీసీఎస్ ) కోర్సులు ఉన్నందున బోథ్ నియోజకవర్గంలోని అన్ని మండలాల విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగము చేసుకోవడానికి మరొక్కసారి ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఫోర్త్ ఫేస్ ఉన్నందున సుదూర గ్రామాల విద్యార్థినీ విద్యార్థులకు మంచి సదవకాశం కలిగినందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ అధిక సంఖ్యలో పొంది విద్యార్థులు వినియోగించుకోగలరని తెలిపారు ఈ..కార్యక్రమంలో గ్రామ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, తో పాటు వారి ఉపాధ్యాయ బృందం అలాగే అభివృద్ధి కమిటీ సలహా సభ్యులు అబ్దుల్ గఫార్, పొనకంటి ఆశన్న, పిల్లి నరేష్, పెరుమాండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మానవతా విలువలకు ప్రతిరూపం దొడ్డా నారాయణరావు



**ఘన నివాళులర్పించిన సిపిఐ నేత ధనుంజయ నాయుడు**
**నేరేడుచర్ల జులై 19 (తెలంగాణ పత్రిక)**
సామాన్య ప్రజల హృదయాలలో మట్టి మనిషిగా ఎదిగి మానవతా విలువలకు ప్రతిరూపంగా దొడ్డ నారాయణరావు నిలిచారని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం నాడు నేరేడుచర్ల మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు సంతాప సభ నిర్వహించిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... సుమారు 39 సంవత్సరాలు ప్రజాపత్రిక ఉన్నప్పటికీ ఏనాడు కూడా అవినీతికి తావులేని సపరిపాలన అందించేందుకు తన యావత్ జీవితం కృషి చేశారని, చిలుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన కాలవలు సుమారు 1400 ఎకరాల భూములను నిరుపేదలకు అందేలా కృషి చేసిన మహనీయుడని, అనేక మంది ఇల్లు లేని వారిని సమీకరించి ఆమరణ నిరాహార దీక్షలు చేసి వారందరికీ ఇండ్లు నిర్మించి ఆ కాలనీకి రావి నారాయణరెడ్డి గారి పేరు పెట్టిన పోరాటయోధుడు నారాయణరావు అని ఆయన గుర్తు చేసుకున్నారు. కేవలం పార్టీ కార్యక్రమాలకి పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాలైన చదువు వెలుగు సారా వ్యతిరేక ఉద్యమం మద్యపాన వ్యతిరేక ఉద్యమాల్ని ముందుండి నడిపించి చిలుకూరుకు ఆంధ్రప్రదేశ్లోనే మొదటి బహుమతి వచ్చే విధంగా కృషి చేసిన ఘనత నారాయణరావుది అని అలాంటి మహనీయుడి సంతాప సభ కార్యక్రమం ఈనెల 21వ తేదీ చిలుకూరులో ఏర్పాటు చేయనైనదని ఈ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఏపీ సిపిఐ కార్యదర్శి రామకృష్ణ స్థానిక మంత్రివర్యులు నలమాధ ఉత్తమ కుమార్ రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి నలమాద పద్మావతిరెడ్డి అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులు హాజరవుతున్నారని ఇట్టి సభకు సిపిఐ పార్టీతో పాటు అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయవలసిందిగా ధనుంజయ నాయుడు కోరారు కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ కళమ్మ వాసు పాల్గొన్నారు.

## సాయి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో బోనాల పండుగ



**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని సాయి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సింగరేణి అధికారి దీకొండ సాయి తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్ అమ్మవారు తల్లికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనంతరం బోనాల పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా సింగరేణి అధికారి సాయి తేజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పిల్లలకు పండగల ప్రాముఖ్యతను తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు పాఠశాలలో ఇలాంటి పండగలు చేయడం పిల్లలకు వివరించడం చాలా గొప్ప విషయం అని చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ముందుగా బోనాలను పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయకుమార్ బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా ఉపాధ్యాయ విద్యార్థులతో వచ్చారు అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి పోతురాజుల వేషాలు వేసిన విద్యార్థులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దీకొండ హిమబిందు ఉపాధ్యాయులు ఈ మౌనిక, రాజేశం, మంజు, లిల్లికుట్టి, నహీదా, నవ్య, లక్ష్మి, మోహన్ ,విలాస్ తదితరులు ఉన్నారు.

## మరోమారు ఉదారత చాటుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్ మండల** కేంద్రంలో పెద్ద వాగు వద్ద రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ సహకారాలతో నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్ప గుడి నిర్మాణానికి మరోసారి వెన్నుదన్నుగా నిలిచి తన ఉదారతను చాటుకున్నారు మంత్రి అడ్లూరి ప్రత్యక్షంగా,పరోక్షంగా, వస్తు సామాగ్రి రూపేనా వెల కట్టలేని సహాయ సహకారాలు అందించడమే కాకుండా నగదు రూపేనా గతంలోనే లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించినప్పటికీ,నేడు మరో నాలుగు లక్షల రూపాయలు గుడి నిర్మాణానికి విరాళంగా మొత్తం నగదుగా 5 లక్షల రూపాయలు నిర్మాణ కమిటీకి అందజేసి మరోమారు తన గొప్ప మనసును చాటుకున్నారు.గుడి నిర్మాణంలో రాజకీయాలకు,పార్టీలకు తావు ఉండకూడదని,అందరూ ఐక్యమత్యంతో గుడి నిర్మాణం పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెల్గటూర్ మాజీసర్పంచ్ మెరుగు మురళి గౌడ్, నాయకులు గుండాటి సందీప్ రెడ్డి, బందెల ఉదయ గౌడ్, మెరుగు నరేష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ సుధారామస్వామి, గుమ్ముల వెంకటేష్,జూపాక ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్,కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ వెంకటస్వామి,వనపర్తి గిరిధర్, గెల్లు శ్రీనివాస్,రమేష్ ఎనగందుల నరేష్,మూగల రాజశేఖర్,గుమ్ముల అజయ్,మేడి మల్లేష్,రవి,గాజుల విజయ్,రేగొండ నర్సయ్య,లకుమల్ల దేవయ్య,మ్యకల సంతోష్,ముచ్చర్ల తిరుపతి, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పెద్ది శ్రీనివాస్,తిప్పర్తి చంద్రమౌళి,సంకోజు నరేష్, బోడకుంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 19 :-** నేరడిగొండ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనిలో హనుమాన్ మందిర షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయడానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు చేసి అనంతరం భూమిపూజ చేశారు. భూమిపూజ కార్యక్రమానికి హాజరయిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి కాలనీ వాసులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మండల కన్వీనర్ శివారెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, యువ నాయకులు సాబ్లే సంతోష్, రాథోడ్ సురేందర్, గులాబ్, భూమయ్య ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**బోయినపల్లి (తెలంగాణ పత్రిక, జులై, 19)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మనువాడ గ్రామం నుండి బోయినిపల్లి మండల బిఆర్ఎస్ యూత్ అధ్యకుడు కట్ట గోవర్ధన్ తో పాట మనువాడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దాదాపు 20 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పట్టించుకోకుండా పూర్తిగా విఫలమైన పరిపాలన అధికారి.

**నీరు నిలవకుండా రోడ్లను బాగు చేయండి మహా ప్రభో.**



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 19)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామం సమస్యలతో కొట్టుమిట్టా డుతుంది. ఎన్నో సందర్భాలలో గ్రామ సమస్యలపై పరిపాలన అధికారుల దృష్టికి తెచ్చిన కూడా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. రత్నంపేట గ్రామపం చాయతీగా ఆవిర్భవించిన సందర్భంలో కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టి వర్షపు నీరు పోయే విధంగా గత 30 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసినారు. ఈ మధ్యకాలంలో కల్వర్టు నుంచి వర్షం నీరు పోకుండా కొంతమంది వ్యక్తులు కల్వర్టు మూసివేసినారు. ఇలా చేయడం వల్ల వర్షం వచ్చినప్పుడు నీరు కింది వైపుకు వెళ్లకుండా రోడ్డు మీద నిలవడం వల్ల గ్రామంలోని ప్రజలు, ద్విచక్ర వాహనదారులకు , స్కూల్ పిల్లల ఆటోలకు,తీవ్ర ఇబ్బందులు కలుగుతుంది. సమస్యను పరిష్కరించకుండా కార్యదర్శి జాప్యం చేస్తుంది. ఇప్పటికైనా గ్రామ ప్రజల ఇబ్బందినీ దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించగలరని జిల్లా కలెక్టర్ అధికార యంత్రంగానికి గ్రామ ప్రజల తరపున మండల సిపిఎం పార్టీ పక్షాన పత్రిక ముఖంగా గురజాల శ్రీధర్ జరుగుతుంది.

## తప్పుడు రాజకీయాలకు నాంది పలుకుతుంది బీఆర్ఎస్- మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రామ్మూర్తి గోపి

**బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీపై దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 19:**బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక లేనిపోని అసత్యపు ఆరోపణలు చేస్తూ జిల్లా ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని,మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రామ్మూర్తి గోపి విమర్శించారు.శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు పాలించిన కెసిఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ నేతలపై అనేక అక్రమ కేసులు,ఆ పార్టీ నేతలు కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ నాయకులపై కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డ విషయం మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. వీటన్నింటినీ చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన విమర్శించారు. తమపై తమ పార్టీ కార్యకర్తలపై బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు దాడులకు దిగితే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రటరీ వేణు రాజ్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు విక్కీ యాదవ్,వినోద్ కుమార్, శోభన్,అవిన్,రమేష్, నరేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం వస్తుంది

**50 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తున్న రైతులు**

**వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ**



**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,19 (తెలంగాణ పత్రిక):** ఆయిల్ ఫామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం వస్తుందని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు. మండల పరిధిలోని దామరంచ గ్రామంలో శనివారం సిద్ది రెడ్డి గారి రాజిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ సాగు ప్రారంభించారు. 2025-26 సంవత్సరానికి గాను 32 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. 50 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు సబ్సిడీపై మొలకలు, డ్రిప్పు పరికరాలు పంపిణీ చేస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రైతులకి ముందుగా ప్రణాళిక బద్దంగా ప్లాంటేషన్ చేయడం జరుగుతుంది. ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీని అందజేయడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకి డ్రిప్ సిస్టం కి సంబంధించి 100% సబ్సిడీ కాగా బీసీలకు 90% ఇతరులకు 80% రాయితీ లభిస్తుంది మొక్కలకు సంబంధించి 90% సబ్సిడీ అందించడం జరుగుతుంది.ఆయిల్ ఫామ్ పంటకి చీడపీడల బెడద తక్కువగా ఉంటుంది మరియు కోతుల బెడద ఉండదు. ఆయిల్ ఫామ్ పంటలో అంతర పంటలు కూడా వేసుకొని అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. బై బ్యాక్ పద్ధతిలో కంపెనీ వారు ఉత్పత్తిని కొనుగోలు చేయడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కాబట్టి రైతులందరూ సబ్సిడీని ఉపయోగించుకుని సాగుకు ముందుకు రావాల్సిందిగా వ్యవసాయ శాఖ తరపున కోరుతున్నాం

## కోరేం స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ





**పోతారాజు వేషాలతో అలరించిన విద్యార్థులు**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 19)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ రోజు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు స్కూల్ విద్యార్థులు బోనాలు తీసుకొని పెద్దమ్మ తల్లి దేవాలయం కు వెళ్లి మొక్కలు చెల్లిచుకున్నారు పిల్లలు పోతారాజు ల వేశాధారణ చేసుకొని నృత్యాలు చేస్తూ గ్రామ ప్రజలను ఆకట్టుకోవడం జరిగింది.ఈ పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరిదాకా జరుపుకోవడం జరుగుతుంది వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని ప్రజలంతా ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థిని పాల్గొన్నారు.

## వ్యవసాయం, పర్యావరణం పై విద్యార్థులకు అవగాహన.




**కోదాడ : జూలై 19**

బడి తోట కిచెన్ గార్డెన్ ఏర్పాటు సందర్భంగా కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ రకాల కూరగాయల విత్తనాలను వేయడం జరిగింది. ఈ సంవత్సరం మరింతగా వివిధ రకాల కూరగాయల విత్త నాలను ఆర్గానిక్ పద్ధతిలో పెంచడానికి బడి తోట ఏర్పాటు చేయటం అభినందనీయమని మం డల విద్యాధికారి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎండి.సలీం షరీఫ్ అన్నారు. ఈ సంద ర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని. విద్యా ర్థులు ఉపాధ్యాయులను బడి తోట కిచెన్ గార్డెన్ పెంపకం నందు భాగస్వామ్యం చేయటం వలన పర్యావరణం వ్యవసాయం పట్ల విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ఈ విధానాన్ని మండలంలోని పాఠశాలలు స్థల వసతి మేరకు అవలంబించాలని కోరారు. ఈ కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులుడి.మార్కండేయ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమానికై ఎల్లవేళలా కృషిచేస్తా

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు. రాబోయే కాలంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

## వాణీనికేతన్ హైస్కూల్ లో ఘనంగా బోనాల సంబరాలు,






**ఇల్లంతకుంట జూలై 19 తెలంగాణ పత్రిక** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ హై స్కూల్లో బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో శనివారం ఏర్పాటుచేసిన బోనాల కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు బోనాలు ఎత్తుకొని పాఠశాల నుండి బస్టాండ్ మీదుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అబ్బురపరిచాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రాజు, రమేష్, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, సునంద, రేఖ, కళ్యాణి, రేణుక, లావణ్య, మహాలక్ష్మి, జలజ, మౌనిక,రేణుక, శాంత, పద్మ, సునీత, శామీమా లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్టీసీ డ్రైవర్ గుండె పోటుతో మృతి.వారి కుటుంబానికి పదవ తరగతి మిత్ర బృందం చేయూత



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 19 తెలంగాణ పత్రిక** లక్ష్మణచందా గ్రామానికి చెందిన సౌదరపెల్లి నరేష్(27) ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. వారం రోజుల క్రితం నరేష్ కి అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మరణించారు. అతని మరణం వారి కుటుంబానికి తీరని లోటును మిగిల్చింది. అతనిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నిరయ్యారు. ఎప్పుడు కలుపుగోలుగా ఉండే నరేష్ మరణ వార్త తమ మిత్ర బృందాన్ని సైతం కలిచివేసింది. కానీ వారు అధైర్య పడకుండా బాధిత కుటుంబానికి భరోసాగా నిలబడ్డారు. పదవ తరగతి మిత్ర బృందం అందరూ కలిసి ?42,616 పోగుచేసి నరేష్ కుటుంబానికి అందించి, వారికి అండగా ఆదర్శంగానిలిచారు. నరేష్ కి స్కూలుకు వెళ్ళే ఒక పాప, బాబు ఉన్నారు.

## సోమవారం తాసిల్దార్ కార్యలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి సిపిఐ




**సదాశివపేట ,జూలై 19, ( తెలంగాణ పత్రిక)** సదాశివపేట పట్టణంలోని ఆరో వార్డు పరిధిలో సిద్ధపూర్ కాలనీలో గత ఏడు సంవత్సరాల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో పూరి గుడిసెలు వేయడం జరిగింది వాటికి పట్టాలు ఇవ్వాలని సోమవారం రోజు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు బుజ్జమ్మా పిలుపునిచ్చారు. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి అనేక దఫాలుగా అర్జీలు వేడుకొన్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది ఇప్పుడు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ప్రజాప్రభుత్వం ఏర్పడింది,కాబట్టి వేసుకున్న పూరి గుడిసెలకు పట్టాలు మంజూరు చేయాలని సోమవారం రోజునా తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్ణయించబడును ఇట్టి ధర్నాకు పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు పూరి గుడిసె వాసులు అందరూ భారీగా విచ్చేసి సోమవారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశార. ఈ కార్యక్రమంలో మునిపల్లి గంగమ్మ, గొల్ల యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు

## కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు



**కోదాడ : జూలై 19** ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన సందర్భంగా విద్యార్థుల అభినందన సభ కి మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు సలీం షరీఫ్ ఆధ్వర్యంలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన విద్యార్థులు తాళ్లూరి రేఖ శ్రీ, నరేంద్ర లకు ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున బహుమతిగా కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు వారి చేతుల మీదగా అందజేశారు. సంఘం సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ర్యాంకు సాధించి ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించటం కోసం కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని సంఘ నాయకులు అభినందించారు. భవిష్యత్తులో వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని సంఘ నాయకులు తెలిపారు. ఈ అభినందన సభ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, రెడ్లకుంట మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరు హనుమంతరావు, రావెళ్ళ కృష్ణారావు, వేమూరు విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్ వేమూరు రామయ్య పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జూలై 19** కన్నాపూర్ గ్రామంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టవత్తిని గంగారాం, తాటికొండ శ్రీనివాస్,తిరుపతి, రాజన్న, రామచం ద్రం,మ ల్లయ్య, ప్రవీణ్,అనిల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులుశ్రీనివాస్,మోహన్,వరలక్ష్మి పాల్గొన్నారు.

# పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించిన.

**పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్**





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 19 :-** ఇచ్చోడ మండల కేంద్రంలోని వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ అనడం జరిగింది. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ పాఠశాలలో శనివారం మెడికల్ క్యాంపు ను ఇచ్చోడ పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలలో 61 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే దానితో పాటు 21 మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించడం జరిగింది. ఈ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, డయోరియా, చికెన్ గునియా లాంటి వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా, కిరణ్ కుమార్ ఏం ఓ, ప్రశాంత్ ఎమ్మెలప్పా, రాజుభాయీ పిఎహ్నా, రాథోడ్ కైలాష్, సుభాష్ (ఎహ్ఏ), పరమేశ్వర్ ఎల్టి, అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యన్ సి పి రాష్ట్ర అధ్యక్షునికి ముంబాయి నుండి ఆహ్వానం



**సత్తుపల్లి జూలై 19( తెలంగాణ పత్రిక):** యన్ సి పి జాతీయ అధ్యక్షులు, మహారాష్ట్ర ఉపముఖ్య మంత్రి అజిత్ పవార్ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా యన్ సి పి రాష్ట్ర అధ్యక్షులకు, ముఖ్యనేతలకు ముంబాయి పార్టీ కార్యాలయం నుండి ఆహ్వానం అందించినట్లు యన్ సి పి(యన్ డి ఏ) మహాకూటమి తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులుగా,ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు తనకు ఆహ్వానం పంపినట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 22వ తేదీన యన్ సి పి జాతీయ అధ్యక్షులు అజిత్ పవార్ జన్మదిన వేడుకలల్లో పాల్గొనవలసిందిగా ముంబాయి పార్టీ కార్యాలయం నుండి ఆహ్వానం అందించారని అన్నారు. జన్మదిన వేడుకలలో రాష్ట్ర అధ్యక్షులకు తమ తమ రాష్ట్రాలలో పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవలసిన నిర్ణయాలు చేయవలసిన కార్యచరణకు దిశ నిర్దేశాలు సూచించేందుకు పలు అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుండి పలగాని శ్రీనివాస్ గౌడ్, రాజులపాటి ఐలయ్య, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు కొనక రాందాస్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుట్టపర్తి హరిబాబు, పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ వూకే వెంకన్న తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

# ప్రైవేట్ పనులకు దర్జాగా మున్సిపాలిటీ వాహనం వాడకం.

మున్సిపాలిటీ వాహనం, ప్రైవేట్ పనిచేస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది -






**కోదాడ : జూలై 19** మునిసిపల్ సిబ్బంది సాధారణంగా పౌరుల అవసరాలను తీర్చడానికి, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి, రోడ్లు, మురికి కాల్వలు, మరియు ఇతర సాధారణ పనులు చేయడానికి నియమించబడతారు. కానీ శనివారం కోదాడ పట్టణంలోని 16 వ వార్డు నందు ఒక ఇంటి వారు సెప్టిక్ ట్యాంక్ పైప్ లైన్ మరమతులకు తవ్వినటువంటి మట్టిని మున్సిపాలిటీ వారు మాత్రం ఆ మట్టిని తరిలించడానికి ప్రభుత్వ వాహనాన్ని వాడుకోవడమే కాక మున్సిపాలిటీ సిబ్బంది ద్వారా ఆ వార్డు ఇంచార్జ్ సిబ్బందితో ఆ మట్టిని ఎత్తించి ట్రాక్టర్ లో తరలించడం జరిగింది. వివరణ అడగగా వారి ఇంటిలో ఫంక్షన్ ఉన్నందున ఈ మట్టిని మేము తరలిస్తున్నామని అవార్డు ఇన్చార్జ్ సమాధానం ఇచ్చారు. ఈ విధముగా ప్రభుత్వం యొక్కపరికరాన్నివాడినవారిపైఅధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు.





**మంచిర్యాల జిల్లా, తుడుం జితేందర్, తెలంగాణ పత్రిక, జులై 19** జన్నారం మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. పిల్లలు పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నృత్యలతో పిల్లలు అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ ఆషాడ మాసం సమయంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. పండుగ సందర్భంగా మొదటి మరియు చివరి రోజున ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగను దేవతకు ఒక ప్రతిరూపంగా భావిస్తారు. బోనం వండి అమ్మవారికి నైవేద్యం పెడతారు. ఇంట్లోని మహిళలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం కలిపి వండిన బియ్యాన్ని వండుతారు, దీనిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తలపై మోసుకుని దేవాలయాలలో అమ్మ దేవతకు గాజులు మరియు చీరతో సహా బోనం నైవేద్యం పెడతారు. బోనాలు అంటే కాళిని మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, డొక్కలమ్మ, పెదమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, మారెమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో పూజించడం. అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** జీడిమెట్ల డివిజన్ శ్రీకృష్ణానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, శ్రీ కృష్ణా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు నర్సింహులు, కోశాధికారి చంద్ర శేఖర్, సంయుక్త కార్యదర్శి చిరంజీవి, బి.కురుమూర్తి, ఎన్.నరేందర్ నాయుడు, పి.నందు, బి.చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటేశం, శేఖర్, శ్రీహరి గౌడ్, ప్రభాకర్, సుబ్రమణ్యం, ఆంజనేయులు, రాజు రెడ్డి, రాధాకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళల ఉత్పత్తుల ప్రదర్శన

**ప్రత్యేక స్టాల్ ద్వారా చేతి వృత్తి పరికరాల విక్రయాలు**
**ఆసక్తిగా తిలకించి, కొనుగోలు చేసిన ప్రజలు**



**మణుగూరు జులై 19, తెలంగాణ పత్రిక.** మున్సిపాలిటీలోని మెప్మా, ఆధ్వర్యంలో స్వయంశక్తి సంఘాలు తయారుచేసిన విక్ర యిస్తున్న ఉత్పత్తులు పలువురి ని ఆకట్టుకుంటున్నాయి. శనివా రం మణుగూరు పట్టణం పూల మార్కెట్ చౌరస్తాలో స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రత్యేక స్టాల్ ను ఏర్పాటు చేసి, పలురకాల చేతి ఉత్పత్తులను ప్రదర్శించి అమ్మకాలుచేసారు. స్టాల్ లో ప్రత్యే క ఆకర్షణలుగా పలురకాల ఉత్పత్తులైన, జూట్ బ్యాగ్స్, మేదరి వస్తువులు, చేనేత వస్త్రా లు, హెర్బల్ ఆయిల్స్, సబ్బులు, వివి ధ రకాల పచ్చళ్ళు, సమోసా లు, అల్లికలు, లిప్రాన్ వర్క్ తో తయారు చేసిన మెమెంటోలు,వంటి పలురకాల ఉత్పత్తులను ఈ స్టాల్ లో ప్రదర్శించారు. అదేవిధంగా అన్ని పరికరాలుఅ ందుబాటులో ఉంచారు. మహిళా సంఘాలు చేతివృత్తుల తయారీ పలు ఉత్పత్తులు ఇక్కడ ఆకర్షణగా నిలిచాయి. మండలంలోని పలుస్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఇక్కడ విక్రయించడంతో పాటు చేనేత వస్త్రాలు, హస్తకళలు, ఆహార పదార్థాలు, మార్కెట్ రేటు కంటే ఇక్కడ తక్కువ ధరలకే విక్రయాలు జరగడం విశేషం. డ్వాక్రా సహాయక సంఘాల మహిళలు చేసిన ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించిన ప్రజలు మహిళా సంఘాల సభ్యులన్ను ఈ సందర్భంగా అభినందించారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ.




**ఎల్లారెడ్డి, జులై19(తెలంగాణ పత్రిక):** లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద కామారెడ్డి ఆధ్వర్యంలో సదాశివనగర్ మండలం కల్వరాల్ పాఠశాలలో మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విద్యాభివృద్ధికి తోడ్పడే సమాజ సేవలో భాగంగా నిర్వహించబడిందని తెలిపారు. విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,మంచి విలువలతో కూడిన విద్యా ప్రమాణాలను అందుకోవాలని లయన్స్ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. త్వరలోనే ఆరోగ్య శిబిరాన్ని కూడా పాఠశాలలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మారుతి,లయన్స్ క్లబ్స్ కామారెడ్డి ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బ్లూ బెల్స్ హై స్కూల్ లో గ్రీన్ డే వేడుకలు






**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 19:** స్థానిక హనుమాన్ నగర్‌లోని బ్లూ బెల్స్ హై స్కూల్ లో శనివారం గ్రీన్ డే వేడుకలు ఉత్సాహభరితంగా, ప్రకృతిని ప్రేమించే భావంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం "గో గ్రీన్ గ్రోత్ గ్రీన్ " అనే థీమ్ ఆధారంగా జరగడం విశేషం. ఈ వేడుకలకు పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ జంగ సునీతా మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణ పై స్ఫూర్తిదాయకంగా ప్రేరణనిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థుల ఆకట్టుకునే ఫ్యాన్సీ డ్రెస్సులు, వృక్షాలు, భూమి, పచ్చదనం పై పాఠశాల విద్యార్థుల నుండి పర్యావరణ పాటలు, నృత్యాలు, ఉపన్యాసాలు లతో పాటు అన్ని తరగతుల గదులను ఆకర్షణీయంగా పచ్చగా అలంకరించారు. విద్యార్థులు పచ్చని పండ్లు, మొక్కలు లేదా పునర్వినియోగపరచగల వస్తువులు తీసుకొచ్చారు ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయుల కృషిని అభినం దించింది. ఈవే డుకవిద్యార్థుల్లో పర్యావరణస్పృతిపెంపొందించేలా విజయవంతంగానిర్వహించారు.

# 21వ తారికు ఇచ్చోడ మండల్ బంద్ సేదం.





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 19 :** 49 రద్దు కోసం ఈ నెల జులై 21 న ఇచ్చోడ మండలం లోని వర్తక,వాణిజ్య సముదాయాలు, దుకాణాలు స్వచ్ఛందంగా బంధు పాటించాలి అని ఆదివాసీ బిర్ద్ గోండ్ తోటి (పి వి టీజీ) జిల్లా సంఘం అధ్యక్షులు నైతం శేఖర్ అన్నారు కేంద్ర,రాష్ట్ర , ప్రభుత్వాలు ఆదివాసి హక్కులను, చట్టాలను ఉల్లంఘించి వ్యతిరేకంగా జారీ చేసిన (గో నో. 49) కు గట్టిగా వ్యతిరేకిస్తున్నాము. ఈ జీవో వల్ల మా వన జీవన హక్కులు, సంప్రదాయ జీవన విధానాలు, భూమి హక్కులు మరియు పూర్వీకుల ఆక్రమిత అడవులపై మాకు ఉన్న హక్కులు ప్రమాదంలో పడుతున్నాయి. ఈ జీవో ఆదివాసీ హక్కులకు విరుద్ధంగా ఉన్నందున, మేము దీన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. దీని నిరసనగా మేము శాంతియుతంగా బంధు ప్రకటిస్తునం . ఇది మా హక్కుల కోసం చేస్తున్న ఒక న్యాయమైన పోరాటం కాబట్టి అందరూ ఈ బంధు కి సహకరించవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ బిర్ద్ గోండ్ తోటి సంఘం జిల్లా అధ్యక్షులు నైతం శేఖర్.రాయ్ సెంటర్ సలహా దారులు కత్లె విఠల్.ఆదివాసీ బిర్ద్ గోండ్ తోటి సంఘం రాష్ట్ర కార్యదర్శి చహ్కటి పవన్ కుమార్.సెడ్మకి సురేందర్.మాడావి గంగాదర్. వెడ్మ గంగాదేవి. తదితరులు పాల్గొన్నారు.మా డిమాండ్లు: గో నో. 49 ను వెంటనే రద్దు చేయాలి.. పోడు భూముల పట్టాలు వెంటనే ఇవ్వాలి . ప్రభుత్వం, ఆదివాసీ సంఘాలతో సంప్రదించి చట్టబద్ధంగా నిర్ణయాలు తీసుకోవాలి.

# ఎంపీ నిధులతో ఎల్లమ్మ ఆలయంలో బోర్



**ఇల్లంతకుంట జూలై 19 తెలంగాణ పత్రిక** ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ 2 లక్షలు నిధులు మంజూరు చేయగా. బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి ఆధ్వర్యంలో శనివారం బోర్ వేయడం జరిగింది. బండి సంజయ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గౌడ కులస్తులు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



**వేములవాడ,19,జులై, తెలంగాణ పత్రిక.** వేములవాడ మండలంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోంది. కళాశాలలో అసమర్థమైన మౌలిక సదుపాయాలు, శిథిలమైన వాష్‌రూమ్‌లు, లైబ్రరీ గది, శిథిలమైన గదులు మరియు బెంచీలు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ సమస్యలు విద్యార్థుల విద్యా ప్రమాణాలను, ఆరోగ్యాన్ని మరియు సురక్షిత వాతావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సంజన డిమాండ్ చేశారు. వాష్‌రూమ్‌లు, లైబ్రరీ, కీ సపరేట్ రూమ్ మరమ్మతు చేయించాలని, శిథిలమైన బెంచీలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని, కోరారు. ఈ సమస్యలను విస్మరిస్తే, విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిరిసిల్ల జిల్లా కన్వీనర్ సంజన, వేములవాడ మండల అధ్యక్షకార్యదర్శులు సాయి భారత్, శివ నాయకులు, ప్రభాస్, బన్నీ, రాకేష్, శివ, హేమంత్, మహేష్, చందు, అశ్విని, అఖిల, గాయత్రీ, హంషిక, రేణుక, సింధు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం.

**కోదాడ : జూలై 19** నేడు11 కెవి మరమ్మతుల కారణంగా పట్టణ పరిధిలోని శ్రీ రంగాపురం, గణేష్ నగర్, అశోక్ నగర్, దేగ బాబు ఫంక్షన్ హాల్ ఏరియా లో ఉదయం 9 గం, నుండి మధ్యాహ్నం1గం వరకు విద్యుత్ అంతరాయం కావున విద్యుత్ వినియోగదారులు ప్రజలు సహకరించగలరని కోదాడ పట్టణ ఏఈ నరసింహ ప్రకటనలో తెలిపారు.

# బిల్డింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి





**టేకుమల సమ్మయ్య ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 19:** జిల్లాలోని బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ లో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శనివారం రోజున బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లాకౌన్సిల్ సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్లో కొమురయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అందించేటువంటి పథకాలు పూర్తిగా రోజురోజుకు మారుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను తీసుకువచ్చి 8 పని దినాలను తగ్గిస్తూ పది గంటల పని విధానాన్ని పెంచడం జరిగినదని ఆరోపించారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగినది దీనివల్ల పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు పూర్తిగా హరించే విధంగా ఉన్నాయని వీటిని వెంటనే రద్దు చేయాలని విమర్శిస్తూ బిల్డింగ్ కార్మికుల కొరకు శ్రామిక పెరుతో ఇప్పటికే అనేక మైనటువంటి శిక్షణ తరగతులు పెట్టి సర్టిఫికెట్ ఇచ్చిన ప్రభుత్వం ఏ ఒక్క కార్మికునికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించలేదు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో భవన నిర్మాణ సంఘం జిల్లాగౌరవ అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, కన్నం సదానందం కార్యదర్శులు కసిబోజుల సంతోష్ చారి, రేగుల కుమార్, కోశాధికారి గోదారి లక్ష్మణ్, మోసం తిరుపతి, బొట్ల ముండయ్య, బొజ్జ సదానందం పాల్గొన్నారు

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.






**విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించాలి.**
**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి.**
**తహశీల్దార్ కి వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క్ అజిత్.**

**మణుగూరు జులై 19, తెలంగాణ పత్రిక.** మణుగూరు పట్టణం కేంద్రంలో శనివారం ఏఐఎస్ఎఫ్ మణుగూరు మండల సమితి ఆధ్వర్యంలో, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్, నిధులు వెంటనే విడుదల చేయాలనీ మణుగూరు తాసిల్దార్ కార్యాలయాన్ని శనివారం ముట్టడించడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్క అజిత్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నాటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజురీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని,. ఎంతో మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందారు, కానీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అధికారం చేపట్టి పది నెలలు కావస్తున్నా ఇంత వరకు విద్యారంగంలో ఉన్న సమస్యలు పట్టించుకోవడం లేదని అన్నారు. పలు సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్న, విద్యాశాఖ, రేవంత్ రెడ్డి దగ్గరే పెట్టుకుని కనీసం విద్యార్థుల సమస్యలపై దృష్టిపెట్టకుండా, 16 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొండి వైఖరిని మార్చుకొని, స్కాలర్షిప్స్, ఫీజురీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు, అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయకపోవడంతోదూర ప్రాంతల నుంచి వచ్చే విద్యార్థులు ఆకలికి తట్టుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం తిరిగి కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల కనీస అవసరాలను వెంటనే అమలు చేయలేకపోతే పోరాటాలను ఉద్రిక్తం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మణుగూరు మండల తాసిల్దార్ కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఇరుగు నవీన్, కొప్పుల పవన్ కళ్యాణ్, ఎస్కే నాసిర్, ఎస్కే షబ్బీర్ పల్లెర్ల రవి వర్మ, యశ్వంత్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వరాల నరసింగం

**నియామక ఉత్తర్వులు అందజేసిన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 19:** చొప్పదండి నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరాల నరసింగం ని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం నియామక ఉత్తర్వులు అందజేశారు గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా గతంలో జిల్లా కాంగ్రెస్ నాయకునిగా పార్టీకి సేవ లందించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ పట్ల నా విధేయతను గుర్తించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి, నాకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పదవి ఇచ్చిన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ కి, సుడా చైర్మన్ కి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని వరాల నరసింగం అన్నారు.

# ప్రైవేట్ కళాశాలలకు తొత్తుగా డిఐఈఓ





**ఐఐటీ, నీట్ అకాడమీల పేరుతో ఇంటర్ తరగతులు నిర్వహిస్తున్న పట్టించుకోని అధికారులు**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి రామారావు వెంకటేష్, మచ్చ రమేష్**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 19:** కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, ఇంటర్ విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోవడంలేదని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ప్రవేట్ జూనియర్ కళాశాలల పై పర్యవేక్షణ లేకపోవడం మూలంగా జిల్లాలోని అనేక ప్రైవేట్ జూనియర్ కళాశాలలు అనుమతులు ఒకచోట కళాశాల కళాశాలల నిర్వహణ మరొక చోట చేస్తున్నారని, కరీంనగర్ లో ఇష్టానుసారంగా ఐఐటి, నీట్ అకాడమీల పేరుతో ఇంటర్ అడ్మిషన్లు తీసుకుంటూ కార్పొరేట్ పేర్లతో మోసం చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న అకాడమీ వ్యవస్థాపకులు విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ వార్షిక పరీక్షల సమయంలో ఊరు పేరు లేని కళాశాలలో విద్యార్థులను పరీక్షలు రాపిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులు చదువులు ఒక కళాశాలలో వార్షిక పరీక్షల హాల్ టికెట్లు ఒక కళాశాల పేరు మీద ఇస్తూ పైకి ఇంకో కళాశాల పేరుతో ప్రచారం నిర్వహిస్తు కార్పొరేట్ పేర్లతో విద్యా వ్యాపారం చేస్తూ అనుమతులు లేకుండా ఎక్కడబడితే అక్కడ కళాశాలలు నిర్వహణ చేస్తున్న జిల్లా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలకు తొత్తుగా అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని , కళాశాలల ఆవరణలోనే పుస్తకాలు యూనిఫాములు అమ్మిన అధికారులు పట్టించుకోలేదని, డిఐఈఓ అండదండలతోనే కళాశాల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని,కరీంనగర్ జిల్లాలో అనుమతులు ఉన్న కళాశాలల పేర్లు వెంటనే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బహిరంగ ప్రకటన చేసి, అనుమతి లేని కళాశాలలను వెంటనే సీజ్ చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆయా కళాశాలల ముందు ధర్నాలు నిర్వహించి డిఐఈఓ ఆఫీస్ ముట్టడిస్తామని వెంకటేష్, రమేష్ ఒక ప్రకటనలో హెచ్చరించారు

# కేరళ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు పోతురాజుల అలంకరణ**
**- సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక బోనాల పండుగ**
**- పాఠశాల కరస్పాండెంట్ కే ఎస్ బెన్ని**

**హుజురాబాద్ జూలై 19 (తెలంగాణ పత్రిక)** జమ్మికుంట కేరళ పాఠశాలలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ కే ఎస్ బెన్ని మాట్లాడుతూ. బోనాల పండుగకు చాలా విశిష్టత ఇలాంటి సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందించడంలో మన సాంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలకపాత్ర వహిస్తాయి బోనాల పండుగ అత్యంత ప్రతికారమైనదని అన్నారు. ఆషాడ మాసం చివరి శనివారం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకను నిర్వహించడం జరిగింది. బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కేరళ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే ఎస్ జాలి మేడం జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ప్రత్యేక మట్టికుండలో వండిన బోనాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తా..

**గుడ్ మార్నింగ్ సత్తుపల్లి కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి**



**సత్తుపల్లి, జులై 19 (తెలంగాణ పత్రిక)** ప్రజల వద్దకే ప్రజా పాలన తీసుకొస్తున్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు. గుడ్ మార్నింగ్ సత్తుపల్లి కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ 12 వ వార్డ్, ద్వారకాపూరి కాలనీ లో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులతో కలిసి మార్నింగ్ వాక్ లో సమస్యలు పరిష్కరిస్తున్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డ్, ద్వారకాపూరి కాలనీ లో మార్నింగ్ వాకింగ్ లో భాగంగా ప్రతి ఇంటి ముందుకు వెళ్లి వారి సమస్యలన్నీ అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యేనే వారి ఇంటికి వచ్చి సమస్యలు పరిష్కరించడం పట్ల సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రజలు. హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ లోని రోడ్లు, డ్రైనేజి మరియు విధి లైట్స్ మరియు పరిశుభ్రత గురించి తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో అన్ని వార్డు లు నేరుగా పరిశీస్తాము అని, సత్తుపల్లి మున్సిపాలిటీని తిరిగి అభివృద్ధి పదం లో నడిపిస్తాము అని హామీ ఇచ్చారు మట్టా దంపతులు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క సహకారంతో, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో, అదేవిధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రోత్బలంతో, సత్తుపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తప్పకుండా సత్తుపల్లి మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

# శాత్రాజుపల్లిలో పంట పొలాలు ను సందర్శించిన వ్యవసాయ అధికారులు



**వేములవాడ, జూలై,19, తెలంగాణ పత్రిక.** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో పత్తి, వరి పంటల పొలాలను వ్యవసాయ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పంటల్లో ఏర్పడిన సమస్యలను గుర్తించి, పరిష్కార మార్గాలను రైతులకు సూచించారు.రి నారు మడిలో ఇనుపదాతు లోపం, కాండం తొలుచు పురుగు ఆశించడం గమనించామని అధికారులు తెలిపారు.ఇనుప లోపం నివారణకు: అన్నబేధి 1 గ్రాము/ఎకరం చొప్పున వేయాలని సూచించారు.కాండం తొలుచు పురుగుల నివారణకు: క్లోరాంత్రానిలిప్రోల్ గుళికలు 4 కిలోలు/ఎకరం మోతాదులో వినియోగించాలని సిఫారసు చేశారు.అలాగే పత్తి పంటల్లో రసం పీల్చు పురుగులు ఆశించినట్లు గుర్తించారు.ఇవి నివారించేందుకు ఎసిఫేట్, 1.5 గ్రాములు/లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయమని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# హరిప్రియను సన్మించిన కురుమలు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 19 ( తెలంగాణ పత్రిక)** అన్నపురెడ్డిపల్లి : మండల పరిధిలోని రాజపురం గ్రామానికి చెందిన కంచు హరిప్రియ ఇటీవల విడుదల అయిన నీట్ ఫలితాల్లో 444 మార్కులుతో రాష్ట్ర స్థాయిలో 2334 ర్యాంకు సాధించడంతో ఆమె తల్లితండ్రులు వెంకటేశ్వరావు,వెంకటకుమారి సమక్షంలో వారి నివాస గృహం నందు కురుమ సంఘం జిల్లా నాయకులు భారత రాంబాబు ఆధ్వర్యంలో హరిప్రియ ను శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ హరిప్రియ మట్టిలో మాణిక్యం అని చదువులు కోసం ఎంతో కొంత ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర కురుమ సంఘ నాయుకులుతో చర్చించి హరిప్రియ చదువుకు కోసం ఆర్థికంగా ఆదుకుంటాము అని హామి ఇచ్చారు.ఈ సందర్భంగా హరిప్రియ,వారి తల్లితండ్రులు కురుమ సంఘం నాయుకులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు చిన్నం రామకృష్ణ,చెగూరి వేణు,కంచు రామకృష్ణ,వెంకటేశ్వరావు,వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# హియరింగ్ ఎయిడ్ కిట్ అందజేసిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 19 :-** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని కనుగుట్ట గ్రామానికి చెందిన నవ్వ రిషిక కి హియరింగ్ ఎయిడ్ కిట్ కావాలి అని గత కొన్ని రోజుల క్రితం అశ్విన్ రెడ్డి అ దృష్టికి తీసుకెళ్లగా ఆయన శనివారం రోజునా బాలిక ఆరోగ్య పరిస్థితి ని అడిగి యోగ క్షేమాలు తెలుసుకొని స్పందించి తప్పకుండ ఇప్పిస్తానని ఆరోజు హామీ ఇచ్చి నేడు 3,45000 రూపాయలు విలువైన హియరింగ్ ఎయిడ్ కిట్ ని నవ్వ రిషికకు అందచేశారు.అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు లో రిషిక ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించాలని రిషికకు తాను అండగా ఉంటానని తెలియచేసారు. రిషిక తండ్రి రాజు మాట్లాడుతూ నా కూతురికి హియరింగ్ ఎయిడ్ వచ్చేలా కృషి చేసినందుకు అశ్విన్ అన్న కి తమ్ముడు అనీష్ కి ధన్యవాదములు తెలియచేస్తూ అశ్విన్ రెడ్డి అన్న ని శాలువాతో సన్మానించారులి . ఈ కార్యక్రమం లో బోథ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్, ప్రవీణ్, మహేష్, రామ్ లక్ష్మణ్ గౌడ్, భాశెట్టి శివ,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక


# రోస్టర్ విధానంతో ప్రభుత్వం

## మాలలకు తీవ్ర అన్యాయం చేసింది

**జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 19** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఎస్సీ వర్గీకరణలో అనుసరించిన రోస్టర్ విధానంతో రాష్ట్ర ప్రభుత్వం మాలలకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు విశ్వవిద్యాలయంలో భర్తీ చేసిన 35 అధ్యాపకుల పోస్టుల్లో మాలలకు ఒకటి కూడా దక్కలేదు 48 డెంటల్ అసిస్టెంట్ పోస్టులో ఒకటి దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వర్గాన్ని వెనకేస్తూ మాలల గొంతు కోశారు వర్గీకరణ విధానంలో మార్పులు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు పోస్టులు 50 ఉంటే ఈడబ్ల్యూ ఎస్ రెడ్డిలకు ఐదు వస్తే మాలలు రెండు మాత్రమే వస్తున్నాయి కాబట్టి ఈ రోస్టర్ విధానాన్ని మార్చకుంటే వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రంలోని మాలలు తగినగుణ పాఠం చెబుతామని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# కేటీఆర్ ఇంకా మీ బుద్ధి మారదు



**సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,**
**సత్తుపల్లి, జులై 19 (తెలంగాణ పత్రిక)**

కేటీఆర్ ఇంకా మీ బుద్ధి మారదు అని తెలంగాణ ప్రజలకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకి అర్థమైంది అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఒక ప్రకటనలో అన్నారు. ఖమ్మం జిల్లా నీ పార్టీ కీ చెందిన మాజీ ఎమ్మెల్యే చనిపోతే 2 నెలలకి పరామర్శ అనే పేరుతో వొచ్చి రాజకీయ ఉపన్యాసం చేయటానికి సిగ్గుగా అనిపించటం లేదా కేటీఆర్, ని ప్రవర్తన ఏంటి అర్థమైంది ఈ రోజు ఖమ్మం జిల్లా ప్రజలకీ అన్నారు. మరో సారి మా జిల్లా మంత్రులు గురించి కానీ ఎమ్మెల్యేల గురించి కానీ మాట్లాడితే జిల్లాలో అడుగుకూడా పెట్టావ్ జాగ్రత్త అన్నారు. అయ్యా కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధం నోరు తెరిస్తే ఆరోపణలు చేయడం తప్ప మీ జీవితానికి ఇంకా నిజం మాట్లాడటం రాదేమో, మీ పార్టీ ఖమ్మం జిల్లాలో భూస్థాపితం అయ్యి 20 నెలల పైనవుతుంది ఇంకా తమరు గ్రహించినట్టు లేరు అన్నారు. నువ్వు నీ అయ్యా కలిసి మాయ మాటలు చెప్పి నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఖమ్మం ఎంపీగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ని పార్టీలో చేర్పించుకొని, కార్పొరేషన్ చైర్మన్ ఇస్తాం ఎమ్మెల్సీలు ఇస్తామని వారిని రాజకీయంగా ఆర్థికంగా వాడుకొని తడి గుడ్డతో వారి గొంతు కోసిన దౌర్భాగ్యుడు నువ్వు, నువ్వా నీతులు చెప్పేది కేటీఆర్ అని అన్నారు. ఐదు సంవత్సరాలు తుమ్మల అనుభవాన్ని వాడుకొని, వారిని రాజకీయంగా ఉపయోగించుకొని పాలేరులో వారి ఓటమికి అదే పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండి దొంగ లాగా దొంగ రాజకీయం చేసిన నువ్వా రాజకీయం గురించి మాట్లాడేది అన్నారు. ఏ రకంగా అయితే నువ్వు దయానంద్ ని, పొంగిలేటి ని, తుమ్మల ని మోసం చేశావో ఆ విధంగానే వాళ్లు నీకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చి నిన్ను ఇంట్లో పడుకోబెట్టారని మర్చిపోకు అన్నారు. గత 20 నెలల క్రితం కూడా నీ పార్టీ బంగాళాఖాతంలో కలిసే కొద్ది రోజులు ముందు దయానంద్ సత్తుపల్లి అభ్యర్థి అయితే మీ మనుగడ కష్టమని గ్రహించి,వారి క్యాస్ట్ సర్టిఫికెట్ ని రాత్రికే రాత్రే రద్దు చేపించిన దిగజారిన రాజకీయ నాయకుడివి నువ్వు అన్నారు. నీ మొఖాన తన్నీనట్టు ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అనుకున్న నీ ఎమ్మెల్యే అభ్యర్థిని వారి సతీమణి అయిన నా చేతిలో ఓడించారు దయానంద్, ఇంతకంటే అవమానం నీకు నీ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో ఏమీ ఉండదు అన్నారు. కేటీఆర్ బట్టి తో పోల్చుకుంటే నువ్వు దేనికి పనికిరావు, తెలంగాణ రాష్ట్ర ప్రజల యొక్క బాధలు తెలుసుకోవడం కోసం పాదయాత్ర చేస్తూ వారి కష్టాలు వారి బాధలు విని పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కీలక పాత్ర పోషించిన బట్టి ఎక్కడ.. తండ్రి తండ్రి చాటు దొంగలాగా విదేశాల నుంచి వచ్చిన నువ్వెక్కడ, నువ్వు నీ అయ్యా చిన్న భిన్నం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టుకుంటూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారు బట్టీ అని అన్నారు. బట్టి కమీషన్ల గురించి అని మాట్లాడుతున్నావు అలా మాట్లాడడానికి సిగ్గుగా అనిపించడం లేదా కేటీఆర్, నీ దొంగ బతుకు నీ దాచుకోవటం కోసం, నీతివంతమైన ప్రాణం తీస్తున్న బట్టి ని బదనాం చేయాలని నీ దురుబుద్ధిని ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు. నువ్వు నీతిమంతుడివా కేటీఆర్ 10 సంవత్సరాల క్రితం నీ ఆస్తులు అంతా ఇప్పుడు నీ ఆస్తులు అంతా, కాలేశ్వరం కమిషన్లు తీసుకొని ఈడి చుట్టూ సిబిఐ చుట్టూ తిరిగే దౌర్భాగ్యులు మీరు కాదా, లిక్కర్ స్కామ్ లో సొమ్మంతా తిని జైలుకెళ్లి వచ్చిన వాళ్లు నీ కుటుంబ సభ్యులు నీ చెల్లి కాదా, ముందు నీ బతుకు ఏంటో చూసుకో జాగ్రత్త అన్నారు. తమరు కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది అని మాట్లాడుతుంటే నీ ముందు కూర్చున్న ప్రజలే నవ్వుకుంటున్నారు నీ బానిసత్వం చూసి, కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో డ్రగ్స్ మత్తులో నుంచి బయటకు వచ్చి చూడు తెలుస్తుంది, నువ్వు నీ అయ్యా పది సంవత్సరాల తెలంగాణ ప్రజల సొమ్మును దోచుకుని ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తే ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాన్ని సరి చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న మా ముఖ్యమంత్రి గురించి మాట్లాడేది నీవు అన్నారు. అధికారంలో ఉన్న నాడు ఏనాడు నీకు పేద ప్రజల గుర్తు రాలేదే, ఈరోజు అధికారం దిగిపోయి 20 నెలలు కాకముందే పదవి వ్యాయామంతో, సొల్లు కబుర్లు చెబితే నువ్వు చెప్పే సొల్లు కబుర్లు నమ్మటానికి మా ఖమ్మం జిల్లా ప్రజలు అంత అమాయకులేమీ కాదు అన్నారు. తమరికి గుర్తున్నట్టు లేదు నిన్ను నీ పార్టీని బంగాళాఖాతంలో కలిపి నీ అయ్యని ఫామ్ హౌస్ కి నిన్ను ఇతర దేశాలకి పరిమితం చేయటంలో కీలకపాత్ర పోషించిందే మా ఈ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలని అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందో డ్రగ్ మత్తులో నీకు తెలియకపోతే, ఫామ్ హౌస్ లో పడుకున్న ని అయ్యా ని అడుగు చెపుతున్నాడు అన్నారు. చేతకాక అసెంబ్లీ కీ రాకుండా ఇంట్లో పడుకుంది ఎందుకంటే కాంగ్రెస్ ప్రజలకి మంచి చేస్తుంది కాబ్బటే మొఖం లేక ఇంట్లో పడుకున్నాడు అన్నారు. ఈరోజు పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అది రెండు లక్షల రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్లు ఫ్రీ కరెంట్, 500 కే గ్యాస్ సిలిండర్, 12 వేల రూపాయల రైతు కూలీ భరోసా, రేషన్ కార్డ్స్,సంవత్సరానికి ఎకరానికి 12000 రైతు భరోసా, ఇందిరా మహిళా శక్తి కింద వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను ఆర్థికంగా పెంపొందిస్తున్నాం అన్నారు.

# గ్రాండ్ గా వాణి వివేకానంద

## విద్యాలయంలో బోనాల జాతర



**తెలంగాణ పత్రిక,జూలై 19 ఖమ్మం స్టాపర్/ వైరా** వైరాలో వాణి వివేకానంద విద్యాలయంలో ఆషాడమాస సందర్భంగా బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో మహిళా టీచర్స్ బోనాలు తయారుచేసి అమ్మవారి విగ్రహాలను అలంకరించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో బోనాల వేడుకలను ప్రారంభించారు బోనాలు పండుగ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరావు ప్రిన్సిపాల్ వాణి హాజరైన అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకమైన పండుగ బోనాలు అని ఈ పండుగ మన సొంత రాష్ట్రంలో జరుపుకోవడం చాలా ప్రత్యేకతతో కూడుకున్నదని మన ఆచార సాంప్రదాయాలకు బోనాల పండుగ.ఇలాంటి పండుగ వేడుకలను మన పాఠశాలలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని వారు తెలియజేశారు అనంతరం పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి,ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉద్యోగ,ఉపాధి,వైద్యం పైన దృష్టి పెడుతున్న మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ

**బేడా బుడగ సంఘం వాటికి ఉచిత కళ్ళద్దాలు పంపిణీ**
**ఆదర్శంగా నిలుస్తున్న మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ**
**బోథ్ ఎస్సై శ్రీ సాయి**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 19 :-** బోథ్ మండల కేంద్రం కి చెందిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ప్రజల శ్రేయస్సు కొరకు పని చేస్తుంది అని బోథ్ ఎస్సై శ్రీ సాయి అన్నారు. శనివారం సాయినగర్ లోని బుడగ సంఘం కాలని లో నిర్వహించిన ఉచిత కళ్ళద్దాలు పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సేవలో తమ ఆలోచన తో ముందుకు పోతున్నారు అని ప్రజలకు ఏమి అవసరమో ప్రజల శ్రేయస్సు కొరకు పని చేస్తున్నారు అని యువకులకు కోసం ఉద్యోగ లో బాగంగా పోటీ పరీక్షలు మరియు విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం మరియు ఉపాధి లో బాగంగా ఇటీవలే మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది మరియు వైద్యం లో బాగంగా ఇంతకు ముందు వైద్య శిబిరం మరియు కంటి వైద్య శిబిరం లో బాగంగా కళ్ళద్దాలు మరియు కంటి ఆపరేషన్ లు ఇలా ప్రజల శ్రేయస్సు కొరకు పని చేయడం జరిగింది అని తెలిపారు ఇలా సేవకు అందిస్తున్న మాసం అనిల్ కుమార్ కి బోథ్ ప్రజలు ధన్యవాదాలు తెలపాలి అని కోరారు మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సొసైటీ తరుపున 100 మందికి కంటి ఆపరేషన్ మరియు 300 అద్దాలు వరకు ఉచితంగా పంపిణీ చేశాం అన్నారు మరియు భవిష్యత్తు లో మెగా హెల్త్ క్యాంప్, జాబ్ మేళా ఏర్పాటు చేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమం లో బేడా బుడగ సంఘం అధ్యక్షుడు ఇర్నల రమేష్ ,పద్మశాలి అధ్యక్షుడు మెరుగు బోజన్న , కొట్టాల పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు కొట్టాల రమేష్ రెడ్డి ,యూత్ సభ్యులు రమేష్,సంతోష్,ఉమేష్, విఠల్ మరియు కాలనిపాల్గొన్నారు..



# ఆర్థిక చేయూత



**ఏటూరునాగారం(ములుగు) జులై19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** ములుగు పట్టణంలో నివసిస్తున్న లంబాడ కుటుంబ సభ్యులందరూ తమ వంతు సహాయంగా శనివారం రోజున కీ.శే.భూక్య సునీల్ కుమార్ ఈనెల జూన్ 4వ తారీఖునాడుపరమపదించారు వారి యొక్క కుటుంబానికి ఎంత కొంత మేరకు మానవ దృక్పథంతో ఆర్థిక సహాయం చేయాలనే సంకల్పంతో ములుగు పట్టణంలో నివసిస్తున్న లంబాడ కుటుంబ సభ్యులు వారి యొక్క కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో 29105/ (ఇరవై తొమ్మిది వేల ఒక వంద ఐదు రూపాయలు) ఇచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పిల్లలు కష్టపడి చదివి చనిపోయిన వారి తండ్రి యొక్క ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో స్థిరపడాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు భరోసనిస్తూ లంబాడ కుటుంబ సభ్యుల యొక్క సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడ కుటుంబ సభ్యులు భానోత్ దేవ్ సింగ్,జరుపుల బాలు,పోరిక సర్వణ్ కుమార్,పోరిక జయరాం,మూడ్ కసన్ సింగ్,అజ్మీరా రాజు నాయక్,పాడ్య రవి,పోరిక రాజ్ కుమార్,కుమార్ పాడ్య మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా.

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** జగద్గిరిగుట్ట డివిజన్ బీహార్ గల్లీ – సీసల బస్తి ప్రధాన రహదారి, సోమయ్య నగర్ బస్తీలలో 30 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలలో మౌలిక వసతులను కల్పించడం ప్రజా ప్రతినిధులుగా తమ బాధ్యత అని, గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం సోమయ్య నగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు జైహింద్, అజం, విఠల్, సాజిద్, ముంతాజ్, నాని, మహమూద్, ఖాయూమ్, సన్నీ, సంతోష్, లక్ష్మీ నాయక్, హాజీ, వెంకటేష్, లక్ష్మయ్య, జయ కృష్ణ, సీతమ్మ, బీహార్ బస్తీ అధ్యక్షులు ముఖేష్ కుమార్ సింగ్ మరియు ఇతర సంక్షేమ సంఘం సభ్యులు, సోమయ్య నగర్ అధ్యక్షులు తోక యాదగిరి, బస్తీ వాసులు గిరి, మనోజ్, విటల్, నరసింహ రెడ్డి, నాగేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# గురుకులంలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం లో పాల్గొన్న

**డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,**
**పెనుబల్లి జులై 19 (తెలంగాణ పత్రిక)**



అడివి మల్లెల ప్రభుత్వ గురుకుల పాఠశాల మరియు కళాశాల లో ఫ్రెషర్స్ డే సెలెబ్రేషన్స్ వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, అనంతరం గురుకుల పాఠశాల విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మట్టా దయానంద్ గురుకుల పాఠశాల చిన్నారుల ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి రోజు వారి ఆహార భోజనం గురించి, హాస్టల్ భద్రత గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. చదువు అన్న, చదువుకునే వారు అన్న మాకు చాలా ఇష్టం అని ఈ సత్తుపల్లి నియోజకవర్గం విద్య కు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాము అని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 40% డైట్ చార్జీలు 55 రూపాయలు వున్న క్యాస్మోటిక్ చార్జీలు 175 రూపాయలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. రాష్టంలో మన సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాల,కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల తల్లి తండ్రులు ఎంతో సంతోషంగా వున్నారు అని తెలిపారు.. హాస్టల్స్ లో వసతి ఏర్పాట్లు భోజనం పరిశుభ్రత మంచి చదువు కాంగ్రెస్ ప్రభుత్వానికి అందిస్తుంది అని తెలిపారు.విద్యార్థినిలు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, అడివి మల్లెల ప్రిన్సిపాల్ విజయకుమారి.ఏఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, చీకటి రామారావు, మాధవ రెడ్డి, కొల్లి రాజా, ఆనంద్ రావు, కిషోర్ పోతురాజు,రమేష్, జీవన్, మాధవ్, సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

# తీవ్ర అసంతృప్తిలో తెలంగాణ రాష్ట్ర డిగ్రీ అతిథి ఆధ్యాపకులు.



**ఏటూరునాగారం(ములుగు) జులై19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర డిగ్రీ కళాశాలలోఅతిథిఅధ్యాపకులుగా పనిచేస్తున్నటువంటి 1940 అతిథి అధ్యాపకులకు ఈసంవత్సరంకంటిన్యూషన్(పాత వారి కొనసాగింపు) ఆర్డర్ కాకుండా సీసీఈ ద్వారా నిన్న రాత్రి జారీ చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర డిగ్రీ అతిథి అధ్యాపకుల తాత్కాలిక నియామక నోటిఫికేషన్ రావడంతో వీరు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు.గత ప్రభుత్వమే అతిథి అధ్యాపక నియామకంలో ఆలస్యం చేసి యూనివర్సిటీ క్యాలెండర్ ప్రకారం సెమిస్టర్ కు 90 రోజులు బోధించాల్సిన పని దినాలలో సగం రోజులు మాత్రమేఅతిథిఅధ్యాపకులను నియమించుకొని వారి చేత వెట్టి చాకిరీ చేయించుకొని తిరిగి ఆ విద్యా సంవత్సరం ముగియకుండానేయూనివర్సిటీ ఆల్మానాక్ పేరుతో చివరి పని దినం రోజు వీరిని తొలగించడం చేసింది. ప్రజా ప్రభుత్వం అనే పేరుతో అధికారాన్ని చేపట్టిన ఈ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో అతిథి అధ్యాపకులకు గౌరవ వేతనం కింద సుమారు 50 వేల రూపాయలు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వము మాదిరిగానే నోటిఫికేషన్ ఇచ్చి అదే పాత వేతనాన్ని ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ద్వారా జారీ చేయించింది. కావున ఈ సంవత్సరం కూడా ఆ 50 వేల వేతనం కూడా రానట్లే, పోనీగత పదేండ్ల నుండి అతిది; దేఎ కులుగా పనిచేస్తున్నటువంటి వీరిని మానవతా దృక్పథంతో తిరిగి విధుల్లోకి తీసుకుంటారనీ వివిధ సందర్భా లలో మంత్రు లకు, ఎంఎల్ఏ లకు, ఇతర ప్రజాప్రతినిధులకు సెక్రటేరియట్ కు వెళ్లి ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా కూడా కనికరం లేకుండా పాత పద్ధతిలోనే నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. కాబట్టి రానున్న రోజుల్లో కచ్చితంగా మా సత్తా ఏంటో చూపిస్తామని అతిథి అధ్యాపకులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఈ నోటిఫి కేషన్ పై పునరాలోచించి గతసంవత్సరంపనిచేసినటు వంటి అతిథి అధ్యాపకులకు న్యాయం చేయాలని ములుగు జిల్లా అతిథి అధ్యాపక సంఘం నాయకులు తేజావత్ శ్రీను ఎండీ. మౌలానా, రమేష్ మున్నితెలిపారు.

# తెలంగాణలో టీడీపీ బలోపేతం చేయాలని లోకేష్ కి వినతి



**మునగాల - ప్రతినిధి, జూలై 19 (తెలంగాణ పత్రిక)** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ని బలోపేతం చేయాలని మునగాల మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ కు ఆయన నివాసం ఉండవల్లి లో శనివారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గానికి చెందిన వివిధ విషయాలు గురించి వివరిస్తూ రాసిన లేఖ ను లోకేష్ కి అందించాడు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పార్టీ సంస్థాగత మండల కమిటీ నియామకం గురించి మాట్లాడి, తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలో పోటీ చేసేలా ప్రోత్సాహకం అందించాలన్నారు. ఇరవై సంవత్సరాలు అధికారం దూరమైన క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో ఉన్నారని తెలిపారు. టీడీపీ కి రెండు రాష్ట్రాలు సమానమే అని తెలంగాణలో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని లోకేష్ అన్నట్లు వేమూరి తెలిపారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143